


visit us @ http://epaper.suryaa.com


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం | 26 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 92

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ పాడ్యమి రా.12.04, పుష్యమి ఉ.9.56 వరకు వ్యర్థం రా.12.55 నుండి 2.40 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.33 నుంచి 1.17 వరకు

## పతనం అంచున

# మహాకూటమి సర్కార్

- జేడీయూ, ఆర్జేడీ మధ్య విభేదాలు తారాస్థాయికి
- బీహార్ అసెంబ్లీని రద్దు చేసే యోచనలో సీఎం నితీశ్
- నితీశ్ కుమార్ తీరుపై లాలూ కుమార్తె రోహిణి ఫైర్
- నితీశ్ కుమార్ పచ్చి అవకాశవాది అంటూ ట్వీట్లు
- 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో నితీశ్ దూరం



బీహార్ అసెంబ్లీని రద్దు చేసే యోచనలో సీఎం నితీష్ కుమార్ ఉన్నారని సమాచారం. లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రంలో నితీష్ కుమార్ తీరుపై లాలూ కుమార్తె రోహిణి ఫైర్ అయ్యారు. నితీష్ కుమార్ పచ్చి అవకాశవాది అంటూ ట్వీట్ చేశారు. దీంతో మహా కూటమిలో ఉన్న జేడీయూ, ఆర్జేడీ మధ్య విభేదాలు బయటకొచ్చాయి. బిహార్ రాజకీయ క్షేత్రంలో కీలక మలుపులు చోటుచేసుకోబోతున్నాయి.

6లో

## మీ కలలు నెరవేర్చడమే

# నా లక్ష్యం..

- ఇందుకు తను గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రధాని హామీ
- దేశాన్ని అంధకారం నుంచి బయటకు తీసుకొచ్చాం
- డిజిటల్ ఇండియా, స్టార్టప్ నినాదంతో అనేక అవకాశాలు
- ఓటు హక్కుతో మీరంతా కుటుంబ పార్టీలను ఓడించాలి
- యువ ఓటర్లతో ప్రధాని మోడీ సమావేశం



6లో


## మళ్లీ రెచ్చగొట్టిన కెనడా



6లో

- ఎన్నికల్లో విదేశీ జోక్యంపై దర్యాప్తులో భారత్ పేరు
- కెనడా ప్రభుత్వం తీసుకున్న మరో నిర్ణయం
- ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెంచే అవకాశం

## మరోసారి నష్టాల్లో సూచీలు



5లో

- సెన్సెక్స్ 359 పాయింట్లు,
- నిఫ్టీ 101 పాయింట్లు చొప్పున నష్టం
- 70,319.04 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ..
- డాలరుతో రూపాయి విలువ 83.12గా ఉంది

## ఎమ్మెల్సీగా కోదండరాం



3లో

- గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం
- కోదండరాం, అమరుల్లా ఖాన్‌లను నియమించిన గవర్నర్
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజుశ్రవణ్, సత్యనారాయణ పేర్లను గవర్నర్ వద్దకు పంపించింది

## టీఎస్పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ.. గవర్నర్ ఆమోదం



6లో

- తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి
- గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించారు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## లోక్‌సభ ఎన్నికల్లోనూ

# విజయం మనదే



3లో

- నేతలంతా కలిసి పనిచేయాలని ఏఐసీసీ అధ్యక్షుని సూచన
- లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలని ఖర్గే వివరణ
- ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపణ
- వచ్చే ఎన్నికల్లో అధికారం చేపడతామని ధీమా
- దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు : టీపీసీసీ చీఫ్ సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఇచ్చిన పార్టీని మనం మళ్లీ గెలిపించుకుందాం
- ఎల్బీ స్టేడియంలో బూత్‌స్థాయి సమావేశంలో నేతల వ్యాఖ్యలు

## వైసీపీలో పెరుగుతున్న

# ధిక్కార స్వరాలు

- పార్టీని వీడుతున్న సీనియర్ నేతలు
- మోగుతున్న ప్రమాద ఘంటికలు



2లో

అధికార వైసీపీలో అలజడి మొదలైంది...పార్టీలో నేతలు అధినేతను ధిక్కరించే పరిస్థితి కనిపిస్తోంది...రోజురోజుకూ అసంతృప్తుల సంఖ్య పెరుగుతోంది. అయినా ఏమీ చేయలేని నిస్సహాయత. పార్టీలో ఒంటెద్దు పోకడలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఓ వైపు పార్టీలో అసంతృప్తులు చెలరేగి పోతున్నా అధినేత ఎందుకు పట్టించుకోవడం లేదు? సీట్ల మార్పులో ఇంత గందరగోళం నెలకొన్నా సరిదిద్దే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు.

## అంతా ఇంతే!



ఎన్ని వేడుకలు జరిగినా మన బతుకుల్లో పండగ వచ్చేదెప్పుడో

## బాబు 'దూకుడు'



2లో

- వచ్చే ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా పావులు కదుపుతున్న చంద్రబాబు
- బాబు పర్యటనలతో టీడీపీ శ్రేణుల్లో జోష్ టీడీపీ-జనసేన అభ్యర్థులపై కొనసాగుతున్న కసరత్తు
- 27 నుంచి మూడు రోజుల పాటు 'రా కదలి రా' సభలు

## సమీక్షల పర్వం



3లో

ఈనెల 27వ తేదీ నుంచి పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృాఎతస్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. ఇప్పటికే ఎన్నికల అనంతరం పార్లమెంట్ నియోజకవర్గల వారీగా పార్టీ సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపిన కేటీఆర్, ఈ నెల 27వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పార్టీ విస్తృాఎత స్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

- 27వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల విస్తృతస్థాయి సమావేశాలు
- సిద్దిపేటతో శ్రీకారం

## ప్రత్యేక హోదా కోసం

# ఏనాడూ ఉద్యమం చేయలేదు

- కుటుంబంలో చీలిక చేజేతులా జగన్ చేసుకున్నదే
- ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు అండగా ఉన్నా
- వారసులమని చెప్పడం కాదు.. పనితీరులో కనపడాలి



2లో

## ఇండియా కూటమి పతనం షురూ అయింది

### బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్

హైదరాబాద్, జనవరి 25 : ఇండియా కూటమీ పతనం ప్రారంభమైనీ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలువును ఎవరూ ఆపలేదని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ పేర్కొన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా 1008 దంపతులతో9 రోజుల పాటు నిర్వహించిన శ్రీరామ హనుమాన్ మహాయజ్ఞం మహాప్రసాదాన్ని, ప్రతిమను అందించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఎవరు ఆపలేరని స్పష్టం చేశారు. ఇండియా కూటమీ పతనం ప్రారంభమైందన్నారు. ఇప్పటికే ఆప్ పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించిందన్నారు. తాజాగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీ పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరీగా బరిలోకి దిగుతుందని చెప్పిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయోధ్య ఆలయ నిర్మాణం నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో రాబోయే లోక్‌సభ ఎన్నికలు రామరావణ యుద్ధం కాగలదని అన్నారు.



# పెరుగుతున్న... ధిక్కార స్వరాలు

## అసంతృప్తులకు అడ్డుకట్ట పడేనా?



- వైసీపీని వీడుతున్న సీనియర్ నేతలు
- పార్టీలో మోగుతున్న ప్రమాద ఘంటికలు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికార వైసీపీలో అలజడి మొదలైంది...పార్టీలో నేతలు అధినేతను ధిక్కరించే పరిస్థితి కనిపిస్తోంది...రోజురోజుకూ అసంతృప్తుల సంఖ్య పెరుగుతోంది. అయినా ఏమీ చేయలేని నిస్సహాయత. పార్టీలో ఒంటెద్దు పోకడలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఓ వైపు పార్టీలో అసంతృప్తులు చెలరేగి పోతున్నా అధినేత ఎందుకు పట్టించుకోవడం లేదు? సీట్ల మార్పులో ఇంత గందరగోళం నెలకొన్నా సరిదిద్దే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు? కేవలం సజ్జల రామకృష్ణా రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి వారే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను మ్యానేజ్ చేస్తారని భావిస్తున్నారా? లేక పార్టీలో ఎవరు ఉన్నా లేకపోయినా, ఎవరిని నిలబెట్టినా తన ముఖం చూసే ఓటేస్తారని ఇప్పటికీ నమ్ముతున్నారా? లేక వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులే తనను గెలిపిస్తారన్న భ్రమల్లో ఊరేగుతున్నారా? ఏ ధైర్యం చూసుకొని జగన్ ఎన్నికల ముంగిట ఇంత ధీమాగా ఉన్నారన్నది పార్టీ నేతలు, కార్యకర్తలకు కూడా అర్థం కాక తలలు ప ట్టుకుంటున్నారు.

**పార్టీని వీడుతున్న సీనియర్లు :** అధికార వైసీపీలో రాజీనామాల జాబితా అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటికే కర్నూలు, మచిలీపట్నం ఎంపీలు డాక్టర్ సంజీవ్‌కుమార్, వల్లభనేని బాలశౌరి పార్టీకి, ఎంపీ పదవులకీ రాజీనామా చేసేశారు. ఎమ్మెల్యేలు ఆళ్ల రామకృష్ణారెడ్డి (మంగళగిరి), కాపు రామచంద్ర రెడ్డి (రాయదుర్గం) కూడా పార్టీనీ వీడారు. రామకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరగా తాను, తన భార్య రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని రామచంద్రరెడ్డి ప్రకటించేశారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి, ఎంపీ పదవికీ రాజీనామా చేశారు. తన స్థానంలో మరో అభ్యర్థిని నియమించేందుకు అధిష్ఠానం ప్రయత్నిస్తుండడంతో అవమానభారంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలూరులో తనను తప్పించి జడ్పీటీసీ సభ్యుడు విరూపాక్షిని పార్టీ సమన్వయకర్తగా నియమించడంపై మంత్రి గుమ్మనూరు జయరాం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పలుమార్లు సంప్రదింపుల తర్వాత సీఎం ఆయన్ను కర్నూలు లోక్‌సభ సమన్వయకర్తగా నియమించినా అప్పటి నుంచి మంత్రి

**చాపకింద నీరులా పార్టీకి ముప్పు :** ఎప్పుడైనా ఎన్నికల వేళ అధికార పార్టీలో స్పష్టత ఉంటూ ప్రతిపక్ష పార్టీలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నికల నుండి తాజాగా తెలంగాణ ఎన్నికల వరకూ తెలుగు రాజకీయాలలో అదే చూశాం. కానీ ఏపీలో మాత్రం ప్రతిపక్ష టీడీపీ జనసేనతో పొత్తులో ఉండి కూడా ధీమాగా కనిపిస్తుంటే అధికార వైసీపీలో తీవ్ర గందరగోళ పరిస్థితి కనిపిస్తుంది. అసలు ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో, ఎంపీ అభ్యర్థి ఎవరో, ఎవరు ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారో కూడా అర్థంకాక పార్టీ క్యాడర్ తలలు పట్టుకుంటున్నారు. అసలు పార్టీలో ఉండేదెవరో, వెళ్ళేదెవరో కూడా తెలియడం లేదు. చివరికి బీ ఫామ్ ఎవరికి దక్కుతుందో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి కనిపిస్తున్నది. కొందరు బెదిరింపులకు దిగుతుంటే మరికొందరు చాపకింద నీరులా పార్టీకి ముప్పు తెచ్చి పెడుతున్నారు. ఇప్పటికే కొందరు రాజీనామాల బాట పట్టగా మరికొందరు ఇతర పార్టీల నుంచి హామీల కోసం ఎదురుచూస్తున్నారు. ఇంత జరుగుతున్నా సీఎం జగన్ తనకేమీ పట్టదన్నట్లు తనకు నచ్చింది చేసుకుంటూ వెళ్తున్నారు. అసంతృప్తి, అసమ్మతుల విషయంలో చేతులెత్తేసి నేను తాంబూలాలిచ్చేశాను...ఇక మీరు తన్నుకు చావండని పార్టీ నేతలు, క్యాడర్ కు చెప్పకనే చెబుతున్నారు.

పెద్దగా బయటకు రావడం లేదు. ఒంగోలు సిటింగ్ స్థానాన్ని మాగుంట శ్రీనివాసులురెడ్డికి కాకుండా మరో కొత్త అభ్యర్థికి ఇస్తామని సీఎం చెబుతున్నారు. దీంతో మాగుంట కూడా వైసీపీలో కొనసాగే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది.పెనమలూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పార్టీలో తమకు జరిగిన అవమానంపై బహిరంగంగానే మాట్లాడారు.

**నిండా మునిగిపోయాక చలెందుకు :** ఏపీలో ఎన్నిక్ల హీట్ ఆరు నెలల కిందటే పీక్స్ కు చేరింది. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ విడుదల కావడానికి కొద్ది రోజుల గడువు మాత్రమే ఉంది. దేశ్వ్యాప్తంగా ఇత్ర రాష్ట్రాల్లో గ్త ఏడాది జ్రిగిన అసెంబ్లీ ఎన్నిక్ల్ను ప్రిశీలిస్తే ఏపీలో ఇంకో 20 రోజులలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఈసీ ఎన్నికల ఓట్ర్ల తుదిజాబితా విడుద్ల చేసింది. అంటే ఫిబ్రవరి రెండో వారంలో నోటిఫికేషన్ వచ్చే ఛాన్స్ ఉంది. ఈ విష్యాన్ని ప్రోక్షంగా ఈసీ కూడా వెల్లించింది. దీంతో ఎవరు ఏం చేసినా, ఎలాంటి ఎత్తులు వేసినా.. బుజ్జగించినా.. లాబీయింగ్ చేసినా ఈ 20 రోజుల్లోనే చేయాల్సి ఉంది. ఒక్కసారి కోడ్ కూస్తే తరువాత ప్రచారానికి తప్ప ఇంక దేనికీ సమయం ఉండదు. అధికారంలో ఉన్న పార్టీ కనుక ఇప్పటికే ఎన్నికల తేదీ కూడా జగన్ కు తెలిసే ఉంటుంది. మరి ఇన్ని తెలిసిన జగన్ ఎందుకిలా ఉంటున్నారు. జగన్ లో ఇప్పుడు ఎన్నికల పట్ల ఉన్నది ధీమా కాదని, నిండా మునిగిపోయాం ఇక చలేమిటన్న భావనతో చేతులెత్తేశారనీ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

**అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి :** ఎన్నో విడతలుగా స్వయంగా చేయించుకున్న సర్వేలలో ఓటమి తప్పదని తేలిపోయింది. దళితులపై దాడులతో వారిలో నమ్మకం కోల్పోయారు. కాపు సామాజిక వర్గాన్ని తమ వైపు తిప్పుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా ఒక్కటీ కలిసి రాలేదు. చంద్రబాబు నాయుడు అరెస్టు, తనను ప్రశ్నించిన వారిపై బనాయించిన అక్రమ కేసుల ప్రభావం జగన్ పైన, ఆయన పార్టీపైనా జనంలో నమ్మకాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసింది. దీనికి తోడు రాష్ట్రంలో అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ పరిస్థితిలో ఇక ఏం చేసినా లాభం లేదని తేలిపోయింది. ఈసారి ఓటమి ఖాయమైంది. కనీసం పరువును కాపాడుకునేందుకే ఈ అభ్యర్థుల మార్పులు, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలు, ఫ్యామిలీ సెంటిమెంట్ ఉపయోగించడం వంటివి చేస్తున్నారని అంటున్నారు. వైసీపీలో ఇప్పుడు నెలకొన్న అనిశ్చితి తొలగాలంటే కనీసం ఆరు నెలల సమయం కావాలి. మూడు వారాల గడువులో ఏం చేసినా ప్రయోజనం ఉండదు. అందుకే జగన్ పూర్తిగా హ్యాండ్సప్ చెప్పేసినట్లు తెలుస్తోంది.

## ఎన్నికల శంఖారావానికి సిద్ధం

- నాయకులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేయనున్న సీఎం

వైఎస్సార్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలోని నాయ కులు, ప్రజా ప్రతినిధులను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు ఈ నెల 27వ తేదీన భీమిలి నియోజకవర్గంలోని సంగివలసలో సభ నిర్వహించనున్నట్లు పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సభలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొని నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేయడం ద్వారా భీమిలి నుంచి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుడతారని వెల్లడించారు. గురువారం శ్రీకాకుళం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయం ఆవరణలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు మరోసారి తెలియజేసి వారిని ఉత్తేజితులను చేయడమే ఈ సభ ఉద్దేశమని చెప్పారు. ఈ సభలో ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఐదు వేలు చొప్పున రెండు లక్షల మంది వరకు ప్రజాప్రతినిధులు, గృహ సారథులకు స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ఇలాంటి సభలే రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగుచోట్ల నిర్వహిస్తామన్నారు. వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ సీఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చూడుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని అందువల్ల మరింత ఉత్సాహంతో పార్టీ శ్రేణులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. జిల్లా ఇంఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సభ చారిత్రాత్మకంగా నిలిచిపోయేలా విజయవంతం చేయాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఎంఎల్సీ నర్తు రామారావు, ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, శాసన సభ్యులు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్, బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, రాజావు హైమవతి అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత గుప్త, ఎంపీపీ ఆరంగి మురళి, డిసిసిబి అధ్యక్షుడు కరిమి రాజేశ్వరరావు, యువనేతలు ధర్మాన రామమనోహర్ నాయుడు, తమ్మినేని చిరంజీవి నాగ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు దూకుడు

వచ్చే ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా పావులు కదుపుతున్న చంద్రబాబు పర్యటనలతో టీడీపీ శ్రేణుల్లో జోష్ టీడీపీ-జనసేన అభ్యర్థులపై కొనసాగుతున్న కసరత్తు 27 నుంచి మూడు రోజుల పాటు 'రా కదలి రా' సభలు



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు వేడెక్కాయి. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు దూకుడు పెంచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయనే వార్తల క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా పావులు కదువుతున్నారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండేలా ప్రణాళికలు రచించుకుంటున్నారు. బాదుడే బాదుడు, భవిష్యత్తుకు గ్యారెంటీ లాంటి కార్యక్రమాలతో మొన్నటివరకు ప్రజల్లోనే ఉన్న చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రాజమండ్ర సెంట్రల్ జైలు నుంచి బయటకొచ్చిన తర్వాత కొద్దిరోజుల పాటు గ్యాప్ తీసుకున్న చంద్రబాబు గత కొద్ది రోజులుగా 'రా.. కదలి.. రా' పేరుతో బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తాజా షెడ్యూల్‌ను టీడీపీ విడుదల చేసింది. అందులో భాగంగా ఈ నెల 27 నుంచి వరుసగా మూడు రోజుల పాటు 'రా.. కదలి.. రా' బహిరంగ సభలు చంద్రబాబు నిర్వహించనున్నారు.

**ఆరు నియోజకవర్గాల్లో సభలు :** ఈ నెల 27, 28, 29వ తేదీల్లో ఆరు నియోజకవర్గాల్లో సభలు జరపనున్నారు. 27వ తేదీన పీలేరు, ఉరవకొండలో, 28వ తేదీన నెల్లూరు రూరల్, పత్తికొండలో, 29వ తేదీన రాజమండ్ర రూరల్, పొన్నూరులో బహిరంగ సభల్లో చంద్రబాబు పాల్గొనేలా టీడీపీ ప్లాన్ చేసింది. అటు ఇప్పటికే చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత మనస్తాపంతో చనిపోయినవారి కుటుంబాలను పరామర్శిస్తున్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఒకవైపు భువనేశ్వరి పర్యటిస్తుండగా మరోవైపు చంద్రబాబు బహిరంగ సభలతో టీడీపీకి మైలేజ్ తెచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు. బాబు పర్యటనలతో ఎన్నికలకు ముందు టీడీపీ శ్రేణుల్లో జోష్ పెరుగుతోంది. బహిరంగ సభల ద్వారా జగన్ ప్రభుత్వంలోని లోపాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీటి ద్వారా శ్రేణులను ఎన్నికలకు చంద్రబాబు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి చంద్రబాబు రా.. కదలి రా బహిరంగ సభలు మొదలుపెట్టారు. 5న ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో తొలి సభ జరిగింది. ఈ నెల 29 వరకు 22 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించేలా టీడీపీ టార్గెట్ పెట్టుకుంది. రోజుకు రెండు చోట్ల చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు సభలు సక్సెస్ అయ్యేలా పార్టీ నేతలు, కార్యకర్తలు పనిచేస్తున్నారు. ప్రతి సభకు లక్ష మంది ప్రజలు హాజరయ్యేలా జనసమీకరణ చేస్తున్నారు. ఈ సభల్లో జనసేన నేతలు, కార్యకర్తలు కూడా పాల్గొంటున్నారు. త్వరలో రా.. కదలి రా బహిరంగ సభల్లో పవన్ కళ్యాణ్ కూడా పాల్గొనే అవకాశముంది. ఇప్పటివరకు ఒంగోలు, విజయవాడ, తిరుపతి, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు, అరకు, రాజంపేట, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో చంద్రబాబు పర్యటించారు. అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో చంద్రబాబు సభలు ఉండేలా షెడ్యూల్ రూపొందించారు. ఏప్రిల్ 16 నుంచి లోక్‌సభ ఎన్నికలు విడతల వారీగా జరుగుతాయని ప్రచారం సాగుతోంది. అంటే ఇక రెండు నెలలు మాత్రమే ఎన్నికలకు టైమ్ ఉండటంతో పార్టీలన్నీ దూకుడు పెంచుతున్నాయి. వైసీపీ ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేస్తుండగా టీడీపీ–జనసేన అభ్యర్థులపై కసరత్తు కొనసాగుతోంది.

# ప్రత్యేకహోదా కోసం.. ఏనాడూ ఉద్యమం చేయలేదు

- కుటుంబంలో చీలిక చేజేతులా జగన్ చేసుకున్నదే
- ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు అండగా ఉన్నా
- వారసులమని చెప్పడం కాదు.. పనితీరులో కనపడాలి

: ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల



కాకినాడ , సూర్య ప్రత్యేక ప్రతినిధి : అభివృద్ధి లేకుండా రాష్ట్రం దయనీయ స్థితిలో ఉందంటే దానికి కారణం సీఎం జగనేనని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. జిల్లాల పర్యటనలో భాగంగా కాకినాడలో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. రాష్ట్రాన్ని, తన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ చీల్చిందంటూ బుధవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు అండగా ఉన్నా

వైఎస్ కుటుంబం చీలిందంటే దానికి కారణం..చేజేతులా జగనన్న చేసుకున్నదే. అందుకు సాక్ష్యం దేవుడు, నా తల్లి విజయమ్మ, యావత్ కుటుంబం. వైసీపీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 18 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. వాళ్లను మంత్రులను చేస్తానని చెప్పి మోసం చేశారు. పార్టీ కోసం నెలల తరబడి 3,200కి.మీ పాదయాత్ర చేశా. తెలంగాణలో ఓదార్పు యాత్ర చేపట్టా. సమైక్యాంధ్ర కోసం పాదయాత్ర కొనసాగించా. నా ఇంటిని, పిల్లలను పక్కన పెట్టి ఎండ, వానల్లో రోడ్ల మీదే ఉన్నా. ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు స్వలాభం చూసుకోకుండా జగనన్న గెలువునకు అండగా నిలబడి ప్రచారం చేశా. సీఎం అయిన రోజు నుంచి జగన్‌మోహన్‌రెడ్డి మారిపోయారు. నాకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా ఫర్వాలేదు.. రాజశేఖర్‌రెడ్డి పేరు, ఆశయాలు నిలబెడితే చాలు అనుకున్నా. జగన్‌తో పాటు ఆ పార్టీ వారంతా బీజేపీ కి బానిసలుగా మారారు. ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేకున్నా రాష్ట్రంలో బీజేపీ రాజ్యమేలుతోంది. రాష్ట్రానికి ఒక్క మేలు చేయకున్నా ఆ పార్టీకి ఎందుకు దాసోహమయ్యారు. వారసులమని చెప్పడం కాదు.. పనితీరులో కనపడాలి

ప్రత్యేకహోదా కోసం ఏనాడూ జగనన్న ఉద్యమం చేయలేదు. కనీసం పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడిందీ లేదు. ఒక రాజధాని కాదు.. మూడు రాజధానులన్నారు. ఇవాళ అసలు రాజధాని ఉందా? లేదా? అనే అనుమానం కలుగుతోంది. ఆఖరికి విశాఖ స్టీల్‌ను కూడా భాజపాకు పణంగా పెట్టారు. స్టీల్‌ప్లాంట్‌కు భూములిచ్చిన వారు ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్నారు. వైఎస్ ఆశయాలను నిలబెడతారని ప్రజలు జగన్‌ను సీఎంను చేశారు. ఆయన వారసులమని చెప్పడం కాదు.. పనితీరులో అది కనపడాలి. రైతును రాజశేఖర్‌రెడ్డి నెత్తిన పెట్టుకున్నారు. ఆయన ప్రభుత్వంలో వ్యవసాయం ఒక పండుగ.. ఇప్పుడు దండగగా మారింది. రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలనే ధ్యాసే లేకుండా పోయింది. ఉద్యోగ ఖాళీలనూ భర్తీ చేసే పరిస్థితి లేదు. వాలంటీర్ ఉద్యోగాలు ఇస్తే సరిపోతుందా?

### ఎంతో మంది త్యాగాలు చేస్తే జగన్ సీఎం అయ్యారు

సీఎం ప్రజల వద్దకు వెళ్లరు.. వాళ్లు వచ్చినా కలవనీయరు. కనీసం ఎమ్మెల్యేలకు కూడా జగన్ కనపడరు. వైఎస్‌ను కలవాలంటే ప్రజాదర్బార్‌లో నేరుగా కలిసేవాళ్లు. ఎంతోమంది ఆస్తులు అమ్ముకొని త్యాగాలు చేస్తే జగన్ సీఎం అయ్యారు. అప్పటి నుంచి అందరినీ దూరం చేసుకున్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుండటం చూసి చలించిపోయా. నా కుటుంబం చీలిపోతుందని తెలిసినా ప్రజల కోసం కాంగ్రెస్‌లో చేరా. అద్భుత రాజధాని కావాలనేది మా పార్టీ ఉద్దేశం. కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదాపై రాహుల్‌గాంధీ తొలి సంతకం చేస్తారని షర్మిల అన్నారు.

# ఓటే మనందరి ఆయుధం

- రాష్ట్రంలో సైకో పాలన అంతమొందించడంలో యువ ఓటర్లే కీలకం కావాలి
- త్వరలో ఏర్పడనున్న ప్రజా ప్రభుత్వానికి అంతా మద్దతుగా నిలవాలి
- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు


అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాపాలన తీసుకు రావడానికి ప్రజలందరికీ ఉన్న ఏకైక ఆయుధం ఓటేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుర్తు చేశారు. దీనిని సద్వినియోగించుకొని, వైసీపీ సైకో పాలన అంతమొందించడంలో యువ ఓటర్లంతా కీలకపాత్ర పోషించాలని ఆయన పిలువునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం ప్రకటన విడుదల చేశారు. మన ఓటే మన భవిష్యత్తు అని ప్రతిఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. వైసీపీ నిరంకుశత్వ పాలన పోవాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతీ, యువకులంతా స్వచ్ఛందంగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు – జనసేన అధినేత పవన్ కల్యాణ్ సారధ్యంలో యువతరం ఆకాంక్షలు, ఆశయాలను నెరవేర్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు, సంపద పెంపుతో మెరుగైన సంక్షేమం కావాలంటే తెలుగుదేశం–జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలని నారా లోకేష్ కోరారు. ప్రతి జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ టీడీపీకే సాధ్యమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభుత్వంలో అంతా భాగస్వామ్యం కావాలని పిలువునిచ్చారు. ప్రజల భవిష్యత్ వారి ఓటు పైనే ఆధారపడి ఉందని, దీని ప్రాధాన్యతను అంతా గుర్తెరగాలని స్పష్టం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, శాంతి యుతంగా జరిగేందుకు ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## సామాజిక, ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విలువైన సాధనమే ఓటు : గవర్నర్ అబ్దుల్ నజీర్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక, ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విలువైన సాధనమే ఓటు అని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో సీఎస్ జవహర్ రెడ్డి, సీఈవో ముకేష్ కుమార్‌తో కలిసి గవర్నర్ పాల్గొన్నారు. ఓటరు నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కలెక్టర్లకు పురస్కారాలు అందజేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. భవిష్యత్‌కు పునాది వేసే ప్రజాస్వామ్య ఉత్సవంలో ఓటర్లందరూ పాల్గొనాలని పిలువునిచ్చారు. ఓటు హక్కు ద్వారా దేశ భవిష్యత్‌ను మార్చడంలో ప్రతి పౌరుడిదీ ప్రధాన పాత్ర. ఓటు వేయడం అనేది పౌరుడి ప్రధాన బాధ్యత కూడా. దేశ అభివృద్ధి గమనాన్ని నిర్దేశించడంలో పౌరులు అంతా తమ బాధ్యతను నెరవేర్చాలి. సామాజిక, ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విధానాలు సక్రమంగా ఉండాలంటే పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్‌ను నిర్దేశించడంలో ప్రధాన పాత్రను పోషించాలి. ఓటు అనే వెలకట్టలేని విలువైన ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. మన ప్రతినిధిని ఓటు ద్వారా ఎన్నుకోవడం అంటే మన హక్కులను మనం రక్షించుకోవడమే. భవిష్యత్‌కు పునాది వేసే ప్రజాస్వామ్య ఉత్సవంలో ఓటర్లంతా పాల్గొనాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలువునిచ్చారు. భారత్‌లో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం ఉందని, ఇందులో ఓటు హక్కు చాలా కీలకమని సీఎస్ కె. ఎస్ జవహర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఓటు హక్కు కల్పించేలా మన ప్రజాస్వామ్యం రూపుదిద్దుకుందని తెలిపారు. 1949లో రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడే మనకు ఓటు హక్కు వచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. 1989లో ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏళ్లకు కుదించారని తెలిపారు. సుప్రీం అధికారాలు అన్ని ప్రజల వద్దే ఉన్నాయన్నారు. ఓటు హక్కు ద్వారానే అది నాయకత్వానికి బదిలీ అవుతుందని అన్నారు. ప్రజలకు ఓటు అనే సార్వభౌమాధికారం ఉందన్న ఆయన దేశాలు అభివృద్ధి చెందాలంటే ఓటు వేయడం చాలా ముఖ్యమని సీఎస్ కె. ఎస్. జవహర్‌రెడ్డి అన్నారు.

## ఎన్నికల్లో జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం: రాజధాని రైతులు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాజధాని అమరావతిని నాశనం చేయాలనుకున్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించడం ద్వారా రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని ఆ ప్రాంత రైతులు హెచ్చరించారు. అమరావతి ఉద్యమం 1500 రోజులకు చేరిన సందర్భంగా గురువారం రాజధాని పరిధిలోని మందడం, తుళ్లూరు, వెలగపూడి తదితర గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వెలగపూడిలో ఐకాస నేత పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ఇవాళ సమర శంఖం పూరిస్తామన్నారు. గత 1500 రోజులుగా పోరాడుతున్న రైతులు రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా రాజకీయ నిర్ణయం తీసుకుని జగన్‌ను ఓడిస్తారని చెప్పారు. మహిళా రైతులు మాట్లాడుతూ అమరావతికి భూములిచ్చిన రైతులను ఇబ్బందులు పెట్టిన జగన్ రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయన అనాలోచిత నిర్ణయంతో అనేక మంది చనిపోయారని, మరో రెండు నెలల్లో రాజధాని రైతుల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు.



## ఇక స్పెషల్ ఆఫీసర్ల పాలన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో పంచాయితీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేస్తున్నది.జనవరి నెల ఆఖరి వరకు తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీకాలం ముగియనున్నది.అయితే సర్పంచుల పదవీకాలం పొడిగించడం కన్నా స్పెషలాఫీసర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతున్నది. కరోనా వంటి కారణాలవల్ల తాము సరైన రీతిలో గ్రామపంచాయతీలను అభివృఎద్ధి చేయలేకపోయామని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెండు సర్పంచ ల సంఘాలు ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి వివరించాయి. అనేక పనులు పెండింగ్ లో ఉన్నాయని, నిధులు రావాల్సి ఉందని ప్రజలు ఎన్నుకున్న విధంగా తాము అభివృఎద్ధి చేయలేకపోయామని, అందువల్ల తమ పదవి కాలాన్ని కనీసం ఏడాది పాటు పొడిగించాలని స్వయంగా కోరారు. వారి విన్నపాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పదవీకాలం మరో ఆరు రోజుల్లో ముగుస్తున్నప్పటికీ ఎలాంటి అధికారికమైన ప్రకటన చేయలేదు.దీంతో సర్పంచ్ ల పదవీ కాలాన్ని పొడిగించే ఉద్దేశం ముఖ్యమంత్రికి లేదని తెలుస్తోంది.ఇదే విషయాన్ని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సూచనప్రాయంగా వెల్లడించారు. స్పెషల్ ఆఫీసర్ల పాలన వైపే తమ ప్రభుత్వం ముగ్గు చూపుతున్నది అనే సంకేతాలను ఇచ్చారు.ఇప్పట్లో సర్పంచ్ ల ఎన్నిక సాధ్యంకాదని మంత్రి వ్యాఖ్యలతో తేటతెల్లమయింది. వాస్తవానికి తెలంగాణ గ్రామ పంచాయితీ పాలకవర్గాల కాలపరిమితి ఈ నెలతో ముగియనుంది. ఈలోపు పంచాయితీ ఎన్నికలు నిర్వహించి కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాల్సి వుంటుంది.

# లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం మనదే



● నేతలంతా కలిసి పనిచేయాలని ఏఐసీసీ అధ్యక్షుని సూచన ● లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలని ఖర్గే వివరణ ● ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపణ ● వచ్చే ఎన్నికల్లో అధికారం చేపడతామని ధీమా ● దేశం కోసం గాంధీ కుటుంభం ఎన్నో త్యాగాలుః టీపీసీసీ చీఫ్ సీఎం రేవంత్ రెడ్డి ● తెలంగాణ ఇచ్చిన పార్టీని మనం మళ్లీ గెలిపించుకుందాం ● మనకు మోడీతో యుద్ధం.. గల్లిలో ఉన్న బిల్లా ,రంగా లతో కాదు ● ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల లోపు మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తాము ● ఎల్బీ స్టేడియంలో బూత్‌స్థాయి సమావేశంలో నేతల వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలందరూ కలిసి పనిచేస్తేనే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి కన్వీనర్ల సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి, ఎన్నికల కోసం అంతా కలిసి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే బలమని, కష్టపడి పనిచేయాలని కోరారు. ఈడీ, సీబీఐ దాడులు జరిగే అవకాశముందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలన్నారు. దేశంలో నిరుద్యోం, ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ప్రధాని మోదీ గతంలో ఎన్నో హామీలు ఇచ్చారు. నల్లధనం తీసుకొచ్చి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15లక్షల చొప్పున వేస్తామని చెప్పారు. కానీ, ఆ హామీని మర్చిపోయారు. తెలంగాణలో ఆరు గ్యారంటీల్లో రెండింటిని అమలు చేశాం. త్వరలోనే మరో రెండు అమలు చేస్తాం. తెలంగాణ ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శం కావాలి. మోదీకి రైతుల బాధలు, కష్టాలు తెలియవు. ఆయన సమస్యలు పరిష్కరించరు.. పక్కదారి పట్టిస్తారు. పాకిస్థాన్, చైనా, దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది. అందుకే భారాస, భాజపాను ఓడించాం.ప్రజలకు న్యాయం చేయడం కోసమే రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర చేస్తున్నారు. మోదీ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దు. దేశాన్ని అప్పుల్లో ముంచారు. ప్రభుత్వ ఖర్చుతో ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. మణిపుర్ అగ్నిగుండంలా మారి వేలాది మంది చనిపోతే ఒక్కసారి కూడా ప్రధాని అక్కడికి వెళ్లలేదు. మోదీ, బీజేపీ ఎప్పుడూ ఎన్నికల్లో గెలిచే కుట్రలే చేస్తారు అని విమర్శించారు.

రేవంత్ రెడ్డి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం గాంధీ కుటుంభం ఎన్నో త్యాగాలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యే గానే ఎంపీ గానో ఎన్నికై 6 నెలలు కాక ముందే మంత్రి ,కేంద్ర మంత్రి కావాలని అడిగే ఈరోజుల్లో రాహుల్ గాంధీ ఏనాడూ అయిన ప్రధాని చేయండని ఎప్పుడైనా అడిగాడా అని ప్రశ్నించారు. స్వతంత్ర పోరాటం లో బీజేపీ పాత్ర ఏంటిదో ప్రస్తుత బీజేపీ నాయకులు చెప్పాలి. తెలంగాణ ఇచ్చిన గాంధీ పార్టీనీ మనం పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలి. మనకు మోడీ తో యుద్ధం ..గల్లి లో ఉన్న బిల్లా ,రంగా లతో కాదు. జనాలు ను ఊరికే ఓడగొట్టలేదు..జనాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు కాబట్టి జనాలు ను ఓడగొట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల లోపు మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తాము. ఇప్పటికే రెండు గ్యారంటీ లు అమలు చేసాము..ఫిబ్రవరి లో మరో రెండు గ్యారంటీ లు అమలు చేస్తాము.ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు...ఏ హామీని అమలు చేయని నాయకులకు మమ్మలను అడిగే హక్కు లేదు ఫిబ్రవరి నెలాఖరు వరకు రైతు బందు పూర్తిగా వేస్తాము. రేవంత్ రెడ్డి నిజంగానే మేస్త్రి నే... మీరు విద్వంసం చేసిన విద్వాంసంను సరి చేసే మేస్త్రి నీ నేను. మిమ్మలని 100 మీటర్ ల లోతు లో ఘోరీ కట్టే మేస్త్రి నీ నేనే. ఈ నెలాఖరుకు ఇంద్రవెల్లి కి వస్తున్న కాసుకొండి బిడ్డలారా అని అన్నారు. ఎవర్ని రా కెసీఆర్ నువ్వు రాజ్యసభ సభ్యులు చేసింది..కరోనా కాలంలో వేల కోట్లు దోచుకున్న పార్థ సారథి రెడ్డి నీ,రవి చంద్ర, ,దామోదర లను రాజ్యసభ సభ్యులను చేసావు.. తెలంగాణలో కాంగ్రెస్ చిన్న చిన్న కార్యకర్తలకు టికెట్ లు ఇస్తే ఎమ్మేల్యేలు అయ్యారు.మరి నువ్వు ఎవరికి టికెట్ లు ఇచ్చావు కాంగ్రెస్ ఒక దళితున్ని ఎఐసిసి చీఫ్ చేసింది..మరి నువ్వు ఎవర్ని చేసావు అని ప్రశ్నించారు. 17 పార్లమెంట్ స్థానాల్లో నేను సభలు పెడుతాను.మొన్నటి ఎన్నికల్లో మీ పార్టీని ఒడించాము...ఈ ఎన్నికల్లో మేము గెలిచి బిల్లా రంగాలను తెలంగాణ సరిహద్దులను దాటిస్తాము.. కెసీఆర్ నీ పీక పిసికే బాధ్యత మా పార్టీ తీసుకుంది. ఇందిరమ్మ కమిటీలు వేస్తాము..అందులో బూత్ లెవల్ కమిటీ సభ్యులు ఉంటారని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు బట్టలు ఊడదీసి కొడతామంటే కాంగ్రెస్ కార్యకర్తలు చేతులు ముడుచుకొని లేరని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారి కన్నెర్ర చేస్తే రాష్ట్రంలో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్ మిగలదు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పక్ష పార్టీని గౌరవించడం చేతగాని తనంగా భావించవద్దు. బట్టలు ఊడదీసి కొడతామంటే మా తడాఖా ఏంటో చూపిస్తాం అన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశాం. మిగతా గ్యారంటీల అమలుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మతం పేరిట ఆర్థిక వ్యవస్థలను విడదీసి దేశంలో విద్వేషాన్ని చిమ్ముతున్న బిజెపి. దేశంలో మతసామరస్యాన్ని కాపాడాలని భారత్ జోడో యాత్ర చేస్తున్న మనందరి ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారి సందేశాన్ని గడపగడపకు తీసుకువెళ్లాలి. లౌకికవాదం కలిగిన దేశం లో ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డ ఈ దేశ పౌరుడే. ప్రతి బిడ్డకు పాలించే అర్హత ఉంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుంచి 15 సీట్లు గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇవ్వాలి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ గౌరవంగా తలెత్తుకునే విధంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తాం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా అధిగమించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టడానికి 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుంది.ఈ దేశాన్ని పాలించే శక్తి అర్హత కాంగ్రెస్ పార్టీకి తప్పా ఇతర పార్టీలకు లేదు అన్నారు దశాబ్ద కాలం పాటు అనేక సమస్యలను ఎదుర్కొని గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన మూడు రంగుల మువ్వన్నల జెండాను భుజాన పెట్టుకొని మోసి కింద పడనీయకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఒక్క అధికారిని పట్టుకుంటే వేల కోట్లు బయటికి వచ్చాయి...అధికారుల దగ్గర అన్ని కోట్లు దొరికితే అధికారులకు బాస్ లు అయిన మీ ఇళ్లలో సోదాలు చేస్తే ఎన్ని వేల కోట్లు భయట పడుతాయో చూడాలని అన్నారు. రబ్బర్ చెప్పుల హరీష్ రావు,కవిత, కేటీఆర్ వేల కోట్లు ఎలా సంపాదించారు. పది సంవత్సరాలు ఎటు వెళ్ళారు కవిత... కవిత ఇప్పుడు బీసీ లా రాగం ఎత్తుతుంది.. పార్లమెంట్ ఎన్నికల్లో 17 సీట్ల కు 17 సీట్లు మనం గెలవాలి అని చెప్పారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యుల వలనే కాంగ్రెస్ గెలిచిందన్నారు. హనుమంత్ రావు మాజీ రాజ్య సభ సభ్యులు మాట్లాడుతూ పది ఏండ్లు చాలా ఇబ్బందులు పడ్డాము.. ఇచ్చిన ఒక్క హమిని కుడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ను తిడితే నీ అంతు చూస్తాము జగన్ మోహన్ రెడ్డి....మీ నాన్న రాజ శేఖర్ రెడ్డి కి చేసింది కాంగ్రెస్ పార్టీ...రాజ శేఖర్ రెడ్డి కాకపోతే నువ్వు అయ్యే వాడివా అని ప్రశ్నించారు. ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్లకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వాలి అని అన్నారు. పొన్నం ప్రభాకర్ మంత్రి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ లు గెలిస్తే కేటీఆర్ ఓర్చుకోలేక పోతున్నారు. మా కరీంనగర్ జిల్లా లో నలుగురు గెలిస్తే ఓర్చుకోలేక పోతున్నావు. మాబట్టలు ఇప్పడం ఎందుకు కేటీఆర్ చూడాలని అనిపిస్తే చెప్పు నేను పొన్నం ప్రభాకర్,కవ్వంపల్లి సత్యనారయణ,ఆది శ్రీనివాస్,మేడిపల్లి సత్యం బట్టలు ఇప్పి చూపిస్తాను. కవిత కు బీసీ ల మీద అంత ప్రేమ ఉంటే మీ ఎల్పీ నాయకుడి గా,పార్టీ అధ్యక్షుడు గా బీసీ నీ నియమించాలని అన్నారు.

# ఎమ్మెల్సీగా కోదండరాం

● గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం
● కోదండరాం, అమరుల్లా ఖాన్‌లను నియమించిన గవర్నర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ నియమించారు. తెలంగాణ జన సమితి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్‌లను ఆమె ఎమ్మెల్సీలుగా నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం కాంగ్రెస్ పార్టీతో జత కట్టారు. ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను గవర్నర్ వద్దకు పంపించింది. కానీ వారికి అర్హత లేదంటూ గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత దాసోజు, సత్యనారాయణలు కోర్టుకు వెళ్లారు. ఇంతలో గవర్నర్ కోటాలో కోదండరాం, అమరుల్లా ఖాన్‌లను తమిళిసై నియమించారు.

# సమీక్షల పర్వం

● 27వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల విస్తృతస్థాయి సమావేశాలు
● సిద్దిపేటతో శ్రీకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ఈనెల 27వ తేదీ నుంచి పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృఎతస్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. ఇప్పటికే ఎన్నికల అనంతరం పార్లమెంట్ నియోజకవర్గల వారీగా పార్టీ సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపిన కేటీఆర్, ఈ నెల 27వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పార్టీ విస్తృఎత స్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 17 పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన సమావేశాలను హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించుకున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఈ విస్తృఎతస్థాయి సమావేశాలను నిర్వహించుకుంటామని, ఫిబ్రవరి 10వ తేదీలోగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో గత ఎన్నికలకు సంబంధించిన పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించుకోవడంతో పాటు, ఆ ఎన్నికల పోలింగ్ సరళి, స్థానికంగా క్షేత్రస్థాయిలో ఉన్న అంశాల వంటి అంశాల పైన విస్తృఎతంగా ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. DB/HD/e-procurement-NIT-04/2023-24, తేది: 20-01-2024
1 పనికి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించుచున్నారు. తదితర వివరములకై టెండర్లు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నందు 24-01-2024 మ॥ 3.00 గం॥ల వరకు చూడవచ్చును. టెండర్లు స్వీకరణకు ఆఖరి తేది: 02-02-2024 మ॥ 3.30 గం॥ లేదా అంతకు ముందు.
సం/- డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), వరంగల్ జిల్లా
DIPR.RO.No.2541-DP/CL/Advt/1/2023-24, Dt : 25-01-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE-Div16/EE/Divn.16/(SBZ/GMC
నిట్ నెం.36/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2023 తేది: 24-01-2024
పని పేరు: అంబర్ పేట్ సర్కిల్ - 16, సికింద్రాబాద్ జోన్, GHMC నందు సివిల్ వర్క్స్. మొత్తం టెండర్ వ్యయం: క్రమ సంఖ్య 1 నుండి 6. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది: 24-01-2024 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 29-01-2024 మ॥ 3.00 గం॥ల వరకు. శ్రీ బి.వి.ఎస్.రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్ - 16, అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్: 9609920591. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ,GHMC, అబిడ్స్, GHMC. దుపరి వివరములను https://ghmc.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ -GHMC
DIPR.RO.No.9770-PP/CL/Advt/1/2023-24 , Dt : 25-01-2024

# సర్దుబాటుపై తర్జనభర్జన

● ప్రాధాన్యత అంశంగా ఉద్యోగుల వేతనాల చెల్లింపు ● మిగతా చెల్లింపులు నిలిపివేసి రైతుబంధు నిధులు చెల్లించాలంటూ నిర్దేశం ● విపక్షాల విమర్శలకు చెక్ పెట్టే దిశగా ముఖ్యమంత్రి కసరత్తు ● వచ్చే సంవత్సరం బడ్జెట్ నుంచి పక్కాగా నిధుల కేటాయింపు జరగాలని ఆదేశం ● బడ్జెట్ కష్టాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రతి నెల ప్రాధాన్యత ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి వేతనాలు చెల్లించాలని, ఆ మేరకు నిధుల సర్దుబాటు చేయాలని అధికార యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత ప్రభుత్వ లాగా అపవాదును మూటగట్టుకోతలచుకోలేదనే సంకేతాలను ఇచ్చింది. ఇదే విషయమై బిఆర్ఎస్ సర్కారు అనేక విమర్శలపాలైంది .ఎన్నికల ప్రచారంలో ఈ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన ప్రచార అస్త్రంగా వినియోగించుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు సకాలంలో వేతనాలు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా సీఎం భావిస్తున్నారు. రైతుబంధు చెల్లింపులకు రెండవ ప్రాధాన్యత ఇవ్వాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలోనే రైతుబంధు చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే సంవత్సరం బడ్జెట్ లో పక్కాగా కేటాయింపులు ఉండాలని, ఖర్చులు కూడా ఆ విధంగానే చేయాలని, దీనికి సంబంధించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాస్తవానికి రైతుబంధు నిధుల చెల్లింపు పైన ముఖ్యమంత్రి ఇప్పటికే అధికార యంత్రాంగానికి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు. ఇతర చెల్లింపులను నిలుపుదల చేసి రైతుబంధుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు రైతుబంధు చెల్లింపులను బాగా టార్గెట్ చేయడం జరిగింది. ఇది బలంగా ప్రజలలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలతో పాటు రైతు బంధు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంకల్పించిన నేపథ్యంలో చక చకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. మొత్తం 69 లక్షల రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులు ఇప్పటి వరకు 46 లక్షల మంది రైతులకు చెల్లించినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ 2,450 కోట్లు జమ అయ్యాయి. ఈ నెలాఖరు లోగా అయిదెకరాల కేటగిరీ వరకూ పూర్తి చేయాలని నిర్ణయించారు.రైతుబంధు నిధుల చెల్లింపు ఆలస్యం అవుతోంది. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఇతర చెల్లింపులు ప్రస్తుతానికి పెండింగ్ లో ఉంచి,రైతుబంధు నిధుల చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఐదెకరాల వరకూ రైతుబంధు చెల్లింపులు పూర్తయ్యేదాకా ఇతర చెల్లింపులు నిలిపివేయాలని స్పష్టం చేసారు. రైతుబంధుకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 69 లక్షల మంది పట్టాదారులు ఉండగా, వారికి ఎకరానికి రూ.5 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించేందుకు ఒక సీజన్కు రూ.7,625 కోట్లు అవసరమవుతున్నాయి. ఈ యాసంగి సీజన్కు సంబంధించి రైతుబంధు చెల్లింపులను రాష్ట్ర సర్కారు డిసెంబరులో ప్రారంభించింది.46 లక్షల మందికి చెల్లింపు ప్రభుత్వం ముందుగా తొలుత ఎకరం వరకు భూమి ఉన్న రైతులకు నగదు బదిలీ చేయాలని, ఆ తర్వాత క్రమంగా విస్తీర్ణం పెంచుకుంటూ, నిధులు సర్దుబాటు చేసుకుంటూ చెల్లింపులు చేయాలని సీఎం ఆదేశించారు. కానీ, నిధుల కొరతతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సీజన్కు సంబంధించి ఇప్పటివరకూ 49 లక్షల ఎకరాలకుగాను 46 లక్షల మంది రైతులఖాతాల్లో రూ.2,450 కోట్లు జమ చేశారు. ఇంకా 23 లక్షల మంది రైతులకు రూ.4,170 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం 2- 3 ఎకరాల కేటగిరీలో ఉన్న రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో సన్నకారు రైతులు(3 ఎకరాల దాకా భూమి ఉన్నవారు) సుమారు 48 లక్షల మంది ఉన్నారు. వారిలో 46 లక్షల మందికి చెల్లింపులు పూర్తయ్యాయి.

వచ్చే నెలాఖరుకు పూర్తి మరో రెండు లక్షల మంది రైతులకు నగదు బదిలీచేస్తే,3 ఎకరాల వరకూ చెల్లింపులు దాదాపుగా పూర్తవుతాయి. ఆ తర్వాత నాలుగెకరాలు, ఐదెకరాల వరకూ కూడా చెల్లింపులు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఐదెకరాలకు మించి విస్తీర్ణం ఉన్న రైతులకు ఫిబ్రవరిలో చెల్లింపులు చేసే చాన్స్ ఉంది. ఉద్యోగుల వేతనాలు చెల్లించిన తర్వాత నిధులు సర్దుబాటు చేసుకొని మిగిలిన రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేలా ఆలోచన చేస్తున్నారు. దీని ద్వారా ఫిబ్రవరి మాసాంతానికి మొత్తంగా రైతుబంధు నిధులు పూర్తిగా జమ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఎకరం, రెండెకరాలలోపు పొలం ఉన్న రైతుల్లో కొందరికి రైతుబంధు పడలేదనే ఫిర్యాదులు పైనా అధికారులు ఆరా తీస్తున్నారు.

KFINTECH
EXPERIENCE TRANSFORMATION
**KFIN TECHNOLOGIES LIMITED**
(formerly known as KFin Technologies Private Limited)
**CIN: L72400TG2017PLC117649**
**Registered office address:** Selenium, Tower B, Plot No- 31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad, Rangareddi, Telangana - 500032. **Tel. No.:** +91 40 7961 5565, **Website:** www.kfintech.com, **Email:** investorrelations@kfintech.com

**EXTRACT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS PERIOD ENDED DECEMBER 31, 2023**

(₹ in Millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Nine months period ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | December 31, 2023 (Unaudited) | September 30, 2023 (Unaudited) | December 31, 2022 (Unaudited) | December 31, 2023 (Unaudited) | December 31, 2022 (Unaudited) | March 31, 2023 (Audited) |
| 1 | Total Income from Operations | 2,251.56 | 2,152.72 | 1,943.89 | 6,272.47 | 5,481.52 | 7,375.21 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 894.45 | 837.12 | 714.99 | 2,330.10 | 1,821.58 | 2,582.18 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 894.45 | 837.12 | 714.99 | 2,330.10 | 1,821.58 | 2,582.18 |
| 4 | Net profit after tax attributable to shareholders of the Company | 668.26 | 613.79 | 533.76 | 1,715.80 | 1,387.21 | 1,957.36 |
| 5 | Total Comprehensive Income attributable to shareholders of the Company | 669.95 | 614.99 | 538.58 | 1,730.30 | 1,401.05 | 1,957.38 |
| 6 | Paid-up equity share capital | 1,706.46 | 1,702.54 | 1,675.69 | 1,706.46 | 1,675.69 | 1,692.29 |
| 7 | Reserves (excluding "revaluation reserve") | 8,918.61 | 8,192.58 | 6,452.40 | 8,918.61 | 6,452.40 | 7,009.93 |
| 8 | Securities premium account | 5,474.70 | 5,411.96 | 5,005.94 | 5,474.70 | 5,005.94 | 5,264.73 |
| 9 | Earnings' per equity share ('EPS') [face value of share: ₹ 10 each]* | | | | | | |
| | Basic | 3.92 | 3.62 | 3.19 | 10.09 | 8.28 | 11.66 |
| | Diluted | 3.88 | 3.58 | 3.15 | 10.00 | 8.20 | 11.52 |

*EPS is not annualized for the quarter and nine months period ended.

**Notes:**

1 The financial results have been prepared in accordance with Indian Accounting Standard 34 ('Ind AS 34') prescribed under Section 133 of the Companies Act, 2013 and are in compliance with the presentation and disclosure requirements of Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).

2 The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and nine months period ended Financial Results (Standalone and Consolidated) are available on the websites of BSE Limited i.e. www.bseindia.com, National Stock Exchange of India Limited i.e. www.nseindia.com and the Company i.e. www.kfintech.com.

3 Financial results of the KFin Technologies Limited (standalone financial results)

(₹ in Millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Nine months period ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | December 31, 2023 (Unaudited) | September 30, 2023 (Unaudited) | December 31, 2022 (Unaudited) | December 31, 2023 (Unaudited) | December 31, 2022 (Unaudited) | March 31, 2023 (Audited) |
| 1 | Total Income from Operations | 2,167.75 | 2,065.59 | 1,874.11 | 6,040.54 | 5,295.75 | 7,134.90 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 886.01 | 844.68 | 715.61 | 2,345.67 | 1,826.47 | 2,594.10 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 886.01 | 844.68 | 715.61 | 2,345.67 | 1,826.47 | 2,594.10 |
| 4 | Net profit after tax | 658.10 | 620.24 | 533.38 | 1,726.76 | 1,392.64 | 1,962.53 |

4 The above results have been reviewed and recommended to the Board of Directors by the Audit Committee and subsequently approved by the Board of Directors at its meeting held on January 25, 2024. The statutory auditors have expressed an unmodified review conclusion on these results.

*for* **KFin Technologies Limited**
SD/-
**Sreekanth Nadella**
Managing Director and Chief Executive Officer
DIN: 08659728

Place: Hyderabad
Date: January 25, 2024

Adfactors 538

# సంపాదకీయం

editpage@suryaa.com

భరతమాత హృదయం అఖండం, అద్వితీయం. పరాయి పాలనకు చరమగీతం పాడిన భారత పౌరులు స్వేచ్ఛాగీతాలు ఆలపిస్తూనే శుద్ధ సందర్భం. 26 జనవరి 1950 శుభ వేళ శ్వేతజాతీయుల పరాయి పాలనకు స్వస్తి పలికి స్వతంత్ర భారతంలో తనదైన పటిష్ట భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో సార్వభౌమ సోషలిస్ట్ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారతికి పూర్ణ స్వరాజ్యం సిద్ధించినట్లు అయ్యింది. 26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్/రాజ్యాంగ సభ ఆమోదించడం జరిగిందని మనకు తెలుసు. నేడు దేశం 75వ గణతంత్ర సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో దేశభక్తి భావనలను జాగృతం చేస్తున్నది. కరోనా మహమ్మారి కమ్మిన కారుమబ్బుల అకాలంలో కూడా ఇండియా కొంత నిగ్రహాన్ని ప్రదర్శించి, బయట పడి అభివృద్ధి దిశగా నడవడం సంతోషదాయకం. భారత భాగ్యాన్ని స్మరించుకుంటూ, మనల్ని వెంటాడుతున్న సమస్యలను గుర్తు చూసుకోవలసిన, సమాధానాలు శోధించవలసిన సందర్భమిది. అయోధ్యలో బాలరాముడు కొలువైన శుభ వేళ దేశమంతా రామనామంతో

## లౌకిక రాజ్యంలో కులమతాల కుమ్ములాటలు


ప్రతిధ్వనిస్తోంది. గత ఏడున్నర దశాబ్దాలుగా స్వతంత్ర, గణతంత్ర భారతం అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. మరో వైపు దేశ నలుమూలల పలు ప్రధాన సమస్యల విష వలయాలు విస్తరిస్తూనే ఉన్నాయి. నేటి గణతంత్ర దినోత్సవ శుభసమయాన ప్రతి ఒక్కరు తాను ఎదుగుతూ దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఫలాలు, ప్రపంచంలోనే నైపుణ్య యువ దేశంగా నిలవడం, మహమ్మారులను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజారోగ్య ప్రగతి, విద్య వనరులు లాంటి పలు రంగాల్లో కొంత ప్రగతి సాధించామని అంగీకరించాల్సిందే. అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ యుగ పునాదులు, అంతర్జాతీయ గుర్తింపులు, పునరుత్పాదక శక్తి వనరులు, పారిశ్రామిక ప్రగతి రథ గమనాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విస్తరణలు, సర్వ శక్తివంతమైన త్రివిధ దళాలు, స్మార్ట్ఫోన్ సంచలనాలు, ఆర్థిక పటిష్టతలు, ఆటోమొబైల్ ఉరుకులు పరుగులు, వ్యవస్థీకృత సంస్కరణలు, కృత్రిమ మేధోయుగం వైపు పయనాలు లాంటి రంగాల్లో భారతం కొంత ప్రగతిని సాధించిందనటంలో అతిశయోక్తి కాదు.

నేటి గణతంత్ర సంతోష సమయంలో దేశాన్ని పలు సంక్లిష్ట సమస్యలు భారతాన్ని చుట్టుముడుతూ అభివృద్ధి నిరోధకాలుగా నిలుస్తునే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అవినీతి మహమ్మారిలు విస్తరించడం, అధిక జనాభా విస్ఫోటనం, సురక్షిత నీరు ఇంకిపోవడం, వెర్రితలలు విసురుతున్న సామాజిక మాధ్యమాలు, రాక్షస నీచ రాజకీయాలు, నిరుద్యోగ దయ్యం, నిరక్షరాస్యత సంక్షోభం, కార్బన్ ఉద్గారాల చీకట్లు, పారిశుద్ధ్య కంపు, ప్రజారోగ్య తరుగు, పేదరిక సిండ్రోమ్, పలుచబడుతున్న సుపరిపాలనలు, రెచ్చిపోతున్న ప్రపంచీకరణ భూతం, భావ/పర్యావరణ కాలుష్య కోరలు విస్తరించడం, గాల్లో దీపాలైన మహిళా భద్రత, రెచ్చి పోతున్న అసమానతల భూతం, ఉత్తదవుతున్న ఉన్నత విద్య కలలు, మౌళిక వసతుల లోటు, రైతుల వెతలు, కూడు గూడు గుడ్డ కోసం హాహాకారాలు, శ్రమ దోపిడి శాపాలు, వలసల వెతలు లాంటి పలు తీవ్రమైన సమస్యలతో భరతమాత అనారోగ్యం పాలవుతున్నది. దీనికి తోడుగా కులాల కుళ్లు, మతాల మంటలు, ప్రాంతీయ గోడలు, ఉగ్రవాదుల ఉన్మాదాలు, భాషాదురభిమానాలు, మత్తులో తూగుతున్న యువత, వరకట్న పిశాచాలు, స్వార్థ పరంపరల ఊడలు, బడుగుల బహు వేదనలు, అనైతిక రాజకీయాలు, అత్యాచార హత్యల విష శృంఖలాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, లింగ భేదభావాలు, బక్కచిక్కిన బాలలు, స్థూలకాయ సుందరులు, విలువల పతనాలు, ప్రలోభాల వరదల ఎన్నికలు లాంటి గంభీరమైన సంక్లిష్ట సామాజిక సమస్యలతో భారతం సతమతం అవుతున్నది. రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన కమిటీకి డా: బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షత వహించగా సభ్యులుగా డా: రాజేంద్ర ప్రసాద్, కె యం మున్షీ, మహమ్మద్ షాదుల్లా, మాధవరావు, గోపాల స్వామి అయ్యంగార్ లాంటి దిగ్గజాలు రాజ్యాంగ రచనలో భాగస్వాములైనారు. స్వాతంత్ర్య పోరాటంలో జీవితాలను అర్పించిన మహా దేశభక్తులను స్మరించుకుంటూ, నేటి సమస్యలను ఆకలింపు చేసుకుంటూ, విశ్వ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావడానికి సిద్ధపడదాం. మనం ఎదుగుతూనే సమాజ ఎదుగుదలకు సహకరిద్దాం. నవ్వుతూ నవ్వులను పంచుదాం. నవ యువత నైపుణ్య శక్తిగా మారాలి. శిలాజ ఇంధనాలకు స్వస్తి పలికి సాంప్రదాయేతర ఇంధనాలను వినియోగించాలి. శాంతి స్థాపనలో పౌరులు భాగస్వాములు కావాలి. అసమానతల తొలగింపులో ముందడుగు వేయాలి. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి. కులమత సామరస్యాన్ని పెంచి పోషించాలి. నైతికతను నమ్మి నడవాలి. అమ్మాయిలో అమ్మను దర్శించాలి. వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. అక్షరాస్యతను పరిపూర్ణం చేయాలి. అంతర్జాల వలలో చిక్కకుండా తెలివిగా వినియోగించుకోవాలి. 75వ గణతంత్ర దినోత్సవ శుభవేళ పౌరసమాజం సత్కార్యాల సాధనకు సత్వరమే ప్రతిజ్ఞ చేయాలి.

**జై జవాన్ ; జై కిసాన్ ; జై విద్వాన్ ; జై అనుసంధాన్**

# తెలంగాణలో వేడెక్కిన రాజకీయాలు

- పార్లమెంట్ ఎన్నికలకు ముందే విమర్శలు ప్రతి విమర్శలు
- కెసిఆర్ ను మళ్ళీ సీఎం చేస్తామని కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రకటనలు
- మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ ఆరోపణ
- కెసిఆర్ కుటుంబ అవినీతి పాలనపై విచారణ జరుపుతామని మంత్రుల ప్రకటన
- బిజెపి బీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శ
- కాంగ్రెస్ బిజెపికి మధ్య పోటీ అంటున్న కమలనాధులు



**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు హామీల అమలు చేస్తామని దూసుకెళ్తుండగా భారతీయ జనతా పార్టీ అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని రాష్ట్రంలో కాషాయం చేసి హిందువుల ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇక రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతుందని, త్వరలోనే సీఎం కేసీఆర్ అవుతారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మొదలు ఎమ్మెల్యేల వరకు ప్రకటనలు లీక్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలను అవిశ్వాస తీర్మానం పేరుతో బీఆర్ఎస్ చైర్పర్సన్ లను తప్పించి కాంగ్రెస్ పార్టీ వారిని నియమించడం పై చేయి సాధిస్తుంది. మున్సిపల్ చైర్ పర్సన్ ల అసమ్మతి పేరుతో శ్వాస తీర్మానాలు కొనసాగితే పార్లమెంట్ ఎన్నికల్లో తమకు నష్టం వాటిల్లుతుందన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ అధికార పక్షంపై దుమ్మెత్తి పోస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన విపక్షం బీఆర్ఎస్ నేతలు. ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థమవుతున్నట్లు లేదు. మాతో చాలా మంది టచ్ లో ఉన్నారని కొందరు నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూల్చడం పెద్దపనికాదని కొందరన్నారు. అయితే వారందరికీ ఇంకా అధికార మత్తు దిగలేనట్లుగా కనిపిస్తోంది.

ఎందుకంటే అధికారంలో ఉన్న పార్టీకి అన్నీ జీ హుజూర్ అంటాయి. ఈ విషయం మాజీ సీఎం కేసీఆర్ కు తెలిసినంతగా మరొకరికి తెలిసి ఉండకపోవచ్చేమో.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీని నామరూపాల్లేకుండా చేశారు. కాంగ్రెస్ ను చీల్చేశారు. విపక్షం లేకుండా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఇవన్నీ ఎలా జరిగాయంటే అధికారం చేతులో ఉండడం వల్లే కానీ ఇప్పుడు ఆ అధికారం చేతిలోలేదు. దీన్ని బీఆర్ఎస్ గుర్తించినట్లు కనిపించడం లేదు. అయితే.. అసెంబ్లీ ఎన్నికల్లో కారు టైర్లు పంక్చర్ చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లోనూ అంతే గట్టి దెబ్బ కొట్టాలని డిసైడైంది. అయితే ముందుగా బీఆర్ఎస్ ను వీక్ చేసి, ఆతర్వాతే తన పవర్ చూపించాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇందులో భాగంగా...పార్లమెంటు ఎన్నికల్లోపు కారు పార్టీలోని నేతల్లో వీలైనంత మందిని లాగేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ఖాళీ చేయటం కూడా పై నుండి కాకుండా గ్రౌండ్ లెవల్ నుండి మొదలుపెట్టింది. అందుకనే ముందుగా మున్సిపాలిటీలు, పంచాయతీలు, జిల్లా పరిషత్ లపై దృష్టిపెట్టింది. బీఆర్ఎస్ ను క్షేత్రస్థాయిలో దెబ్బకొడితే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దెబ్బతీయటం సులభమని కాంగ్రెస్ ముఖ్యులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందుకనే వీలైనన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఛైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలను పెడుతోంది. బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న మున్సిపాలిటీలను వీలైనంత తొందరలో తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ నేతలు ప్లాన్లు సిద్ధం చేశారు. ఇప్పటికి సుమారు 10 మున్సిపల్ ఛైర్మన్లను అవిశ్వాసం ద్వారా దింపేశారు. ఈ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నది. బీఆర్ఎస్ కౌన్సిలర్లను ముందుగా కాంగ్రెస్ పార్టీలోకి లాగేసుకుని ఆ తర్వాత సంఖ్యాబలం ఆధారంగా ఛైర్మన్లపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నది. పెరిగిన సంఖ్యాబలం కారణంగా ఛైర్మన్లను దింపేస్తున్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఈపని చేస్తుందని ఊహించిందే. ఎందుకంటే గడచిన పదేళ్ళల్లో బీఆర్ఎస్ చేసింది కూడా ఇదే కాబట్టి. అసలు క్షేత్రస్థాయిలో బలమేలేని బీఆర్ఎస్. కాంగ్రెస్ నేతలందరినీ టార్గెట్ చేసి మరీ లాగేసుకున్నది. కాంగ్రెస్, టీడీపీల నుండి లాక్కున్న బలాన్నే తమ బలంగా చేసుకున్నది. కాబట్టి ఇవుడు అదే పద్దతిని కాంగ్రెస్ కూడా అనుసరిస్తున్నది. . అధికారంలో ఉన్నప్పుడు అనుచరులకు పదవులు కట్టబెట్టిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు అవిశ్వాసంపై చేతులెత్తేస్తున్నారు. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు సంబంధిత నేతలదే బాధ్యతనే సంకేతాలు ఇస్తుండటంతో వారు పదవులకు దూరమవుతున్నారు.అందుకనే కేసీయార్, కేటీయార్, హరీష్ రావుతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఎవరూ నోరెత్తలేకపోతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ మేయర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు, ఎంపీపీలుగా గులాబీ పార్టీ నేతలే ఎన్నికయ్యారు. అధికార పార్టీ ప్రభావంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కారెక్కి పదవులు చేజిక్కించుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో స్థానిక సంస్థల్లో అవిశ్వాసాల జోరు పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా విపక్ష నేతలను.. హస్తం పార్టీలో చేర్చుకునేందుకు అధికార పార్టీ పావులు కదుపుతోంది. ఇదే పద్దతిలో పంచాయితీలను కూడా లాగేసుకునేందుకు ప్లాన్లు సిద్ధమయ్యాయట. కాబట్టి తొందరలోనే జిల్లా పరిషత్తులు కూడా బీఆర్ఎస్ చేజారిపోవటం ఖాయం అనుమానాలు తలెత్తుతున్నాయి.

ముందుగా గ్రౌండ్ లెవల్లో బీఆర్ఎస్ ను పూర్తిగా దెబ్బకొట్టిన తర్వాత ఎంఎల్సీలు, ఆ తర్వాత ఎంఎల్ఏలపైన గురిపెట్టాలని డిసైడ్ అయ్యారట హస్తం నేతలు. బీఆర్ఎస్ ఏ విధంగా అయితే బలోపేతమైందని అనుకున్నదో అదే పద్దతిలో పూర్తిగా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ ప్లాన్ రెడీ చేస్తోంది. పార్లమెంటు ఎన్నికలు వచ్చేలోగా ఎంతవీలైతే అంత దెబ్బకొట్టి తర్వాత మిగిలిన పనిని ఎన్నికల తర్వాత చూసుకోవచ్చనే అజెండాను సెట్ చేసుకున్నట్లు సమాచారం.ఈ క్రమంలోనే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం (జనవరి 23న) సీఎం రేవంతడ్డిని కలవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మర్యాదపూర్వకంగానే కలిసామని వారు ఎంత చెవుతున్నా తెలంగాణ రాజకీయల్లో త్వరలో జరుగబోతున్న మార్పులకు పంకేతాలనే చెవుతున్నారు రాజకీయ విశ్లేషకులు. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టిందా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి దావోస్ పర్యటన ముగించుకుని ఇటీవలే రాష్ట్రానికి వచ్చారు. ఆయనను ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్రావు మంగళవారం కలిశారు.

ఒకేసారి నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంతడ్డిని కలవడం చర్చనీయాంశమైంది. వీరంతా కాంగ్రెస్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నలుగురు ఎమ్మెల్యేల్లో సునీతా లక్ష్మారెడ్డి గతంలో కాంగ్రెస్లో పనిచేశారు. ఇక కొత్త ప్రభాకర్రెడ్డి గులాబీ బాస్ కేసీఆర్కు సన్నిహితుడు. మహిపాల్రెడ్డి, మణిక్రావు మొదటి నుంచి కేసీఆర్ వెంటనే నడుస్తున్నారు..ఇక ఉమ్మడి మెదక్ జిల్లాపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనల్లుడు హరీశ్రావుకు మంచి పట్టు ఉంది. ఆ జిల్లా పార్టీ వ్యవహారాలన్నీ ఆయనే చూసుకుంటున్నారు. చీమ చిటుక్కుమన్నా హరీశ్రావుకు తెలిసిపోతుంది. అలాంటిది నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంతడ్డిని కలవడం ఇప్పుడు బీఆర్ఎస్లోనూ చర్చనీయాంశమైంది. హరీశ్రావుకు ఈ విషయం తెలియదని సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు చెబుతున్నారు. కానీ, దీనిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హరీశ్రావుయే వారిని పంపించి ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆయనకు తెలియకుండా వెళ్లడం సాధ్యం కాదని బీఆర్ఎస్ భవన్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ గొడవల కారణంగానే కేసీఆర్ జారి పడ్డారని కూడా సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో కేసీఆర్, హరీశ్రావు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వారికి తెలియకుండా సీఎం రేవంతడ్డిని కలవడంపై గులాబీ భవన్లోనూ గుసగుసలు మొదలయ్యాయి. కుటుంబంలో విభేదాల కారణంగానే హరీశ్రావు నలుగురు ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ వద్దకు పంపించారని ప్రచారం జరుగుతోంది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్రావు ఈమేరకు ఆరోపణ చేశారు. ఇప్పుడు నలుగురని, త్వరలో 26 మంది అవుతారని కూడా జోస్యం చెప్పారు. తాజాగా నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ను కలవడంపై తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్లో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

బీజేపీ నేతలు అయితే హరీశ్రావుపైకే గురిపెట్టారు. ఆయన కనుసన్నల్లోనే అంతా జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలు మాత్రం తాము ఎవరికీ ఈ విషయం చెప్పలేదని, నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకే కలిశామని అంటున్నారు. పార్టీ మారే ఉద్దేశం లేదని చెబుతున్నారు. కానీ, జిల్లా బాధ్యతలు చూసే హరీశ్రావు మాత్రం ఇప్పటి వరకు నోరు విప్పలేదు. దీంతో పుకార్లు మరింతగా పెరుగుతున్నాయి. ఇప్పటికైనా గులాబీ పార్టీ తమ గుప్పిట్లో ఉన్న స్థానాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు పార్టీ నేతల నుంచి వస్తున్నాయి. మరేం జరగనుందో చూడాలి. 27వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించేందుకు టిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కేటీఆర్ ప్లాన్ చేస్తున్నారు. గత రెండు వారాలుగా పార్లమెంటరీ నియోజకవర్గం నిర్వహించిన టిఆర్ఎస్ ఎక్కువ గ్యాప్ ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికల ముందుగానే ఎన్నికలకు క్యాడర్ ను రెడీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీ నుంచి పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. ఇప్పటికే ఎన్నికల అనంతరం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపిన కేటీఆర్, ఈ నెల 27వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు సమాచారం. 17 పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన సమావేశాలను హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించుకున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఈ విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహించుకుంటామని, ఫిబ్రవరి 10వ తేదీలోగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది.ఈ సమావేశాల్లో గత ఎన్నికలకు సంబంధించిన పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించుకోవడంతో పాటు, ఆ ఎన్నికల పోలింగ్ సరళి, స్థానికంగా క్షేత్రస్థాయిలో ఉన్న అంశాల వంటి అంశాల పైన విస్తృతంగా ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు సమాచారం. దీంతోపాటు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అనుసరించాల్సిన కార్యాచరణ పైన కూడా చర్చించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఈ సమావేశాల నిర్వహణను స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు బాధ్యత తీసుకుంటారని, ఈ సమావేశాలకు పలువురు కేంద్ర పార్టీ ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యే అవకాశం ఉంది. మొదటిరోజు సిద్దిపేట, బోథ్, జూబ్లీహిల్స్, వనపర్తి, నల్గొండ నియోజకవర్గం వర్గాల సమావేశాలు నిర్వహిస్తారు. 28 తేదీ రెండవ రోజు వర్ధన్నపేట, మెదక్, సిరిసిల్ల, ముషీరాబాద్, పాలకుర్తి నియోజకవర్గాల సమావేశాలు కొనసాగనుండగా 29 తేదీ మూడవ రోజు ఆలేరు, నర్సంపేట, ఖైరతాబాద్, జుక్కల్, ఆందోల్, వికారాబాద్, జగిత్యాల్ నియోజకవర్గాల సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు మాట్లాడుతున్నారని కానీ మేం తలుచుకుంటే బీఆర్ఎస్కు 39 ఎమ్మెల్యేలు ఉన్నారని ఆ పార్టీని 39 ముక్కలుగా చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం పడిపోతుందని చెప్పడం ద్వారా ఎప్పుడూ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం పైనే దృష్టి సారించారని ఆరోపించారు. కానీ నెల రోజుల్లో మేమే వారి పార్టీని ముప్పై తొమ్మిది ముక్కలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం పడిపోయే ప్రసక్తే లేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని జోస్యం చెప్పారు. రానున్న లోక్ సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీలో పది మంది ఎమ్మెల్యేలు కూడా మిగలరని వ్యాఖ్యానించారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్లోకి వస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి బండి సంజయ్ కుమార్ తో పాటు బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణులు ఇప్పుడే పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన విధంగా అటు కాంగ్రెస్ ఇటు టిఆర్ఎస్ పై విమర్శలకు పెట్టారు. పనిలో పనిగా ఇటీవల అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని రాష్ట్రంలో కాషాయ వాతావరణం కల్పించడంలో పూర్తి సక్సెస్ అయ్యారు. తమకు ప్రధాన శత్రువైన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లౌకికవాదం ముసుగులో హిందువుల మనోభావాలను కించపర్చడం, ఆలోచనలను వ్యతిరేకిస్తూ మోసం చేస్తూ వచ్చింది..కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీసింది. అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం అనేకమంది కరసేవకులు, హిందువులు పోరాటం చేసి ప్రాణత్యాగం చేశారు.మతోన్మాద రక్కసిమూకల చేతిలో వేలాది మంది సాధుసంతులు, హిందువులు, కరసేవకులు బలిదానమయ్యారు. నరేంద్ర మోదీ కారణజన్ముడిగా ప్రధానిగా అయినప్పటి నుంచి దేశంలోని అనేక సమస్యలకు పరిష్కారమార్గం సూచించింది అన్న ప్రచారం చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా యూపీ ప్రభుత్వం సహాయంతో అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామమందిరం నిర్మాణం సాకారం చేశారని కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేయడం విశేషం. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణకు ఆదేశించారని బిజెపి పట్టు పట్టింది. బిజెపి ఢిల్లీ పెద్దలు సైతం గత ప్రభుత్వ హయంలో అవినీతి జరిగిందని విమర్శిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కడంతో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న విమర్శలు ప్రతి విమర్శలు దాడులను చూస్తే పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముక పోటీ నెలకొనే అవకాశం ఉంది

# అధికారం హస్తగతం కావాలంటే.. త్యాగాలు తప్పనిసరి!

- మూడు రాష్ట్రాలు చేజారటంతో హస్తం పార్టీలో నిస్సత్తువ
- చాలా స్టేట్స్ లో బలం లేని కాంగ్రెస్..
- అనేక రాష్ట్రాలలోనూ కూటమిలో లుకలుకలు
- సమాజ్ వాది పార్టీతో పొత్తుకు కాంగ్రెస్ ససేమీరా
- ఒంటరిగానే ముందుకు వెళ్తామన్న తృణమూల్, ఆమ్ ఆద్మీ



**-మహమ్మద్ ఆరిఫ్**
**9618400190**

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ అప్పుడో, ఇప్పుడో అన్న చర్చ నడుస్తున్న సందర్భంలోనే ఇండియా కూటమిలో విభేదాలు బయటపడ్డాయి. పశ్చిమ బెంగాల్ లో ఒంటరిగానే పోటీ చేస్తామని టీఎంసీ చీఫ్ మమతాబెనర్జీ బహిరంగంగానే ప్రకటించారు. కూటమితో సంబంధం లేకుండానే పంజాబ్ లో తాము సైతం ఒంటరిగానే ముందుకు వెళ్తామని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ అధిష్టానంతోపాటు ఆ పార్టీ రాష్ట్ర నేతల వ్యవహార శైలి వల్లే పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లోని అధికార పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.గత నవంబర్ లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణలో మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పటి వరకు అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్ లోనూ సత్తా చాటలేకపోయింది. మిజోరంలో ఒక్క సీటుకు మాత్రమే పరిమితమైపోయింది. ఇందుకు కాంగ్రెస్ అవలంభిస్తున్న ఏకపక్ష ధోరణియే కారణమని స్పష్టంగా తెలుస్తున్నది. పొత్తులపై సరైన నిర్ణయం తీసుకోకపోవడం, త్యాగాలు చేయడానికి సిద్ధం కాకపోవడంతోనే హిందీ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. మధ్యప్రదేశ్ లో సమాజ్ వాది పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు కాంగ్రెస్ ససేమీరా అన్నది. అఖిలేష్ యాదవ్ ఎంత మొత్తుకున్నా.. పది సీట్లు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. దీంతో సమాజ్ వాదీ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగింది. ఈ పరిణామం ఓట్లను చీల్చి బీజేపీకి లాభాన్ని చేకూర్చింది. రాజస్థాన్ లోనూ బీఎస్పీతో పొత్తు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఫలితాలపై ప్రభావం పడింది. ఛత్తీస్ గఢ్ లో ఓవర్ కాన్ఫిడెన్స్ తో కాంగ్రెస్ బోల్తాపడింది.

ఇంకా అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఔదార్యం ప్రదర్శించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. మహారాష్ట్రలో ఇండియా కూటమి, మహా వికాస్ అఘాడీలో భాగమైన కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన (యూబీటీ) మధ్య సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం కుదరడం లేదు. శివసేన, ఎన్సీపీలో చీలికల తర్వాత ఆ పార్టీలు బలహీనపడిపోయాయని, అందుకే ఎక్కువ సీట్లు ఇవ్వమని మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించడం ఆ పార్టీలకు ఆగ్రహం తెప్పించింది. మరోవైపు బిహార్ లోనూ ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీయూ మధ్య కూడా సీట్ల కేటాయింపు విషయంలో విభేదాలు వస్తున్నాయని చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా ఇండియా కూటమి ఛైర్మన్ గా మల్లికార్జున్ ఖర్గేను ఎన్నుకోవడంతో.. కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం, జనతాదళ్ (యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్ అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆయన ఈ విషయాన్ని ఖండించినా.. నితీశ్ వ్యవహార శైలిలో వచ్చిన మార్పు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నది. కమ్యూనిస్టు పార్టీలతో జాతీయ స్థాయిలో కలిసి వెళ్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నా... కేరళలో అధికారంలో ఉన్న కమ్యూనిస్టు నేతలు అక్కడ కాంగ్రెస్ కు సీట్లు ఇవ్వడానికి సిద్ధపడే అవకాశాలు లేవు. కాస్త బలమున్న పశ్చిమబెంగాల్ లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి నడిచినా.. మమతా బెనర్జీ లేకుంటే.. మళ్లీ ఓట్లు చీలి బీజేపీ లాభపడే అవకాశముంది. ఇండియా కూటమిలో ఐక్యత లేకపోవడం, కాంగ్రెస్ వ్యవహార శైలిపై ఇప్పటికే జమ్ము కాశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా సైతం అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఒక్క ఎమ్మెల్యే కూడా లేదు. అక్కడ అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీలో ఇండియా కూటమిలో చేరేందుకు నిరాసక్తత కనబరుస్తున్నాయి. ఇండియాలో చేరేందుకు ఒడిషాలోని అధికార పార్టీ బీజేడీ కూడా ముందుకు రావడం లేదు. ఉత్తరప్రదేశ్ లోని బీఎస్పీ కూడా అంటీముట్టనట్టుగానే ఉంటున్నది. తమిళనాడులో డీఎంకే కాస్త పాజిటివ్ గా కనిపిస్తున్నా.. సీట్ల పంపకంపై కాంగ్రెస్ ఇంకా ఎలాంటి చర్చలు ప్రారంభించలేదు. కూటమిలో ఉన్న ఐయూఎంఎల్, జేఎంఎం కాస్త ప్రభావం చూపగలిగే పార్టీలు.

**సీట్లు త్యాగం చేస్తేనే..!**

పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బిహార్ తోపాటు మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్ లలో ఓటమిని సాకుగా చూపి.. ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమిలో ఆధిపత్య ధోరణిని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అనేక అంశాలపై టీఎంసీ, జేడీయూ, ఆర్జేడీ, ఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను కాంగ్రెస్ చాకచక్యంగా పరిష్కరించి ముందుకు సాగాల్సిన అవసరమున్నది. పార్లమెంట్ లోని మొత్తం 543 సీట్లలో 272 సీట్లలో నెగ్గితేనే అధికారాన్ని సాధించవచ్చు. అయితే ఈ టార్గెట్ ను చేరుకోవాలంటే ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు తమ పరిమితులను గుర్తుంచుకోవాల్సిన అవసరమున్నది. అంతేకాకుండా పెద్దన్నగా వ్యవహరించే కాంగ్రెస్ కాస్త త్యాగం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

## వజ్రాలు పొదిగిన బంగారు వాచ్ నిగ్గు తేల్చాలి.

ఈవార్త చూసినత రువాత జగన్ ఇంతకాలం బెయిల్ మీద ఎలా ఉన్నాడు , మూడు వేల చిల్లరసార్లు కోర్టుకి హాజరు కాకుండా ఎలాఉన్నాడో ఇవుడు అర్థం అవుతుంది. కరోనా కాలంలో ఏపి హైకోర్టు న్యాయమూర్తి ఒకరు హంగు ఆర్భాటం లేకుండా ఉత్తరాదిన తన పిల్లల వివాహం జరుపుకుంటుండగా , పిలవని పేరంటానికి వెళ్లినట్లుగా టీటీడి అదనపు ఈవో ధర్మారెడ్డి , రాజ్యసభసభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వెళ్లగా , వీళ్లేందుకొచ్చారు అని ఆన్యాయమూర్తి అనుకున్నాడట. ఏదో వచ్చారుగదా అని లోపలికి పిలిస్తే , వెంటనే ప్రభాకరరెడ్డి గిఫ్ట్ బాక్స్ తెరచి వజ్రాలు పొదిగిన బంగారు వాచ్ తీసి , ఇది రెండుకోట్లు తీసుకొండి సర్ అన్నాడట . బిత్తరపోయిన న్యాయమూర్తి ఎమిటీ నాన్సెన్స్ గెటౌట్ అన్నాడట . ఇద్దరూ చల్లగా జారుకున్నారట .

ఈవిషయాన్ని నిగ్గుతేల్చమని అన్యాయమూర్తి నిభందనలు ప్రకారం అవుడె సుప్రీం కోర్టుకి కుడా తెలియపరచాడట. మరి ఇంతకాలం ఎందుకని నిగ్గుతేల్చలేదో !దీన్నికూడా నిగ్గుతేల్చకుండా ఎవరు అడ్డుకున్నారు ?ఆ అడ్డుకున్న వ్యక్తుల గుట్టుకూడా బహిరంగపరచాలి.

సుప్రీంకొర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణగారు ఎప్పుడో చెప్పాడు . ఆర్థికనేరగాళ్ల మీద ఉన్నకేసులను సంవత్సరంలోపు తేల్చాలని .ఆలస్యం అయితే ఇలాంటి సంఘటనలు మరన్ని జరగొచ్చు.కనుక ఇప్పుడైనా ఈ న్యాయమూర్తి పిర్యాదుతోపాటు , ఆర్థికనేరగాళ్లపై ఉన్న కేసులను స్పీడ్ కోర్టుల ద్వారా త్వరగా తేల్చాలి .

**నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కాకినాడలో ఫ్యాషన్ బ్రాండ్ 'రంగీత' స్టోర్ ప్రారంభం



కాకినాడ:-ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్స్ ఫోరమ్స్ రంగీత కాకినాడలో ఏర్పాటయింది. రిపబ్లిక్ డే పురస్కరించుకొని 'రంగీత' తమ స్టోర్ ను కాకినాడ ఎస్ఆర్ఎంటి మాల్ నందు గురువారం ప్రారంభించారు. భారతీయ నటి మేఘనా లోకేష్ చేతుల మీదుగా జరిగిన ఈ ఈ ఫ్యాషన్ బ్రాండ్ రెండవ అంతస్తు లో ప్రారంభించిన ఈ స్టోర్ రాష్ట్రంలో తమ రెండవ కేంద్రమని స్టెల్లార్ బ్రాండ్ సీఈవో హిమాన్షు చక్రవర్తి తెలిపారు. స్టెల్లార్లో బ్రాండ్స్ క్రింద డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డి2సి) భారతీయ ఫ్యాషన్ బ్రాండ్ అయిన రంగిత, తన రెండవ ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్లెట్ను గ్రాండ్ ఓపెనింగ్ ప్రకటించిందన్నారు. దాని ముద్రను ఆంధ్రప్రదేశ్లోని కాకినాడకు విస్తరించిందన్నారు. విశాఖ పట్నం లోని గాజువాకలో దాని మొదటి స్టోర్అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత, రంగిత ఆంధ్రప్రదేశ్లో తీర ప్రాంతాలఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా తన భౌతిక ఉనికిని విజయవంతంగా విస్తరించిందన్నారు.

## విజయవాడలో టాటా స్టీల్ ఆటోమేటెడ్ నిర్మాణ సేవా కేంద్రం



విజయవాడ :దేశంలో అభివృద్ధి చెందు తున్న నిర్మాణ పరిశ్రమకు అనుకూలి కరించిన అదనపు విలువ ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అందించడా నికి టాటా స్టీల్ తమ మొదటి ఆటోమేటెడ్ నిర్మాణ సేవా కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్లోనివిజయవాడలో ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని టాటా స్టీల్ లాంగ్ ప్రొడక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ఆశిష్ అనుపమ్, ఇతర సీనియర్ కంపెనీ అధికారులతో పాటు ఛానెల్ పార్టనర్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.నెలకు 3,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో తీర్చిదిద్దబడిన ఈ కొత్త సదుపాయం, టిస్కాన్ రెడీబిల్డ్ (కట్టర్ బెండర్)తో పాటు అనుకూలీకరించిన కట్ బెండ్ టాటా టిస్కాన్ రీబార్లు ఉత్పత్తి చేస్తుంది. ఈ కేంద్రం 5 ఎకరాలలో విస్తరించి ఉంది రియు నిర్మాణ రంగానికి సమగ్ర పరిష్కారాలను అందిస్తుంది.

టాటా స్టీల్ లాంగ్ ప్రొడక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ఆశిష్ అనుపమ్ మాట్లాడుతూ టాటా స్టీల్ బిజినెస్ లో పెరుగుతున్న మా కార్యకలాపాలు భారతదేశ నిర్మాణ రంగాన్ని తీర్చిదిద్దడంలో మా నిబద్ధతకు ప్రతిబింబం. నేడు టాటా స్టీల్ నిర్మాణ రంగానికి సిద్ధంగా ఉపయోగించగల ఉక్కు ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అందించడానికి అవసరమైన సామర్థ్యాలతో తగిన వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారిస్తుంది. దేశవ్యాప్తంగా ఇలాంటి మరిన్ని సేవా కేంద్రాల ద్వారా మా వినూత్న ఆఫర్లను మరింత విస్తరించాలని మేము భావిస్తున్నాము... అని అన్నారు.

## వినూత్నమైన సేకరణ పరిష్కారాలందించిన అమేజాన్ బిజినెస్

బెంగళూరు : మనం అందరం 2023కి వీడ్కోలు చెప్పినప్పుడు గడిచిన సంవత్సరం గురించి పునర్విమర్శ చేయడానికి ఇది ఒక అకాశం. జీఎస్టీ సదుపాయం గల ఉత్పత్తులు, వినూత్న ఫీచర్స్ ఆఫ్టర్ సేల్స్ కస్టమర్ సపోర్ట్ వంటి అతి పెద్ద ఎంపికతో భారతదేశంవ్యాప్తంగా లక్షలాది బిజినెస్ కస్టమర్స్ యొక్క కొనుగోళ్ల అవసరాలను తీర్చడాన్ని అమేజాన్ బిజినెస్ కొనసాగించింది. ఈ రోజు, అమేజాన్ బిజినెస్ అన్ని రకాల వ్యాపారాల కోసం ఏకైక వేదికగా మారి తమ సేకరణ అవసరాలను సరళం చేసింది.

సుచిత్ సుభాస్, డైరెక్టర్, అమేజాన్ బిజినెస్, మాట్లాడుతూ, కొత్త ఫీచర్స్ పరిచయం చేయడం నుండి మా కస్టమర్స్ కు సేవలు అందించడం వరకు మరియు ఏపేతో భాగస్వామ్యంలో అర్హులైన కస్టమర్స్ కొరకు వర్చ్యువల్ క్రెడిట్ వంటి అమేజాన్ బిజినెస్ ప్లాట్ ఫాం పై జీఎస్టీ సదుపాయం గల ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణి ఎంపిక నిరంతరంగా షాపింగ్ అనుభవాన్ని నిర్ధారించడం వరకు 2023 సంవత్సరం మా కోసం ఎంతో సానుకూలమైన సంవత్సరంగా నిలిచింది. టయర్ 1,2 మరియు ఇంతకంటే దిగువన ఉన్న పట్టణాలలో కొనుగోలు చేయడానికి యొక్క ఆన్ లైన్ పద్ధతులను ఎంచుకోవడం ద్వారా మరిన్ని వ్యాపారాలను చూస్తున్నందున, బీ2బీ రంగం అభివృద్ధికి ప్రోత్సాహాన్నిచ్చే మా ప్రయత్నాలు సరైన దిశలో ఉన్నాయని మేము ఆనందిస్తున్నాము. ఇన్ వాయిస్ బై అమేజాన్ (ఐబీఏ) మరియు పంచౌట్ ప్రారంభించడంతో కొత్త సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఉన్న పెద్ద వ్యాపారాలకు అనుకూలమైన సేకరణ పరిష్కారాలను అందించడానికి మేము ఎదురుచూస్తున్నాము. మేము మిషన్స్ పై దృష్టి కేంద్రీకరిస్తూనే ఉంటాము మరియు మా కస్టమర్స్ మరియు విక్రేత భాగస్వాములు మరింత ఆదా చేస్తూ నిరంతరంగా కొనుగోలు చేయడానికి విక్రయించడానికి సహాయం చేస్తామని అమేజాన్ బిజినెస్ డైరెక్టర్ సుచిత్ సుభాష్ అన్నారు.

## ఎల్జి ఇండియా మకర సంక్రాంతి లక్కీడ్రా విజేత




దేశంలో వినియోగదారు డ్యూరబుల్ మేజర్ ఎల్జి ఎలక్ట్రానిక్స్ లక్కీ డ్రా క్యాంపెయిన్ మకర సక్రాంతి విజేతను ప్రకటించింది. సంక్రాంతి పండుగ పురస్కరించు కుని మెగా కన్స్యూమర్ ఆఫర్ నిర్వహించబడింది. హైదరాబాద్కు చెందిన లక్కీ విన్నర్ మిస్టర్ యర్రగుంట్ల రామకృష్ణ రూ. 269990. విలువైన ఓఎల్ఈడీ టీవీని గెలుచుకున్నారు. విజేత యర్రగుంట్ల రామకృష్ణ మొదట తెలియజేసినప్పుడు తన అదృష్టాన్ని నమ్మలేకపోయారు. ఇటువంటి కార్యక లాపాలను నిర్వహించడంలో విశ్వసనీయంగా మరియు పారదర్శకం గా ఉన్నందుకు ఎల్జి ఎలక్ట్రానిక్స్కు ధన్యవాదాలు మరియు ప్రశంసించారు.ఈ సందర్భంగా శశి కిరణ్ రావు (రీజినల్ బిజినెస్ హెడ్) జీవన్ కొమ్మినేని బ్రాంచ్ మేనేజర్ ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మాట్లాడుతూ, విజేతలకు మా హృదయపూర్వక అభినందనలు మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. మకర సంక్రాంతి లక్కీ డ్రా వినియోగదారుల నుండి అధిక స్పందనను పొందు తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఇలాంటి ప్రచారాలు మా నమ్మకమైన కస్టమర్లతో సన్నిహితంగా ఉండటమే కాకుండా, వారి జీవనశైలిలో వినూత్న సాంకేతికతను పరిచయం చేయడానికి కూడా అనుమతిస్తాయి. గత 26 సంవ త్సరాలుగా బ్రాండ్ పై వినియోగదారులు ఉంచిన నమ్మకంతో మేము వినయ పూర్వకంగా మరియు సంతోషిస్తున్నాము

## ఫిబ్రవరి 22న ఐక్యూ నియో 9 ప్రో లాంచ్




న్యూఢిల్లీ : హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ గత ఏడాది వివిధ మార్కెట్ విభాగాల్లో గణనీయమైన వృద్ధిని విజయాన్ని చవిచూసింది. 2023 లో వినియోగదారులు ఎక్కువగా ఇష్టపడే స్మార్ట్ ఫోన్ ఐక్యూ నియో 7 ప్రో, పనితీరు, డిజైన్ మరియు కెమెరా పరంగా ప్రత్యేకంగా నిలిచింది. ఇది అమెజాన్.ఇన్ విభాగంలో ఉత్తమ మిడ్-రేంజ్ స్మార్ట్ ఫోన్ గా నిలిచింది. సృజనాత్మక మరియు శక్తివంతమైన పనితీరు పరికరాలను అందించడంలో వారి నిబద్ధతను కొనసాగిస్తూ, ఐక్యూ నియో 7 ప్రో యొక్క వారసుడిని ఫిబ్రవరి 22, 2024 న భారతదేశంలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. అన్ని కీలక అంశాలలో ప్రధాన నవీకరణలతో సాటిలేని పనితీరు, వైబ్రెంట్ డిజైన్, ఫ్లాగ్షిప్ స్థాయి కెమెరాలను మేళవించిన ఐక్యూ నియో 9 ప్రో ఈ సెగ్మెంట్లోని స్మార్ట్ ఫోన్ ల కు కొత్త బెంచ్ మార్క్ ఏర్పాటు చేసింది.ఐక్యూ నియో 9 ప్రో అత్యంత విశ్వసనీయమైన మరియు స్థిరమైన ఫ్లాగ్ షిప్ చిప్ సెట్ పై పనిచేస్తుంది. 1.7 మిలియన్ ప్లస్ కంటే ఎక్కువ ఆన్ టు బెంచ్ మార్క్ స్కోర్ ఉన్న ఈ పెర్ఫార్మెన్స్ బీస్ట్ అమెజాన్ - ఐక్యూ ఇ-స్టోర్ లో 8 +256 జిబి మరియు 12 +256 జిబి రెండు వేరియంట్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది.


## హైదరాబాద్‌లో ఔలెర్త్ స్టోర్ ఆరంభం



హైదరాబాద్, - హైదరాబాద్లోని ప్రతిష్ఠాత్మ కమైన బంజారాహిల్స్లో ఔలెర్త్ , తాజా స్టోర్ ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ ప్రారంభం ఔలెర్త్ (ు ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది, సంప్రదాయ విలాసం నుండి డిజైన్, నైపుణ్యం పర్యావరణ అనుకూలత కలిసి ఉండే ప్రపంచానికి మారడాన్ని ఇది సాధ్యం చేయనుంది. పరివర్తన పూర్వక మార్పుకు పర్యాయపదం గా ఉన్న ఔలెర్త్, అమూల్యతలో కొత్త శకానికి దారితీసింది. బుద్ధిహీన వినియోగానికి దూరంగా, మనస్సాక్షిగా రూపొందించిన నగల యొక్క కళాత్మకత మరియు విలువ పట్ల లోతైన ప్రశంసలను ఔలెర్త్ కలిగి వుంది. విలువ యొక్క సాంప్రదాయిక అవగాహనలను బ్రాండ్ సవాలు చేస్తుంది, లగ్జరీని నిర్వచించే మెటీరియల్స్ మరియు ఐడియాలజీలను గురించి ఆలోచనాత్మకంగా వ్యవహరించాలని కోరింది.

## మరోసారి నష్టాల్లో సూచీలు

### సెన్సెక్స్ 359 పాయింట్లు, నిఫ్టీ 101 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు సూచీల నష్టాలకు కారణమయ్యాయి. టెక్ మహీంద్రా నిరాశజనక ఫలితాలు ఇతర ఐటీ షేర్లపైనా ప్రభావం చూపించింది. ఓ దశలో భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో గట్టెక్కాయి.ఉదయం 71,022.10 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 71,060) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 70,319.04 వద్ద కనిష్టాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో కాస్త తేరుకుంది. చివరికి 359.64 పాయింట్ల నష్టంతో 70,700.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 101.35 పాయింట్ల నష్టంతో 21,352.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి విలువ 83.12గా ఉంది. సెన్సెక్స్ లో టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్టెల్, ఏషియన్ పెయింట్స్, హెచ్సీఎల్ టెక్నాలజీ, విప్రో షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్ షేర్లు లాభపడ్డాయి.

బలహీన ఫలితాలు ప్రకటించిన టెక్ మహీంద్రా షేర్లు ఓ దశలో 6 శాతం మేర నష్టపోయాయి. ఇతర ఐటీ స్టాక్స్పై దీని ప్రభావం పడింది.

మరోవైపు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ సంస్థాగత మదుపరుల విక్రయాలు కొనసాగడం సూచీలపై ప్రభావం చూపింది. డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేటితో ముగుస్తున్నా... లాంగ్ వీకెండ్ కారణంగా ట్రేడర్లు పొజిషన్లు తీసుకోవడంలో అచితూచి వ్యవహరించడమూ మరో కారణం. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి.. యూరప్ మార్కెట్లలోనూ మిశ్రమ ట్రెండ్ కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 81.13 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2018 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**మళ్లీ సోమవారమే:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మార్కెట్లు శుక్రవారం (26న) పనిచేయవు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం కారణంగా సోమవారం (22న) కూడా మార్కెట్లు పనిచేయలేదు. దీంతో ఈ వారం ట్రేడింగ్ 3 రోజులకే పరిమితమైంది. సోమవారం మళ్లీ స్టాక్ మార్కెట్లు తెరుచుకోనున్నాయి.

## పబ్లిక్ ఇష్యుతో బవేజా స్టూడియోస్ రూ.97.20 కోట్లు సేకరించే యోచన

ముంబై : చలన చిత్ర నిర్మాణంలో డైనమిక్ క్వాలిటీ, వినూత్న కథన సాధనకు పేరుగాంచిన లెగసీ కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో బవేజా స్టూడియోస్ లిమిటెడ్ తన ఎస్ఎంఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.97.20 కోట్ల వరకు సమీకరించాలని యోచిస్తోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వారి ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్ఫాంలో పబ్లిక్ ఇష్యూను ప్రారంభించడానికి కంపెనీ ఆమోదం పొందింది. పబ్లిక్ ఇష్యూ జనవరి 29న ప్రారంభమై ఫిబ్రవరి 1న ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సేకరించిన మొత్తాన్ని వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు వినియోగించనున్నారు. ఫెడెక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ గా వ్యవహరిస్తోంది.

రూ.10 ముఖ విలువ కలిగిన 54 లక్షల ఈక్విటీ షేర్ల ఐపీఓలో 40 లక్షల ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ, 14 లక్షల ఈక్విటీ షేర్ల విక్రయ ఆఫర్ ఉన్నాయి. పబ్లిక్ ఇష్యూ కోసం ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.170-180 ప్రైస్ బ్యాండ్ (ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.160-170 ప్రీమియంతో కలిపి) నిర్ణయించింది. ఒక్కో షేరుకు రూ.180 అధిక ధరతో పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.97.20 కోట్ల వరకు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. అప్లికేషన్ కోసం కనీస లాట్ సైజ్ 800 షేర్లు, అంటే ఒక్కో అప్లికేషన్ కు రూ.1.44 లక్షలు పెట్టుబడి పెట్టాలి. ఐపీఓ కోసం రిటైల్ ఇన్వెస్టర్, హెచ్ఎన్ఐ కోటాను ఇష్యూలో వరుసగా 35 శాతం, 15 శాతానికి తగ్గకుండా ఉంచగా, క్యూఐబీ కోటాను ఇష్యూలో గరిష్ఠంగా 50 శాతంగా ఉంచారు.

ఈ సందర్భంగా బవేజా స్టూడియోస్కు చెందిన హర్మన్ బవేజా మాటాడుతూ, మా వాటాదారులు, పెట్టుబడిదారులతో ఈ ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభించడానికి మేము ఎంతో ఉద్వేగంగా ఉన్నాము. సృజనాత్మక హద్దులను మరింత ముందుకు తీసుకెళ్లడం, కొత్త ఉత్పత్తి ప్రమాణాలను ఏర్పాటు చేయడంలో మా నిబద్ధతకు ఈ ఐపీఓ నిదర్శనం. సేకరించిన మూలధనం కొత్త పరిధులను అన్వేషించడానికి, ప్రతిభను పెంపొందించడానికి, ప్రపంచ ప్రేక్షకులకు అసాధారణ కంటెంట్ను అందించడం కొనసాగించడానికి మాకు శక్తినిస్తుంది అని చెప్పారు.

## ఆధునిక తల్లుల కోసం డనోన్ ఇండియా ఆప్టాగ్రో ఆరంభం



'సాధ్యమైనంత ఎక్కువ మందికి ఆహారం ద్వారా ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న , డానోన్ ఇండియా, పసిపిల్లల పోషకాహార పరిధిని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతిని సాధిస్తూ ఆప్టాగ్రో ను జాతీయ స్థాయి లో విడుదల చేసింది. 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లల పోషకాహార అవసరాన్ని 37 పోషకాలతో ఆప్టాగ్రో తీరుస్తుంది, ఇది ప్రీబయోటిక్స్ యొక్క ప్రత్యేకమైన సమ్మేళనాన్ని కలిగి ఉంటుంది, ఇది పిల్లల ఎదుగుదల , మెదడు అభివృద్ధి మరియు రోగనిరోధక శక్తిని అందించడానికి అవసర మైన ముఖ్యమైన పోషకాలను బాగా గ్రహించడంలో సహాయపడు తుంది.ఆప్టాగ్రోలో 100% మిల్క్ ప్రొటీన్ మరియు కాల్షియం వున్నాయి. పిల్లలు ఎత్తు పెరగడానికి ఇవి మద్దతు అందిస్తాయి, విటమిన్ ఎ, సి, డి లు రోగనిరోధక ఆరోగ్యానికి మద్దతు అందిస్తే డిహెచ్ఏ , ఐరన్, ఫోలిక్ యాసిడ్ అయోడిన్ మెదడు అభివృద్ధికి తోడ్పడతాయి, అయితే ప్రీబయోటిక్స్ యొక్క ప్రత్యేకమైన మిశ్రమం అవసరమైన పోషకాలను శోషించడానికి మద్దతు ఇస్తుంది. ఈ లో -ఫ్యాట్ , చాక్లెట్/వనిల్లా రుచిగల పానీయం పిల్లలలో ఆరోగ్యకరమైన పెరుగుదల మరియు మొత్తం అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆదర్శవంతమైన ఎంపికగా పనిచేస్తుంది.ఆప్టాగ్రో, ముఖ్యంగా పిల్లల ఎదుగుదల సంవత్సరాలలో, తగినంత పోషకాహారాన్ని అందించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి డానోన్ యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

డానోన్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీరామ్ పద్మనాభన్ మాట్లాడుతూ, డానోన్లో, వీలైనంత ఎక్కువ మందికి ఆహారం ద్వారా ఆరోగ్యాన్ని అందించాలని మేము విశ్వసిస్తున్నాము. పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆరంభ సంవత్సరాల్లో సరైన పునాదిని కలిగి ఉండటం ముఖ్యం. తల్లులందరూ తమ పిల్లలకు ఉత్తమమైన పోషకాహారాన్ని అందించాలని తహతహలాడు తున్నప్పటికీ, పోషకాహారం బాగా గ్రహించడం చాలా ముఖ్యం. ఒక స్వతంత్ర సర్వే ఆధారంగా, 69% మంది తల్లులు తమ పిల్లలు ఆశించిన విధంగా ఎదగడం లేదని భావించారు మరియు 73% మంది పోషకాలను సరిగా గ్రహించ లేక పోవడం వల్ల ఎదుగుదల సరిగా ఉండటం లేదని నమ్ముతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, మేము శాస్త్రీయంగా రూపొందించిన ఆప్టాగ్రోను విడుదల చేస్తున్నాము. ఇది 37 ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది, ఇది ప్రీబయోటిక్స్ యొక్క ప్రత్యేకమైన మిశ్రమాన్ని కలిగి ఉంటుంది, ఇది పోషకాలను గ్రహించడంలో తోడ్పడటం తో పాటుగా పిల్లల పెరుగుదల అవసరాలకు తోడ్పడుతుంది అని అన్నారు.

## శామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్ ఆరంభం




గురుగ్రామ్ - భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్,శామ్సంగ్, తన 'శామ్సంగ్ ఎడ్యుకేషన్ హబ్'ను ప్రారంభించింది, ఇది ఫిజిక్స్ వల్లా సహకారంతో టీవీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఎడ్యుకేషన్ యాప్. ఈ యాప్ 32 అంగుళాల నుండి 98 అంగుళాల స్క్రీన్ పరిమాణంలో ఉన్న అన్ని శామ్సంగ్ టివి లలో అలాగే శామ్సంగ్ స్మార్ట్ మానిటర్స్ లో అందుబాటులో ఉంటుంది. ఎడ్యుకేషన్ హబ్ యాప్ శామ్సంగ్ టీవీలు మరియు స్మార్ట్ మానిటర్లలో 2023 మోడల్ల నుండి 2020 మోడల్ల వరకు క్రమంగా విడుదల చేయబడుతుంది. అదనంగా, ఇది అన్ని 2024 శామ్సంగ్ల టివి మరియు స్మార్ట్ మానిటర్లలో ప్రదర్శించబడుతుంది.ఎడ్యుకేషన్ హబ్ యాప్ సిబిఎస్ఈ బోర్డ్లోని 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు, అలాగే ఐఐటి మరియు నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ప్రత్యక్ష తరగతులు మరియు ఆన్-డిమాండ్ ఎడ్యుకేషన్ కంటెంట్ రెండింటికీ యాక్సెస్ను అనుమతిస్తుంది. ఎడ్-టెక్ ప్లాట్ఫారమ్కు సభ్యత్వం పొందాలనుకునే శామ్సంగ్ టివి లు మరియు శామ్సంగ్ టివి వినియోగదారులను కలిగి ఉన్న ఫిజిక్స్ వల్లా యొక్క ప్రస్తుత విద్యార్థి సబ్స్క్రైబర్ల ద్వారా విద్యాపరమైన కంటెంట్ని యాక్సెస్ చేయవచ్చు.

శామ్సంగ్ వినియోగదారులు తమ టీవీలు లేదా స్మార్ట్ మానిటర్లలో ఏదైనా 'ప్రీమియం లైవ్ కోర్సులను' 2 నెలల వరకు కాంప్లిమెంటరీ వ్యవధిలో చూసే అవకాశం ఉంటుంది. దీనితో పాటు, వారు ఉన్నత విద్యావేత్తల నుండి ప్రీమియం ఉపన్యాసాలను కలిగి ఉన్న 'ఫిజిక్స్ వల్లా ఖజానా కంటెంట్' యొక్క విస్తృతమైన కంటెంట్ లైబ్రరీకి యాక్సెస్ చేయవచ్చు. అదనంగా, శామ్సంగ్ వినియోగదారులు ఏదైనా ఎంచుకున్న 'ప్రీమియం లైవ్ కోర్సుల' కోసం కోర్సు రుసుముపై 20% తగ్గింపు నుండి ప్రయోజనం పొందవచ్చు. ఆఫర్లపై నిర్దిష్ట వివరాల కోసం నిబంధనలు మరియు షరతులను చూడండి.

## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి రెండు కొత్త టర్మ్ ప్లాన్లు

దేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత బీమా సంస్థలలో ఒకటైన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఇటీవలే రెండు నూతన పథకాలను ప్రారంభించింది- 'ఎస్బిఐ లైఫ్ - సరళ్ స్వధన్ సుప్రీం' మరియు 'ఎస్బిఐ లైఫ్ - స్మార్ట్ స్వధన్ సుప్రీం', ఇది కేవలం లైఫ్ కవర్ అందించడమే కాదు. కస్టమర్ యొక్క ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చడానికి, మెచ్యూరిటీ సమయంలో ప్రీమియమ్లు వాపసు అందించటం వల్ల ప్రయోజనం కూడా అందిస్తుంది. ఈ రెండు నూతన ఉత్పత్తులను బీమా మరియు ఆర్థిక భద్రత మధ్య ముఖ్యమైన అనుబంధం పై పెరుగుతున్న అవగాహన అవసరాలను తీర్చడం ద్వారా వినియోగదారులకు తగిన సాధికారత అందించటానికి రూపొందించబడ్డాయి. ఈ ప్లాన్లు పాలసీ టర్మ్లో పాలసీదారు మరణించినప్పుడు ఒక ఏక మొత్తం ప్రయోజనాన్ని అందిస్తాయి మరియు జీవిత బీమా పాలసీ వ్యవధిలో జీవించి ఉన్నట్లయితే చెల్లించిన మొత్తం ప్రీమియంలను కూడా తిరిగి చెల్లిస్తుంది. ఎస్బిఐ లైఫ్ - సరళ్ స్వధన్ సుప్రీం మరియు ఎస్బిఐ లైఫ్ - స్మార్ట్ స్వధన్ సుప్రీమ్ అనేవి వ్యక్తులు తమ ప్రియమైన వారిని జీవిత అనిశ్చితి నుండి రక్షించడానికి మరియు ఏకకాలంలో బలమైన ఆర్థిక భద్రతా వలయాన్ని నిర్మించడానికి సాధికారికంగా రూపొందించబడ్డాయి. ఈ కొత్త ఉత్పత్తులు వినియోగదారుల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీరుస్తాయి, ప్రీమియం చెల్లింపు నిబంధనలు, పాలసీ వ్యవధి, ప్రీమియం చెల్లిం పు ఫ్రీక్వెన్సీ మొదలైనవాటిని ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తాయి. కస్టమర్-సెంట్రిక్ విధానం, సరసమైన ప్రీమియంలు మరియు క్రమబద్ధమైన ప్రక్రియలతో, దేశంలో బీమా అవగాహన మరియు వ్యాప్తిని పెంచే ప్రయత్నాలను లైఫ్ స్థిరంగా కొనసాగిస్తోం ది.ఈ రెండు పథకాలను ప్రారంభించడంపై ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ స్ట్రాటజీ ప్రెసిడెంట్ అభిజిత్ గులానికర్ మాట్లాడుతూ, వినియో గదారులకు తమ ప్రియమైన వారి ఆర్థిక రక్షణను నిర్ధారించడానికి సరసమైన లైఫ్ కవర్ను అందించే బీమా పరిష్కారాలను ఆవిష్కరించడం పట్ల ఎస్బిఐ లైఫ్ గర్వపడుతుంది. బీమా సొల్యూషన్స్ స్థోమత, సరళత మరియు సౌలభ్యం యొక్క సారాంశాన్ని కలిగి ఉంటాయి, బీమా చేయబడిన సంఘటన జరగని పక్షంలో రక్షణ మరియు ప్రీమియం వాపసు యొక్క విలక్షణమైన బీమా అవసరాలను తీరుస్తుంది అని అన్నారు.

## జీ తెలుగులో భగవంత్ కేసరి హంగామా




హైదరాబాద్ : తెలుగు ప్రేక్షకులకు సరికొత్త కాన్సెప్ట్స్ అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ఈ ఆదివారం అందిస్తోంది. అంతేకాదు, తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతో కలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీ వేదికను అందిస్తోంది జీ తెలుగు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్ కేసరి ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మరియు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా సూపర్ జోడి ప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీ తెలుగులో మాత్రమే!

సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈ ఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీని ప్రారంభిస్తోంది. జీ తెలుగులో జనవరి 28న టాలీవుడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న సూపర్ జోడీ ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానుంది. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్ నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్, హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ షోతో మీనా తెలుగు బుల్లితెరపై మొదటిసారి జడ్జిగా అలరించనున్నారు. రఘు మాస్టర్ కొరియోగ్రాఫీ అనుభవం, శ్రీదేవి విజయ్ కుమార్ అందం ఈ షోని మరింత ఆసక్తికరంగా మార్చనున్నాయి. భగవంత్ కేసరి సినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా మీ జీ తెలుగులో ఈ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా జీ తెలుగు బనావో బేటీకో షేర్ కాంటెస్ట్ని నిర్వహించనుంది. ఈ కాంటెస్ట్లో పాల్గొనాలంటే భగవంత్ కేసరి సినిమా చూస్తూ మీ కూతురితో సెల్ఫీ తీసి టీవీలో కనిపించే ఫోన్ నంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదా స్క్రీన్పై కనిపించే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేసి సెల్ఫీని పంపించాలి. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు మినియేచర్ బొమ్మని బహుమతిగా పొందుతారు.

## రెయిన్‌బౌ చిల్డ్రన్స్ మెడికేర్ మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు




హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ పీడియాట్రిక్ మల్టీ-స్పెషాలిటీ మరియు పెరినాటల్ కేర్ హాస్పిటల్ చైన్ రెయిన్బో చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్ , డిసెంబర్ 31, 2023తో ముగిసిన మూడవ త్రైమాసికం మరియు మొదటి తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.సీజనల్ హెడ్విండ్లు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ తన అత్యధిక ఆదాయాన్ని మరియు ఈబిఐడిటిఏని నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ప్రస్తుత త్రైమాసికంలో ఊహించిన దానికంటే తక్కువ వర్షపాతం మరియు తదుపరి సక్రమంగా లేని కాలానుగుణ వైవిధ్యాల ప్రభావం రోగుల అడుగులు మరియు ఆక్యుపెన్సీపై ప్రభావం చూపింది, ఇది పిల్లలు పోస్ట్లో అనుకూలతను కొనసాగించడం వలన అధిక అడుగులు మరియు ఇన్పేషెంట్ అడ్మిషన్లతో గుర్తించబడింది. తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్లోని కొన్ని ప్రాంతాలలో ప్రభావాన్ని చూపిన మైచాంగ్ తుఫాను కారణంగా ఈ త్రైమాసికంలో చెన్నై, విజయవాడ మరియు వైజాగ్లోని ఆసుపత్రులలో ఆపరేషన్లు 10-15 రోజులు ప్రభావితమయ్యాయి.

## టాటా మోటార్స్ ఫ్లీట్ ఎడ్జ్ డిజిటల్ కనెక్ట్


ముంబై : టాటా మోటార్స్, భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ, అధికారికంగా 500,000 వాణిజ్య వాహనాలను ఫ్లీట్ ఎడ్జ్కి కనెక్ట్ చేయడం ద్వారా ఒక మైలురాయిని చేరుకుంది. సమర్థవంతమైన ఫ్లీట్ మేనేజ్మెంట్ కోసం రూపొందించబడిన, ఫ్లీట్ ఎడ్జ్ వాహన సమయాలను మెరుగుపరచడానికి మరియు రహదారి భద్రతను ప్రోత్సహించడానికి తెలివైన సాంకేతికతలను ఉపయోగిస్తుంది. ప్లాట్ఫారమ్ కనెక్ట్ చేయబడిన ప్రతి వాహనం యొక్క స్థితిగతులను, స్థానాన్ని మరియు డ్రైవర్ ప్రవర్తనపై నిజ-సమయ కార్యాచరణ అంతర్దృష్టులను అందిస్తుంది. ఇది యజమానులు మరియు ఫ్లీట్ మేనేజర్లకు సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడానికి అధికారం ఇస్తుంది, చివరికి కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది, లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తుంది మరియు మొత్తం లాభాలను పెంచుతుంది. ఫ్లీట్ ఎడ్జ్ దాని బలమైన విలువ ప్రతిపాదన, డేటా-ఆధారి త మేధస్సు, నిజ-సమయ అంతర్దృష్టులు మరియు వాహన రోగ నిరూపణతో ఈ ప్రయత్నంలో నిజమైన గేమ్ ఛేంజర్గా ఉంది. మా లక్షలాది మంది కస్టమర్లు దీనిని ఉపయోగించడంలో అపారమైన విలువను చూస్తున్నారు మరియు కార్యాచరణ సామర్థ్యాల పెరుగుదల మరియు వారి ట్రక్కుల యాజమాన్యం యొక్క తక్కువ మొత్తం ఖర్చు నుండి ప్రయోజనం పొందుతున్నారు. నిజమైన భాగస్వాములుగా, మేము వారి వ్యాపారాలను మరింత విజయవంతం చేయడానికి మా కస్టమర్లతో కలిసి పని చేస్తున్నాము.

## యమహా మోటర్‌సైకిళ్లకు సరికొత్త రంగుల స్కీమ్



చెన్నై : ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్, 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారాన్ని పురస్కరిం చుకుని, తన మోటార్సైకిల్ లైనప్కి ఒక పెద్ద రిఫష్ను ప్రకటించింది. ఈ అప్డేట్లో ఎఫ్జెడ్ -ఎస్ ఎఫ్ఐ వెర్ 4.0 డిఎల్ఎక్స్ , ఎఫ్జెడ్ -ఎస్ ఎఫ్ఐ వెర్ 3.0, ఎఫ్జెడ్ ఎఫ్ఐ 4.0 డిఎల్ఎక్స్ 3.0 మరియు ఎఫ్జెడ్ - ఎక్స్ ప్రముఖ ఆర్15 వి4 మరియు ఎఫ్జెడ్ సిరీస్ మోడల్ శ్రేణికి తాజా రంగు ఎంపికలు మరియు సౌందర్య మెరుగుదలలు ఉన్నాయి. కొత్త రంగు ఎంపికలు ప్రతి కస్టమర్ యొక్క జీవనశైలికి సరిపోయేలా రూపొందించబడ్డాయి, వారికి వ్యక్తిగతీకరించిన ప్రయాణాన్ని అందిస్తాయి మరియు చివరకు 'ది కాల్ ఆఫ్ ది బ్లూ'ని స్వీకరించడానికి ఔత్సాహికులను ఆకర్షిస్తాయి. , యమహా మోటార్ ఇండియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, ఈషిన్ చిహానా మాట్లాడుతూ 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారానికి అనుగుణంగా యమహా తన రిఫష్ చేసిన 2024 మోటార్సైకిల్ శ్రేణిని ఆవిష్కరించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. రైడర్లను మరియు చూపరులను ఒకే విధంగా ఆకర్షించే లక్ష్యంతో శక్తివంతమైన కొత్త రంగు ఎంపికలు మరియు ఆకర్షణీయమైన గ్రాఫిక్లను పరిచయం చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. బోల్డ్ మరియు రిఫష్ షేడ్స్ను కలిగి ఉన్న జాగ్రత్తగా క్యూరేటెడ్ చేసిన ప్యాలెట్, బైక్లకు గ్లామర్ను జోడించడమే కాకుండా వినియోగదారుల ఆనందాన్ని పెంచుతుందని, భారతదేశంలోని యమహా ఔత్సాహికులకు దృశ్యపరంగా అద్భుతమైన మరియు సంతోషకరమైన అనుభవాలను అందిస్తుంది. అని అన్నారు.

## టాటా మోటార్స్ ఎఎంటి సిఎన్జి కార్ల బుకింగ్ ఆరంభం



ముంబై : భారతదేశవు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు అయిన టాటా మోటార్స్ తన సిఎన్జి కార్లలో ఏఎంటిని ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో సిఎన్జి విభాగంలో విప్లవాత్మక మార్పులు చేసింది-ఇది పరిశ్రమలో మొదటిది. కంపెనీ ఈరోజు టియాగో మరియు టిగోర్ ఐసిఎన్జి ఏఎంటి బుకింగ్లను ప్రారంభించింది. సిఎన్జి కార్లలో చాలా అవసరమైన బూట్ స్పేస్ను ఖాళీ చేయడానికి ట్విన్ సిలిండర్ సిఎన్జి టెక్నాలజీని పొందుపరచడం ద్వారా,సిఎన్జి వాహనాల్లో ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ను ప్రవేశపెట్టడం ద్వారా టాటా మోటార్స్ కొత్త ట్రెండ్ను ప్రారంభించింది.

ఈ సిఎన్జి కార్లు సుపీరియర్ ఎకానమీ, ఆటోమేటిక్ సౌలభ్యం, నిరూపితమైన ఆర్కిటెక్చర్ మరియు టాప్ ఆఫ్ లైన్ కంఫర్ట్ మరియు కన్వీనియెన్స్ ఫీచర్లపై నిర్మించబడిన భద్రత యొక్క హామీని అందిస్తాయి కాబట్టి ఇది వినియోగదారులకు గొప్ప ఆఫర్. కస్టమర్లు ఇప్పుడు తమ సమీప టాటా మోటార్స్ అధీకృత డీలర్షిప్ను సందర్శించడం ద్వారా లేదా రూ 21,000కి ఆన్లైన్లో ఈరోజు నుండి తమకు నచ్చిన కారును బుక్ చేసుకోవచ్చు.

## భారత్‌తో పెట్టుకోవద్దు : వివాదాలు మనకే ప్రమాదం



మాలె: చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్తో కయ్యానికి తెరతీసిన మాల్దీవుల () అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుకు దేశీయంగానూ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ వివాదం మాల్దీవుల అభివృద్ధికే చేటు చేస్తుందంటూ అక్కడి ప్రతిపక్షాలు ఆయన్ను హెచ్చరించాయి. చైనాకు చెందిన పరిశోధక నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించిన తరుణంలో ప్రతిపక్షాల నుంచి హెచ్చరిక రావడం గమనార్హం.మాల్దీవుల అభివృద్ధిలో సుదీర్ఘ భాగస్వామ్యం ఉన్న మిత్రులను దూరం చేసుకోవడం దేశానికే హానికరం అంటూ మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ , ది డెమొక్రాట్స్ అక్కడి ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. భారత్ను దీర్ఘకాల మిత్రుడిగా అభివర్ణిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాయి. ఎప్పటి నుంచో అనుసరిస్తున్నట్లుగా అన్ని అభివృద్ధి భాగస్వామ్య పక్షాలతో మాల్దీవులు () కలిసి పనిచేయాలంటూ మారుతున్న విదేశాంగ విధాన వైఖరిని ఎత్తిచూపాయి. హిందూ మహా సముద్రంలో శాంతి, సుస్థిరత మాల్దీవుల భద్రతకు చాలా కీలకమని గుర్తుచేశాయి. ఎండీపీ ఛైర్మన్ ఫయాజ్ ఇస్మాయిల్, పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ అహ్మద్ సలీమ్, డెమొక్రాట్స్ అధిపతి హసన్ లతీఫ్, పార్లమెంటరీ గ్రూప్ నేత అలీ అజీమ్ ఇటీవల నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మార్చి 15కల్లా తమ భూభాగం నుంచి భారత దళాలు వైదొలగాలని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు ఇటీవల తుది గడువు విధించటంతో వివాదం మొదలైంది. భారత సేన వెనక్కి తిరిగి వస్తే.. ఆ స్థానంలో చైనా దళాలు ప్రవేశించే అవకాశం ఉంది. లక్షద్వీప్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై మాల్దీవుల మంత్రులు ముగ్గురు ఇటీవల విమర్శలు చేయడంతో వివాదం ముదిరింది.

# మీ కలలు నెరవేర్చడమే నా లక్ష్యం..



దిల్లీ: భారత దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఓటర్లేనని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని అంధకారం

**● ఇందుకు తను గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రధాని హామీ ● దేశాన్ని అంధకారం నుంచి బయటకు తీసుకొచ్చాం ● డిజిటల్ ఇండియా, స్టార్టప్ నినాదంతో అనేక అవకాశాలు ● ఓటు హక్కుతో మీరంతా కుటుంబ పార్టీలను ఓడించాలి ● యువ ఓటర్లతో ప్రధాని మోడీ సమావేశం**

నుంచి బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో యువ ఓటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధాని వర్చువల్గా ప్రసంగించారు. రాబోయే 25 ఏళ్లలో దేశాన్ని అభివృద్ధి చేసే బాధ్యత యువతపై ఉందన్నారు.కుటుంబ పాలన, బంధుప్రీతి ప్రాధాన్యంగా కొన్ని పార్టీలు రాజకీయాల్లో యువత ఎదుగుదలను అడ్డుకున్నాయి. ఓటు హక్కుతో మీరంతా కుటుంబ పార్టీలను ఓడించాలి. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత అవకాశాల గురించి యువత చర్చించుకుంటోంది. పదేళ్లకు ముందు వారి భవిష్యత్తును అప్పటి ప్రభుత్వాలు అంధకారంలోకి నెట్టేశాయి. డిజిటల్ ఇండియా, స్టార్టప్ నినాదంతో మేం అవకాశాలు కల్పించాం. మీ కలలను నెరవేర్చటమే నా లక్ష్యం. ఇందుకు మోదీ గ్యారెంటీ అని ప్రధాని వెల్లడించారు. కేంద్రంలో పదేళ్లుగా స్థిరమైన ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే ఆర్టికల్ 370, జీఎస్టీ అమలు, మహిళా బిల్లు, త్రిపుల్ తలాక్ వంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. నమో యాప్లో యువత తమ అభిప్రాయాలను పంచుకోవాలని ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విధంగా సలహాలను అందించిన వారిలో కొందరిని మోదీ భవిష్యత్లో కలవనున్నట్లు చెప్పారు. నమో యాప్లో తమ అభిప్రాయాలను తెలియజేయాలని మోదీ విజ్ఞప్తి చేశారు. యువత తమ వినూత్న ఆలోచనలను నరేంద్రమోడీ.ఇన్ వెబ్సైట్లో కూడా షేర్ చేయవచ్చని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశంలోని యువత తప్పనిసరిగా ఓటు వేయడానికి ఉత్సాహంగా ఉండాలని ప్రధాని మోదీ కోరారు.

# పతనం అంచున మహాకూటమి సర్కార్



**● జేడీయూ, ఆర్జేడీ మధ్య విభేదాలు తారాస్థాయికి ● బీహార్ అసెంబ్లీని రద్దు చేసే యోచనలో సీఎం నితీష్ ● నితీష్ కుమార్ తీరుపై లాలూ కుమార్తె రోహిణి ఫైర్ ● నితీష్ కుమార్ పచ్చి అవకాశవాది అంటూ ట్వీట్లు ● 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో నితీష్ దూరం**

పాట్నా: బీహార్ అసెంబ్లీని రద్దు చేసే యోచనలో సీఎం నితీష్ కుమార్ ఉన్నారని సమాచారం. లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రంలో నితీష్ కుమార్ తీరుపై లాలూ కుమార్తె రోహిణి ఫైర్ అయ్యారు. నితీష్ కుమార్ పచ్చి అవకాశవాది అంటూ ట్వీట్ చేశారు. దీంతో మాహా కూటమిలో ఉన్న జేడీయూ, ఆర్జేడీ మధ్య విభేదాలు బయటకొచ్చాయి.

బిహార్ రాజకీయ క్షేత్రంలో కీలక మలుపులు చోటుచేసుకోబోతున్నాయి. బిహార్ సీఎం నితీష్ కుమార్ మరోసారి బీజేపీతో కలిసిపోనున్నారని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మహాకూటమి(మహాగత్బంధన్) నుంచి వైదొలగనున్నారని విశ్వసనీయ వర్గాలు తెలువుతున్నాయి. లోక్సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఇండియా కూటమికి అతిపెద్ద షాక్ తగలనుంది.

నితీష్ కుమార్ 2013 నుంచి ఎన్డీయే, మహాఘట్బంధన్ మధ్య ఊగిసలాడుతున్నారు. నిత్యం పొత్తులతో జిమ్మిక్కులు చేస్తూ సీఎం



పదవిని చేజిక్కించుకుంటూ వచ్చారు. మహాకూటమి నుంచి వైదొలిగి ఎన్డీయేలో చేరిన రెండేళ్లకే చివరిసారిగా 2022లో ఆయన మళ్లీ మహాకూటమిని ఏర్పరిచారు.

**అనుమానాలకు ఆజ్యం..**

దివంగత సీఎం కర్పూరీ రాకూర్కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత రత్న ప్రకటించడాన్ని నితీష్ ప్రభుత్వం స్వాగతించింది. అంతేకాకుండా వంశపారంపర్య రాజకీయాలను ఎత్తిచూపుతూ ఆర్జేడీ టార్గెట్గా నితీష్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్పూరీ ఠాకూర్ చూపిన మార్గంలోనే తమ పార్టీ పయనిస్తోందని నితీష్ పేర్కొన్నారు. కొన్ని పార్టీలు తమ వారసులకు రాజకీయ భవిష్యత్ కోసం పోరాడుతారని విమర్శించారు. నితీష్ వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత లాలూ కుమార్ కుమార్తె రోహిణీ ఘాటుగా స్పందించారు. కొందరు తమ సొంత లోపాలను చూసుకోలేరు.. ఇతరులపై బురద జల్లుతారు అంటూ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఈ పరిణామాలు బీజేపీ వైపు నితీష్ కుమార్ అడుగులు పడుతున్నాయనడానికి అనుమానాలను పెంచుతున్నాయి.

**జోడో యాత్రలో జాయిన్ కారు..**

అటు.. జనవరి 30న బిహార్లో ప్రవేశించే కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో నితీష్ కుమార్ హాజరుకాబోరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు షకీల్ అహ్మద్ ఖాన్ ద్వారా నిన్న సాయంత్రం ఆహ్వానం అందిందని.. అయితే లోక్సభ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల చర్చల్లో జాప్యం జరగడంతో నితీష్ కుమార్ కలత చెందారని వెల్లడించాయి.

# న్యాయ యాత్ర రూట్ ఛేంజ్..



**● దీదీ వ్యాఖ్యలే కారణమంటున్న రాజకీయ వర్గాలు ● త్వరత్వరగా యాత్ర ముగించి బిహార్లోకి వెళ్లేలా మార్పులు**

కోల్కతా: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న భారత్ జోడో న్యాయయాత్ర గురువారం అస్సాం నుంచి పశ్చిమబెంగాల్లోకి ప్రవేశించింది. అయితే, చివరి నిమిషంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ముందుగా ప్రతిపాదించినట్లు కాకుండా ఉత్తరాది జిల్లాల మీదుగా యాత్రను త్వరగా ముగించి బిహార్ రాష్ట్రంలోకి వెళ్లేలా మార్గాన్ని మార్చారు. వారం రోజుల్లోగా న్యాయయాత్ర మళ్లీ బెంగాల్లోకి ప్రవేశిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు అంచనా వేస్తున్నాయి. పార్టీకి మంచి పట్టున్న మాల్దా, ముర్షిదాబాద్ నియోజకవర్గాల్లో తరువాత యాత్ర కొనసాగుతుందని సమాచారం. సీపీఐ(ఎం)తో పాటు ఇండియా కూటమిలోను భాగస్వాములుగా ఉన్న ఇతర పార్టీల నేతలు ఈ యాత్రలో పాల్గొన్నారు. కానీ, తృణమూల్ నాయకులు మాత్రం ఎక్కడా కనిపించలేదు.

రానున్న లోక్సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్లో తృణమూల్ ఒంటరిగానే పోటీ చేస్తుందని బుధవారం ఆ పార్టీ అధ్యక్షురాలు, సీఎం మమతా బెనర్జీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే న్యాయయాత్ర మార్గంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. సీట్ల సర్దుబాటుపై తాను ఒక ప్రతిపాదన చేశానని, కాంగ్రెస్ దానిని తోసిపుచ్చిందని, దీంతో సొంతంగానే పోటీకి దిగాలని నిర్ణయించుకున్నామని మమత మీడియాకు వెల్లడించారు. సీట్లపై రెండు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయన్న వార్తల్ని తోసివుచ్చారు. ఈ అంశంపై కాంగ్రెస్లో ఏ ఒక్కరితోనూ తాను మాట్లాడలేదని స్పష్టంచేశారు. ఇకపై రాష్ట్రంలో ఆ పార్టీతో ఎలాంటి సంబంధం ఉండబోదన్నారు. జాతీయస్థాయిలో సంబంధాల పైనా వునరాలోచిస్తానని తెలిపారు.

విపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి భాజపాను ఎదుర్కోవాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ను దీదీ వ్యాఖ్యలు తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేశాయి. ఆమ్ఆద్మీ కూడా పంజాబ్లో మొత్తం 13 లోక్సభ స్థానాల్లో బరిలోకి దిగుతుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్మాన్ వెల్లడించారు. పంజాబ్ సహా హరియాణా, దిల్లీ, గోవా, గుజరాత్లలో సీట్ల సర్దుబాటుపై చర్చల్లో ప్రతిష్టంభన వేళ ఆయన ఈ ప్రకటన చేశారు. మరోవైపు సమాజ్వాదీ పార్టీతోనూ కాంగ్రెస్కు సరిగా పొసగడం లేదు. మహారాష్ట్రలో సీట్ల సర్దుబాటుపై ఆ రెండు పార్టీల మధ్య నెలకొన్న అనిశ్చితి ఇంకా తొలగిపోలేదు.

# 160 కి.మీ. వేగంలోనూ కవచ్ పనితీరు భేష్!

**● స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన రైలు రక్షణ వ్యవస్థ ● మెరుగైన ఫలితాలను ఇస్తున్నట్లు తెలిపిన రైల్వే అధికారులు**

దిల్లీ: రైలు ప్రమాదాల నివారణకు అభివృద్ధి చేసిన కవచ్ వ్యవస్థ వేగంగా ప్రయాణించే సమయంలోనూ మెరుగైన ఫలితాలను ఇచ్చినట్లు ఉత్తర మధ్య రైల్వే తెలిపింది. గత వారం హరియాణాలోని పల్వాల్ నుంచి ఉత్తర్రపదేశ్లోని మథుర స్టేషన్ల మధ్య నడిచే సెమీ-హైస్పీడ్ రైలులో ఈ వ్యవస్థను ఏర్పాటుచేసి పరీక్షించినట్లు ఆగ్రా రైల్వే డివిజన్ ప్రతినిధి ప్రశస్తి శ్రీవాస్తవ తెలిపారు. గంటకు 160 కి.మీ. వేగం వద్ద ఇది సమర్థంగా పనిచేసిందని ఒక ప్రకటనలో వెల్లడించారు.

కవచ్ వ్యవస్థను పరీక్షించేందుకు రెడ్ సిగ్నల్ పడినప్పుడు బ్రేకులు వేయొద్దని లోకో పైలట్కు సూచించాం. 160 కి.మీ. వేగంతో వస్తున్నా.. సిగ్నల్ పడగానే 30 మీటర్ల ముందే కవచ్ ఆటోమేటిగ్గా బ్రేకులు వేసి రైలును ఆపింది. ఇందులో ఉపయోగించిన ప్యాసింజర్ కోచ్లు శతాబ్ది, గతిమాన్ ఎక్స్ప్రెస్లో వాడతారు. త్వరలో ప్రయాణికులతో కూడిన రైలులో ఈ వ్యవస్థను పరీక్షిస్తాం అని ప్రశస్తి తెలిపారు.

దిల్లీ-ఆగ్రాల మధ్య ఉన్న 125 కి.మీ. నెట్వర్కును అధికారులు మూడు భాగాలుగా విభజించారు. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే నెట్వర్క్లో గరిష్ఠ వేగం 130 కి.మీ.లు కాగా.. దిల్లీ-ఆగ్రాల మధ్య మాత్రం 160 కి.మీ. గతేడాది డిసెంబరులో కవచ్ను ఈ మార్గంలో 140 కి.మీ. వేగం వద్ద పరీక్షించారు. వందే భారత్ వంటి సెమీ-హైస్పీడ్ రైళ్ల నెట్వర్కు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో ఇలాంటి వ్యవస్థలు ప్రమాదాల నియంత్రణలో కీలకమవుతాయని అధికారులు తెలిపారు.

**కవచ్ ఎలా పనిచేస్తుందంటే?**

కవచ్ వ్యవస్థను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ రూపొందించింది. రెడ్ సిగ్నల్ను పట్టించుకోకుండా లోకో పైలట్ రైలును ముందుకుతీసుకెళ్లడం, పట్టాలు సరిగా లేనప్పుడు,



ఎదురెదురుగా రైళ్లు వస్తున్నప్పుడు, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినా గుర్తించి ఇది ఆవుతుంది. వంతెనలు, మలువులు ఉన్నచోట పరిమితికి మించిన వేగంతో రైలును నడువుతుంటే స్పందించి నిర్దేశిత వేగానికి తగ్గిస్తుందని ఆర్డీఎస్వో అధికారులు తెలిపారు.

## టీఎస్పీఎస్సీ చైర్మన్గా మాజీ డీజీపీ..
# గవర్నర్ ఆమోదం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించారు. దీంతో ఆయన టీఎస్పీఎస్సీ కొత్త చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. అంతకు ముందు ఈ పదవిలో జనార్దన్ రెడ్డి ఉన్నారు. పలు కారణాలతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు సభ్యులూ రాజీనామా చేశారు. వీటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అర్హత గల వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వీటిని పరిశీలించిన ప్రభుత్వం.. మహేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది.

# 1132 మందికి పోలీసు పతకాలు..

**● తెలంగాణకు 20, ఏపీకి 9 ● గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ పోలీసు పతకాలు**

డిల్లీ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాల ను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1132 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలు అందజేయనుంది. ఈ మేరకు గురువారం అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 753 మందికి పోలీస్ విశిష్ఠ సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది. గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 277 మందిలో అత్యధికంగా జమ్మూకశ్మీర్ నుంచి 72 మంది పోలీసులు, ఛత్తీస్గఢ్ నుంచి 26, ఝార్ఖండ్ నుంచి 23, మహారాష్ట్ర నుంచి 18 మంది ఉన్నారు. సీఆర్పీఎఫ్నుంచి 65, సశస్త్ర సీమాబల్ నుంచి 21 మంది ఈ పతకాలు అందుకోనున్నారు. లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 119 మంది, జమ్మూకశ్మీర్లో పనిచేస్తున్న 133 మందికి ఈ మెడల్స్ దక్కాయి.

**తెలుగు రాష్ట్రాల వారికి ఇలా.. :** ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 20, ఆంధ్రప్రదేశ్ నుంచి 9 మందికి పతకాలు దక్కాయి. ఏపీలో 9 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి ఆరుగురు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరు రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 12 మంది పోలీసు విశిష్ఠ సేవా పతకాలు అందుకోనున్నారు. తెలంగాణ అదనపు డీజీపీలు సౌమ్యా మిశ్రా, దేవేంద్ర సింగ్ చౌహాన్కు రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు దక్కాయి.స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ ఏటా రెండు సార్లు ఈ పోలీసు పతకాలను ప్రకటిస్తుంది.

# రాహుల్ గాంధీపై కేసు.. సీఐడీకి బదిలీ

**అస్సాంలో ఉద్రిక్తతల నేపథ్యంలో రాహుల్పై కేసు నమోదు**



గువాహటి: కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అస్సాంలో నిర్వహించిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. దీంతో రాహుల్ సహా ఇతర నేతలపై రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా దీన్ని సీఐడీ కి బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో సమగ్రమైన దర్యాప్తు కోసం కేసును సీఐడీకి అప్పగిస్తున్నట్లు రాష్ట్ర డీజీ వెల్లడించారు. ఇటీవల రాహుల్ యాత్ర గువాహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో ఈ యాత్ర చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందుకు బదులుగా బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. ఈ క్రమంలోనే యాత్ర నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు బారికేడ్లను అడ్డుపెట్టారు. అయితే, కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు, పార్టీ నాయకుల మధ్య తోవులాట జరిగింది. సమూహాన్ని రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. యాత్ర పేరుతో అస్సాంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడమే కాంగ్రెస్ ఉద్దేశమని.. లోక్సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీని అరెస్టు చేస్తామని సీఎం పేర్కొన్నారు.

# మళ్లీ రెచ్చగొట్టిన కెనడా..

**● ఎన్నికల్లో విదేశీ జోక్యంపై దర్యాప్తులో భారత్ పేరు ● కెనడా ప్రభుత్వం తీసుకున్న మరో నిర్ణయం ● ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెంచే అవకాశం**



ఒట్టావా: భారత్ విషయంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారుతున్నాయి. నిజ్జర్ హత్య విషయంలో ఇప్పటికే దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న వేళ.. తాజాగా ట్రూడో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోస్తోంది. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్ పేరును కెనడా చేర్చడమే ఇందుకు కారణం.తమ దేశంలో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు చైనా() యత్నించిందంటూ వెలువడిన కథనాల నేపథ్యంలో వాటిపై విచారణ నిమిత్తం ట్రూడో ప్రభుత్వం గత సెప్టెంబర్లో ఒక స్వతంత్ర కమిషన్ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు భారత్ పేరును ఆ దర్యాప్తులో చేర్చారు. ఈ క్రమంలో 2019, 2021 ఎన్నికల్లో న్యూదిల్లీ జోక్యం ఆరోపణలపై సమాచారం ఇవ్వాలంటూ ఆ కమిషన్ తమ ప్రభుత్వాన్ని అడిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలిస్తామని, అలాగే ప్రతిపాదనలు చేస్తామని కమిషన్ తెలిపింది. చైనా, భారత్తో పాటు రష్యా వంటి దేశాలపైనా కెనడా ఈ ఆరోపణలు చేసింది. కానీ, వీటిని ఆయా దేశాలు ఖండించాయి. ఈ కమిషన్ మే 3వ తేదీ నాటికి మధ్యంతర నివేదికను సమర్పించనుంది. ఈ ఏడాది చివరికల్లా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వనుంది. ఇదిలా ఉంటే.. గతేడాది జూన్లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. వాటిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని న్యూదిల్లీ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది.

# నేడు బీఆర్ఎస్ పార్లమెంటరీ సమావేశం

**● సమావేశానికి అధ్యక్షత వహించనున్న కేసీఆర్ ● గాయం తరువాత తొలి సమావేశంలో పాల్గొంటున్న గులాబీ బాస్**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః నేడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఈ భేటీ జరగనుంది. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి లోక్సభ, రాజ్యసభ ఎంపీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు హాజరు కానున్నారు.

# దావోస్ సాక్షిగా రేవంత్ రెడ్డి అబద్ధాలు

**● రైతు భరోసా ప్రారంభించామన్న సీఎం ● ప్రపంచ వేదికపై అబద్ధాలు చెప్పడంపై కేటీఆర్ ఆగ్రహం ● రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి : రాష్ట్రంలో రైతు భరోసా ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అబద్దాలు చెప్పినందుకు సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ దావోస్ వెళ్లి ప్రపంచ వేదిక పైన పచ్చి అబద్దాలు చెప్పారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతామని మంత్రులు అంటున్నారు. లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది ఢిల్లీ పర్యటనలు మాత్రమే. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుంది. సీఎంకు కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. ప్రభుత్వాన్ని రాజకీయ వునరావాస కేంద్రంగా మార్చారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేలా వెంటపడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎంపీ స్థానాల వారిగా నిర్వహించిన సమావేశాలు విజయవంతం అయ్యాయని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశాల్లో కార్యకర్తలు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. త్వరలో 30 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తాం. స్వల్ప ఓట్ల తేడాతో 14 అసెంబ్లీ స్థానాలను కోల్పోయాం. కాంగ్రెస్ ప్రభుత్వంపై స్వల్ప కాలంలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ చెప్పిన మాటలను ప్రతిపక్షంగా గుర్తు చేస్తున్నాం. కేసీఆర్పై కుట్ర పన్నేందుకు 2 జాతీయ పార్టీలు ఏకమయ్యాయి. అందులో భాగంగానే ఆదానీతో రేవంత్ రెడ్డి జత కట్టారు. ఆదానీ సంస్థలతో ఇప్పుడు ఎలా ఒప్పందాలు చేసుకున్నారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. దుబాయ్ జైల్లో మగ్గుతున్న నలుగురు సిరిసిల్ల వాసులు త్వరలో విడుదలవుతారని కేటీఆర్ తెలిపారు. 2009 నుంచి వారి విడుదల కోసం ప్రయత్నిస్తున్నాను. 17 ఏండ్ల తర్వాత నలుగురు సిరిసిల్ల వాసులు రాష్ట్రానికి వస్తున్నారని చెప్పారు.



## ఆ నలుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించండి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇచ్చామని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పీకర్‌ను కోరారు. వైసీపీ లో చేరిన టీడీపీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం, వాసుపల్లి గణేష్, మద్దాలి గిరిని అనర్హులుగా ప్రకటించాలని ఇప్పటికే పార్టీ విప్ డోలా బాల వీరాంజనేయ స్వామి పిటిషన్ వేశారు. డోలా ఇచ్చిన అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్ టీడీపీ అధినేత అభిప్రాయం కోరారు. ఈ మేరకు తన అభిప్రాయాన్ని చంద్రబాబు స్పీకర్‌కు తెలియజేశారు.

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీలు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సుధీర్ఘ పోరాటాల తర్వాత ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్ల చర్చలల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సమ్మెను విరమించిన అంగన్వాడీ టీచర్లు శుక్రవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి అంగన్వాడీ టీచర్లు వై ఎస్ ఆర్ టీ యూ సీ రాష్ట్ర అధ్యక్షులు డా. పూనూరు గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో సజ్జల రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.

# మారుమూల గిరిజన ప్రాంతాలకు టెలికాం సేవలు

- గిరిజన ప్రాంతాల్లో 300 సెల్‌టవర్స్‌ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి
- 300 సెల్‌టవర్లను ప్రారంభించిన సీఎం
- ఎయిర్‌టెల్ ఆధ్వర్యంలో 136 , జియో ఆధ్వర్యంలో 164 టవర్లు ఏర్పాటు
- ఈ టవర్ల ఏర్పాటు ద్వారా 944 ఆవాసాలకు, 2 లక్షల మంది ప్రజలకు ఉపయోగం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మారుమూల గిరిజన ప్రాంతాలకు టెలికాం సేవలు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం గిరిజన ప్రాంతాల్లో 300 సెల్టవర్స్ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్గా సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జూన్లో 100 టవర్లు ఇదేమాదిరిగా ప్రారంభించుకున్నాం. ఈరోజు మరో 300 టవర్లు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఎక్కడైతే పూర్తిగా కనెక్టివిటీ లేని పరిస్థితి ఉందో, ఫోన్లలో మాట్లాడడానికి కూడా అనుకూలించని పరిస్థితులు ఉన్న గ్రామాల్లో ప్రారంభించుకుంటున్నాం. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లాలి. పారదర్శకంగా ఆ సంక్షేమపథకాలన్ని ప్రతి ఇంటికి అందాలన్న తపన, తాపత్రయంతో అడుగులు వేగంగా వేస్తున్నాం. అందులో భాగంగా ఇవాళ 400 టవర్లను దాదావుగా రూ.400 కోట్ల పెట్టుబడితో నిర్మించుకున్నాం. ఈ రోజు ప్రారంభిస్తున్న ఈ 300 టవర్లతో, 2లక్షల మంది జనాభాకు ప్రయోజనం కలిగనుంది. 944 గ్రామాలు వీటి ద్వారా కనెక్ట్ అవుతున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన 100 టవర్లతో 42వేల జనాభాకు ప్రయోజనం కలిగింది. చేరుకోవాల్సిన మార్గం ఇంకా ఉంది. దాదావుగా ఇంకా మనం మరో 2,400 టవర్లను రానున్న నెలల్లో వేగంగా తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతుంది. దాదావు 2900 టవర్లను ఏర్పాటు చేయడం ద్వారా... కనెక్టివిటీలేని 5,459 ఆవాసాలను కనెక్టివిటీలోకి తీసుకొచ్చే బృహత్తర ప్రణాళిక ఇది. సుమారు రూ.3119 కోట్లతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించాం. దీన్ని సఫలీకృతం చేసేందుకు కేంద్రంతో మాట్లాడి ఇందులో భాగస్వామ్యం చేసేందుకు ఒప్పించాం. టవర్ల నిర్మాణం దిశగా అడుగులు వేగంగా వేయగలిగాం. టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూములను 2,900 లొకేషన్లలో ఇప్పటికే ఇచ్చాం. ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చాం. టవర్ల ఏర్పాటు కోసం పవర్ కనెక్షన్కు అనుమతులు కూడా ఇచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేయాల్సినవన్నీ కూడా రెట్టించిన వేగంతో చేశాం. 2,900 టవర్ల నిర్మాణ కార్యక్రమం ఇప్పటికే మొదలైంది. ఈ దఫా 300, గతంలో 100 మొత్తం 400 టవర్లు ఏర్పాటు పూర్తయింది. ఇక మిగిలిన టవర్ల నిర్మాణానికి అడుగుల వేగంగా పడుతున్నాయి. దేవుడు ఆశీర్వదిస్తే ఇదే మాదిరిగా ప్రతి 3 నెలలకొకసారి 400 నుంచి 500 టవర్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తూ... మరో ఏడాది కాలంలో అన్ని టవర్ల నిర్మాణం దేవుడిదయతో పూర్తి చేస్తాం. ఈ టవర్లు రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ లేని ఆవాసాలను సమాజంతో కనెక్ట్ చేసే కార్యక్రమం జరుగుతుంది. టీవీలు, ఫోన్లు పనిచేస్తాయి. మనం ఇచ్చే పథకాలు అన్నింటికీ వెంటనే ఆన్లైన్లో నమోదు చేసే కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. మనం బటన్ నొక్కిన వెంటనే వాళ్లకు డబ్బులు ట్రాన్స్ఫర్ అయ్యే కార్యక్రమం కూడా అంతేవేగంగా జరుగుతుంది.

వాళ్లు కూడా చూసుకునే అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా వేగవంతంగా, ఎఫెక్టివ్గా, పారదర్శకంగా జరగడం కోసం ఈ కనెక్టివిటీ చాలా అవసరంగా భావించి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది. గ్రామ సచివాలయాలు, ఆర్బీకే వ్యవస్థలు, విలేజ్ క్లినిక్లు, నాడు నేడుతో బాగుపడుతున్న ఇంగ్లిష మీడియం స్కూళ్లు ఇవన్నీ గ్రామాన్ని, గ్రామ రూపురేఖలను మార్చే దిశగా పడుతున్న అడుగులు. అందులో భాగంగానే ఈ కనెక్టివిటీ అన్నది కూడా ఆ అడుగుల్లో ఒక ఉపయోగకరమైన అంశం అవుతుంది. ఈ కార్యక్రమం వల్ల మంచి జరగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్ విషెష్ అని సీఎం తన ప్రసంగం ముగించారు.

# వెల్ డన్ ఢిల్లీ.. కీప్ ఇట్ అప్

- గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి పురస్కారం అందుకున్న కలెక్టర్ డిల్లీరావు
- సమష్టి కృషి, బృంద స్ఫూర్తి ఫలితమే ఈ అవార్డు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు




ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని ప్రజలకు చాటిచెప్పి అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో చేర్పించడంలో అందించిన సేవలు అనిర్వచనీయమని.. ఇదేవిధంగా ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో కృషిత కృత్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును అభినందిస్తూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పురస్కారాన్ని అందజేశారు. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వచ్ఛమైన, ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పనలో, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల్లో విశిష్ట సేవలందించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు ఎన్నికల ప్రక్రియ కీలకమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం కావాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకర, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్వోలు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలను సమన్వయం చేసుకుంటూ, నిరంతర మార్గనిర్దేశనంతో పారదర్శకమైన ఓటర్ల జాబితాకు రూపకల్పన చేయడంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు చూపిన చొరవ అభినందనీయమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో కృషితక్రుత్యులు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లా అధికారులు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలకు అప్పగించిన బాధ్యతలను సమష్టి కృషితో సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పురస్కారం లభించిందన్నారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పురస్కారం లభించినట్లుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటు నమోదుపై ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం, 18–19 ఏళ్ల యువత అత్యధికంగా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషిచేయడం, ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ ప్రక్రియను రాష్ట్రంలోనే మొదట పూర్తిచేయడం, ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పులను సకాలంలో సరిచేయడం, రికార్డులను హేతుబద్ధీకరించడం, జాబితాలో తుది చేర్పులు, ఆశించిన స్థాయిలో ఓటర్లను నమోదు చేయడంలో జిల్లాను ముందువరుసలో నిలపడం అభినందనీయమన్నారు. ఒకవైపు ఓటర్ల జాబితా రూపకల్పనను సమర్థవంతంగా నిర్వహిస్తూనే మరోవైపు నగరంలో ఏర్పాటు చేసిన భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) సమీక్షా సమావేశాల ఏర్పాట్లు, రాష్ట్రం నలుమూలల నుంచి సమావేశాలకు విచ్చేసే అధికారులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడం అభినందనీయమన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలను జిల్లాలో పెద్దఎత్తున నిర్వహించడం జరిగిందని, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, ట్రాన్స్జెండర్లకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. చేసిన కృషిని గుర్తించి జిల్లాకు అవార్డును అందించినందుకు గవర్నర్, ఈసీఐ, సీఈవోలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# మాట ఇస్తే నిలబడాలి

- తన స్వార్థం కోసం మతాన్ని వాడుకునే వ్యక్తి జగన్
- జీసస్ వాక్యాలు పాటిస్తే రాష్ట్రాన్ని ఇబ్బందుల పాల్జేసేవాడు కాదు
- మైనారిటీల హక్కుల పరిరక్షణకు జనసేన అండ
- పాస్టర్లకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి బుట్టదాఖలు చేశారు
- మైనారిటీల నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపిస్తాం
- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా క్రైస్తవ మత పెద్దలతో సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి తన స్వార్థం కోసం మతాన్ని వాడుకునే వ్యక్తే తప్ప జీసస్ వాక్యాలు పాటించే వ్యక్తి కాదు. ఆయన నిజంగా జీసస్ వాక్యాలు పాటిస్తే రాష్ట్రాన్ని ఇలా ఇబ్బందుల పాల్జేసేవాడు కాదని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. మానవత్వంతో నిలబడే వ్యక్తికి మతం ఉండదని, ఎవరైతే తన మతాన్ని ప్రేమించి, ఇతర మతాలను గౌరవిస్తాడో అలాంటి వారే ప్రజలకు న్యాయం చేయగలరన్నారు. నేను అన్ని మతాలనూ సమానంగా గౌరవిస్తాను కాబటీ పార్టీ మూల సిద్ధాంతాల్లో మత ప్రస్తావన లేని రాజకీయం అనే సిద్ధాంతాన్ని చేర్చామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన క్రైస్తవ మత పెద్దలతో సమావేశం అయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పవన్ కళ్యాణ్ క్షేమాన్నీ, విజయాన్నీ కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నేను మతాల గురించి మాట్లాడే సందర్భంలో కొంత మందికి ఇబ్బంది కలగవచ్చు. అందుకు కారణం ఒక విధమైన అభద్రతా భావం. ఈ రాజకీయ నాయకులు సెక్యులరిజం అనే పదాన్ని ఓటు బ్యాంకుగా మలిచేశారు. మైనార్టీలపై దాడి జరిగినప్పుడు మాత్రమే అందరూ మాట్లాడతారు. హిందువులపై దాడి జరిగితే ఎవరూ పట్టించుకోరన్న భావన సమాజంలో పెరిగిపోయింది. ఇలాంటి వ్యవహారాల్లో రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా ప్రవర్తించాలి.

### జగన్ మాదిరిగా మాటలు చెప్పను

జగన్ హయాంలో 517 దేవాలయాలు అపవిత్రమయ్యాయి. అందుకు సంబంధించిన దోషులను పట్టుకోకపోతే– పాలకుడు అన్య మతస్తుల పక్షం వహిస్తున్నారనే భావన హిందువులకు కలుగుతుంది. ఇలాంటి ఘటనల్లో దోషుల్ని పట్టుకోకపోతే అతను ఎందుకు తప్పు చేశాడో తెలియదు. జగన్ అనే వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాక క్రైస్తవ సమాజం ఇలాంటి పనులకు పాల్పడుతోందన్న భావన అంతర్గతంగా పెరిగిపోతుంది. ఇది ప్రమాదకరం. నేను ఇలాంటి రుగ్మతలను పూర్తిగా తీసేయాలన్న లక్ష్యంతో మాట్లాడతాను. నేను ఈ అంశాన్ని కూడా జీసెస్ క్రైస్ట్ నుంచే నేర్చుకున్నాను.

క్రిస్టియన్ల మనోభావాలకు, ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగితే జనసేన పార్టీ తరవున క్రిస్టియన్ మైనారిటీల పక్షాన బయటకి వచ్చి వారికి అండగా నిలబడతా. జగన్ మాదిరి నేను మాటలు చెప్పను. మాట ఇచ్చే ముందే ఆలోచించి మాట్లాడుతాను. రాష్ట్ర వ్యాప్తంగా 97 వేల మంది పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు 8500 మందికి మాత్రమే ఇచ్చారు. మాట ఇస్తే కచ్చితంగా నిలబడాలి. రాజకీయ నాయకుడి మాటకు చాలా విలువ ఉంటుంది. మద్యపాన నిషేధం అన్నారు.. సీపీఎస్ రద్దు చేస్తానన్నారు. గౌరవ వేతనం అన్నారు. ఏదీ నిలబెట్టుకోలేదు. మాట్లాడేసి మాట తప్పరాదు. జనసేన పార్టీ క్రైస్తవులకి ఎప్పటికీ వ్యతిరేకం కాదు. నేను నిలబడి చూపిస్తా. మా ఇంట్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తాం. క్రైస్తవ ప్రార్థనలు చేస్తారు. క్రిస్టియన్లకు గౌరవం ఇవ్వడం అనే అంశాన్ని నేను ఇంటి నుంచే మొదలుపెడతాను. ఎన్నికల కోసం నటించను. నేను సత్యాన్ని చెప్పడానికే నిర్ణయించుకున్నాను. మైనారిటీలకు కేటాయించిన నిధులు క్రిస్టియన్ మైనారిటీలకు ఎందుకు రావడం లేదనే అంశం మీద విచారణ జరిపి వారికి అందాల్సిన నిధులు వారికి ఇప్పించే ప్రయత్నం చేస్తాం.

### క్రిస్టియన్ల రాజ్యాంగపరమైన హక్కులు కాపాడుతాం

క్రైస్తవుల మనోభావాలు దెబ్బ తినకుండా మాట్లాడతా. నేను సినిమాల్లో తప్ప బయట నటించను. ఏం చేసినా మీ మనసులకు దగ్గరయ్యే పనులే చేస్తాను. రామ జన్మభూమికి డబ్బు ఇచ్చాను కదా అని కొంత మంది మాట్లాడారు. మసీదులకీ రూ. 25 లక్షలు ఇచ్చాను. ఎక్కడా తేడా చూపలేదు. క్రిస్టియన్ సమాజానికి అవసరం అంటే నా వంతు వ్యక్తిగతంగా ఎలాంటి సాయం కావాలన్నా చేయడానికి సిద్ధం. నేను బీజేపీతో సన్నిహితంగా ఉండడం వల్ల నేను క్రిస్టియన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతానని ప్రచారం చేస్తారు. జగన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరకు వెళ్లిన ప్రతిసారీ వెంకటేశ్వర స్వామి ఫోటోలే తీసుకువెళ్తారు. ఆయన క్రిస్టియానిటీని వాడుకుంటున్నారు. అవసరాన్ని బట్టి హిందూయిజాన్ని వాడుకుంటున్నారు. నేను అలా చేయను. ఇష్టపూర్వకంగా మతం మారడానికి ఎవరికైనా సంపూర్ణమైన హక్కు ఉంది. ఈ వ్యవహారంలో రాజ్యాంగపరంగా మీ హక్కులకు భంగం కలగకుండా జనసేన మీకు అండగా నిలబడుతుంది. ద్వేషపూరిత వాతావరణం మంచిది కాదు. అందరికీ న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. నేను మతాన్ని ఎన్నికల కోసం వాడుకోను. బైబిల్ సాక్షిగా ఎన్నికల రోజు మీరు జనసేన నిలబడుతుంది అని భావిస్తే నిలబడండి. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారంపై ఒక కమిటీ వేస్తా. నేను రాష్ట్రం కోసం సాధించాలి అనుకున్న వాటిలో కొన్నింటిని మాత్రమే సాధించాను. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తాత్కాలికంగా ఆపగలిగాం. డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ప్రైవేటీకరణ ఆపగలిగాం. క్రిస్టియన్ సోదరులు చెప్పిన సమస్యల్లో కేంద్ర పరిధిలో ఉన్న వాటిపై మీ తరవున మాట్లాడుతా. మీరు ఈ సారికి నిజాయితీకి సత్యానికి నిలబడండి. కోనసీమ వచ్చినప్పుడు ప్రత్యేకంగా పది నిమిషాలు సమయం కేటాయించి క్రిస్టియన్ సమాజం కోసం మాట్లాడుతా. మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని మర్చిపోవద్దన్నారు. ధర్మం ఎక్కడుంటే భగవంతుడు అక్కడ ఉంటాడని మనస్ఫూర్తిగా విశ్వసిస్తాను. దేశం తాలూకు మూల లక్షణమే మన మతాన్ని ప్రేమించి, ఇతర మతాలను గౌరవించడం. మిమ్మల్ని మైనారిటీలు అనడం నాకు ఇష్టం లేదు. ఈ దేశం మనందరిది. దేవాలయాలపై దాడులు జరిగితే ఎలా స్పందిస్తానో... మసీదు, చర్చిల మీద దాడులు జరిగితే అదే విధంగా స్పందిస్తాను. మీకు ఎంత అండగా నిలబడతానో సమయం, సందర్భం వచ్చినప్పుడు మీకు అర్థమవుతుంది. నేను నిలబడినట్లు సొంత మనిషిని అని చెప్పుకొనే ముఖ్యమంత్రి కూడా నిలబడడు. ఈ ముఖ్యమంత్రి మతాన్ని తన స్వార్థం కోసం వాడుకునే వ్యక్తే తప్పే జీసస్ వాక్యాలు పాటించే వ్యక్తి కాదు. నిజంగా జీసస్ వాక్యాలు పాటిస్తే రాష్ట్రాన్ని ఇంతలా ఇబ్బందిపాలు చేసేవాడు కాదు. కోనసీమ పర్యటన శాంతి ప్రార్థనలతో మొదలవుతుంది. కోనసీమ కలహాల సీమ కాదు ప్రేమ సీమ అని నిరూపిద్దాం. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్టకు ఎంత భక్తితో వెళ్లి కూర్చున్నానో.. అమలాపురంలో ఏర్పాటు చేయనున్న ప్రార్థనలో కూడా అంతే భక్తితో వచ్చి కూర్చుంటాను. మంచి మనసుకు మంత్రం అవసరం లేదని మనస్ఫూర్తిగా విశ్వసిస్తానన్నారు.

# జనసేనలోకి వరప్రసాద్?

- పవన్ కల్యాణ్‌తో వైసీపీ ఎమ్మెల్యే వరప్రసాద్ భేటీ
- గూడూరు టిక్కెట్ కోసం జనసేన అధినేతతో సమావేశం
- మరోనేత కొణతాల రామకృష్ణ కూడా పవన్‌తో భేటీ
- పక్క పార్టీల వైపు వైసీపీ ఎంపీ గోరంట్ల చూపు సీట్ల కేటాయింపుపై సెగ్మెంట్ల వారీగా జనసేన అధినేత పవన్ సమీక్షలు



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా వైసీపీ గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ జనసేన అధినేత పవన్ కల్యాణ్తో భేటీ అయ్యారు. గూడూరు టిక్కెట్ను వైసీపీ మేరుగ మురళికి కేటాయించిన నేపథ్యంలో పవన్–వరప్రసాద్ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈసారి తిరుపతి నుంచి లోక్సభ ఎన్నికల బరిలోకి దిగాలని వరప్రసాద్ భావిస్తున్నట్టు సమాచారం. జనసేనాని పవన్కల్యాణ్తో మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే వరప్రసాద్ భేటీ కావడం చర్చనీయాంశమైంది. జనసేనలో ఆయన చేర తారనే ప్రచారం ఊపందుకుంది. ఇటీవల అభ్యర్థుల మార్పుచేర్పుల్లో భాగంగా గూడూరు ఇన్చార్జ్‌గా ఎమ్మెల్సీ మేరుగ మురళీని నియ మించారు. దీంతో టికెట్ దక్కని కారణంగా వరప్రసాద్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించారు.



ఇందులో భాగంగా ఆయన జనసేనాని పవన్కల్యాణ్ను కలవడం విశేషం. పీఆర్పీ నుంచి రాజకీయ ప్రస్థానం : ఐఏఎస్ అధికారిగా పని చేసిన వరప్రసాద్ మొట్టమొదట పీఆర్పీ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టారు. 2009లో ఆయన పీఆర్పీ తరవున తిరుపతి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్లో పీఆర్పీ విలీనం కావడంతో ఆయన వైసీపీలో చేరారు. 2014లో తిరుపతి నుంచి వైసీపీ తరవున ఆయన పోటీ చేసి గెలుపొందారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ ఆదేశాలతో ఎంపీ పదవికి రాజీనామాల చేసిన వారిలో వరప్రసాద్ కూడా ఉన్నారు. వరప్రసాద్పై తిరుపతి లోక్సభ పరిధిలోని వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జ్‌లు ఫిర్యాదు చేయడంతో ఎంపీ టికెట్ ఇవ్వలేదు. ఆయన్ను గూడూరు రిజర్వ్డ్ నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. 50 వేలకు పైగా భారీ మెజార్టీతో టీడీపీ అభ్యర్థిపై ఆయన గెలుపొందారు. అయితే పార్టీ కార్యకర్తలు, నాయకులతో సఖ్యతగా ఉండరనే ఆరోపణ ఆయనపై వుంది. గూడూరులో ఆయనపై సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి రగిలింది. అందుకే ఆయన్ను తప్పించి, మురళీని ఇన్చార్జ్‌గా నియమించారు. దీంతో పవన్తో పాత పరిచయాలను దృష్టిలో పెట్టుకుని జనసేనలో టికెట్ తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఏమవుతుందో చూడాలి. మరోవైపు కొణతాల రామకృష్ణ కూడా జనసేన అధినేతతో సమావేశమయ్యారు. అనకాపల్లి లోక్సభ స్థానం నుంచి బరిలోకి దిగాలని ఆయన భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో జనసేన అధినేత సెగ్మెంట్ల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నారు. 35 సెగ్మెంట్లకు సంబంధించి రివ్యూ పూర్తి చేశారు. ముఖ్యంగా ఉభయ గోదావరి, ఉత్తరాంధ్రలో సీట్ల ఖరారుపై పవన్ దృష్టి సారించారు. వచ్చే ఎన్నికల్లో ప్రచారంపై కూడా పవన్ కల్యాణ్ సినీ నటుడు పృథ్వి, జానీ మాస్టర్తో చర్చించారు.

హిందూపురం వైసీపీ ఎంపీ గోరంట్ల మాధమ్మ ఈ దఫా టికెట్ లేకపోవడంతో పక్క పార్టీల వైపు చూస్తున్నారు. గోరంట్ల మాధమ్మ దూకుడు స్వభావమే బలమూ, బలహీనతే. పోలీస్ అధికారిగా ఆయన వ్యవహరించిన తీరు పలు సందర్భాల్లో వివాదాస్పదమైంది.

## కార్యకర్త కుటుంబాన్ని ఓదార్చిన నారా భువనేశ్వరి



అయినవిల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండో రోజు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటన కొనసాగింది. నిజం గెలవాలి యాత్రలో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గంలో గురువారం ఆమె పర్యటించారు. అయినవిల్లి మండలం శానిపల్లిలంకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్.మూలపొలం గ్రామంలో చంద్రబాబు అరెస్టుతో మనస్తాపానికి గురై చనిపోయిన మీరాసాహెబ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శ సమయంలో బాధిత కుటుంబీకులు భావోద్వేగానికి గురయ్యారు. అధైర్యపడొద్దని, తెదేపా అండగా ఉంటుందని భువనేశ్వరి వారికి భరోసా ఇచ్చారు.

### 26న రాష్ట్ర శాసన మండలి,అసెంబ్లీ,సచివాలయం,హైకోర్టుల్లో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేది శుక్రవారం ఉ.8 గం.లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంలో శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఉ.8.15 గం.లకు రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద : సచివాలయం మొదటి బ్లాకు వద్ద శుక్రవారం ఉ.7.30 గం.లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

# దేశ భవిష్యత్తు యువ ఓటర్లపైనే

- కండబలం, ధనబలం ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తోంది
- జాతీయ ఓటరు దినోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి
- కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవం



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. గురువారం స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనకు లభించిన ఓటు హక్కు ఎంతో శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ముఖ్యంగా యువత ఓటర్లపైనే దేశ భవిష్యత్తు ఆధారాపడి ఉందని అన్నారు. యువత దేశం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించి మంచి నాయకులను తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. యువత ఓటు హక్కు 2024 ఎన్నికల్లో దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తుందన్నారు. యువతకు జాతీయ భావాలు ముఖ్యమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నేడు భారత్ కు ఉన్న ప్రతిష్ట ప్రధాన మంత్రి నరేంద్ర మోది వలననే సాధ్యమయిందన్నారు. దేశంలో ఉన్న నాలుగు ప్రాంతాల్లో సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధికి కట్టుబడి నరేంద్ర మోది పాలన సాగిస్తున్నారని తెలిపారు. భారత పౌరులు గర్వించే విధంగా భారత దేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ అనునిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోది కృషితో అయోధ్యలో బాలరాముడికి ఐదు వందల సంవత్సరాల తరువాత ప్రాణ ప్రతిష్ట జరిగిందని గుర్తు చేశారు. ఇది దేశం గర్వించదగ్గ విషయమన్నారు. చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా నరేంద్ర మోడీ, అమిత్ షా, నడ్డాలు దేశం కోసం పాటు పడుతున్నారని అన్నారు. ఇటువంటి నాయకత్వం ఎల్లవేళలా దేశానికి అవసరమన్నారు. సరైన సమయంలో మనకు సరైన నాయకత్వం ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.

స్వామి వివేకానంద ప్రసంగాలతో యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో మొట్ట మొదటి సారి 1952లో ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. నాటి ఎన్నికలకు భారత ఎన్నికల కమీషన్ కు ముఖ్య ఎన్నికల అధికారిగా సుకుమార్ సేన్ వ్యవహరించారన్నారు. దేశ వ్యాప్తంగా 35కోట్లమంది ఓటర్లు తమ టు హక్కును వినియోగించుకున్నారని అందుకు గాను 62కోట్లు బ్యాలెట్ పత్రాలు అవసరమయ్యాయని అన్నారు. నాడు దేశంలో అక్షరాస్యత 32శాతం ఉండగా 78 శాతం పోలింగ్ జరిగిందన్నారు. అయితే ఇప్పుడు అక్షరాస్యత శాతం పెరిగిందన్నారు. 140 కోట్లు జనాభా ఉన్న మన దేశంలో సగానికి పైగా ఓటు హక్కును వినియోగించుకోకపోవడం సరికాదన్నారు. గతంలో నీతివంతమయిన రాజకీయాలు ఉండేవన్నారు. కానీ నేడు రాజకీయ వ్యవస్థ కలుషితమయిందన్నారు. నేటి ఎన్నికలు కండ బలం, ధన బలం, కుల బలం మీద ఆధారపడ్డాయని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. 2024లో ఎన్నికల ప్రక్రియ 30రోజుల్లో పూర్తి కానుందన్నారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణ మాట్లాడుతూ యువత స్టార్ట్ ప్ ఇండియా కు దిక్సూచి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. హనుమంతరావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, మాధవ్, చైతన్య శర్మ,డాక్టర్ అభిరుచి మధు తదితరులు పాల్గొన్నారు.





# ఘనమైన మన భారత గణతంత్రం

**నేడు వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెప**

**జనవరి 26న యావత్ భారతావని గణతంత్ర వేడుకలు (రిపబ్లిక్ డే 2024) ఘనంగా జరుపుకోవడానికి సిద్ధమవుతోంది. 1950లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఢిల్లీలో జరగనున్న ఈ వేడుకలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన రెండు రోజులపాటు జరగనున్నాయి. జనవరి 29న బీటింగ్ రిట్రీట్ వేడుకతో ముగుస్తాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...**

భారత్ ఆగష్టు 15, 1947న బ్రిటిషర్ల నుంచి స్వాతంత్య్రం పొందింది. రాజ్యాంగాన్ని నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ఆమోదించింది. జనవరి 26, 1950న అమల్లోకి వచ్చింది. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ రోజున జాతీయ జెండాను ఆవిష్కరించారు. 1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, అధికారికంగా సార్వభౌమ, సామ్యవాద, లౌకిక మరియు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మారిన కీలక ఘట్టాన్ని ఈ రోజు సూచిస్తుంది. ఈ రోజున, వైవిధ్యభరితమైన మరియు బహుత్వ దేశానికి మార్గదర్శకంగాపనిచేసే రాజ్యాంగాన్ని రూపొందించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనికులకు మేము నివాళులర్పిస్తు న్నాము. గణతంత్ర దినోత్సవ వేడుకలు కేవలం జ్ఞాపకార్థం కాదుబీ ఇది దేశం విధిని రూపొందించడంలో వారి సామూహిక బాధ్యతను నొక్కిచెప్పడం ప్రజలపై ఉన్న అధికారాన్ని పునరుద్ఘా టిస్తుంది.



అప్పటి నుంచి ప్రతి యేటా జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం.రిపబ్లిక్ డే అర్థాన్ని అర్థం చేసుకో వడం దాని ప్రాముఖ్యతను గుర్తించడంలో అంతర్భాగం. ఇది కేవలం సెలవు దినం కాకుండా ఉంటుందిబీ ఇది భాగస్వామ్య గుర్తింపు, భిన్నత్వం లో ఏకత్వం మరియు న్యాయమైన మరియు సమానమైన సమాజం యొక్క సామూహిక సాధన యొక్క వేడుక. గణతంత్ర దినోత్సవం గతం, వర్తమానం మరియు భవిష్యత్తును కలిపే వారధిగా పనిచేస్తుంది, ప్రకాశవంతమైన మరియు మరింత సమగ్ర భవిష్యత్తు వైపు దేశం యొక్క కొనసాగుతున్న ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది.సారాంశంలో, గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రాముఖ్యత భారతదేశ ప్రజాస్వామ్య నైతికతతో ముడిపడి ఉన్నాయి. ఇది ఏకత్వం, భిన్నత్వం మరియు దేశాన్ని ముందుకు నడిపించే శాశ్వత స్ఫూర్తికి సంబంధించిన వేడుక. ప్రతి సంవత్సరం జనవరి 26న త్రివర్ణ పతాకం ఆవిష్కరిస్తున్నప్పుడు, ఇది కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాకుండా రిపబ్లిక్ ఆఫ్ ఇండియాను నిర్వచించే ప్రజాస్వామ్య సూత్రాల పట్ల నిరంతర నిబద్ధతకు ప్రతీక.

## రిపబ్లిక్ డే 2024 పరేడ్‌లో ఏం చేస్తారు..?

ప్రతియేటా గణతంత్ర దినోత్సవం రోజు ఢిల్లీలో అద్భుతమైన సైనిక కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఉన్న ప్రత్యేక సంస్కృతి ఇందులో ప్రతిబింబిస్తుంది. వేడుకలు చూసేందుకు ప్రధాని, కేంద్ర మంత్రిమండలితో సహా అనేక రాష్ట్రాల నుంచి ప్రముఖులు హాజరవుతారు. ఈ సందర్భంగా చేపట్టే శకటాల ప్రదర్శన రోజుకే హైలెట్ గా నిలుస్తుంది. కవాతు రాష్ట్రపతి భవన్ సమీపంలోని రైసినా హిల్‌లో ప్రారంభమై.. ఇండియా గేట్ నుంచి ఎర్రకోట వరకు సుమారు 5 కి.మీ.మేర సాగుతుంది.

### రిపబ్లిక్ డే 2024 థీమ్

2024 రిపబ్లిక్ డే థీమ్ "ఇండియా-మదర్ ఆఫ్ డెమక్రసీ", "విక్షిత్ భారత్" (అభివృద్ధి చెందిన భారతదేశం) అని అర్థం.

## 2024 కవాతు ప్రత్యేకత

ఈ సంవత్సరం రిపబ్లిక్ డే పరేడ్‌లో రక్షణ దళాలకు చెందిన రెండు మహిళా బృందాలు కవాతు చేయనున్నాయి. "144 మంది సిబ్బందితో కూడిన ఒక బృందంలో మొత్తం మహిళా సైనికులు ఉంటారు. ఇందులో 60 మంది ఆర్మీ కాగా మిగిలినవారు ఇండియన్ ఎయిర్ ఫోర్స్, నేవీకి చెందిన వారు" అని రక్షణ శాఖ అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో మొత్తం 28 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాల నుండి మొత్తం 2,274 మంది క్యాడెట్‌లు నెల రోజుల పాటు జరిగే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) రిపబ్లిక్ డే క్యాంప్ 2024లో పాల్గొంటారు.ి సెంబరు 30, 2023న సర్వ ధర్మ పూజతో ఢిల్లీ కాంట్‌లోని కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో క్యాంప్ 2024 ప్రారంభమైంది. ఈ వైవిధ్యమైన భాగస్వామ్యంలో జమ్మూ, కాశ్మీర్, లడఖ్ నుండి 122 మంది క్యాడెట్‌లు ఉన్నారు, ఈశాన్య ప్రాంతం నుంచి 171 మంది కాకుండా మినీ ఇండియాకు సంబంధించిన సూక్ష్మరూపాన్ని ప్రభావవంతంగా చిత్రీకరిస్తున్నారు.

## రిపబ్లిక్ డే 2024 ముఖ్య అతిథి ఎవరంటే..?



భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావాల్సిందిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు ఆహ్వానం అందింది. జైపూర్ నుంచి న్యూఢిల్లీ వరకు ప్రధాని మోదీ ఆయనకు రెడ్ కార్పెట్ పరచనున్నారు దేశ రాజధానిలో జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ఫ్రెంచ్ నాయకుడు ముఖ్య అతిథిగా రావడం ఇది ఆరోసారి. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ గురువారం జనవరి 26న రిపబ్లిక్ డే 2024 పరేడ్‌కు హాజరయ్యే ముందు అంబర్ ఫోర్ట్, జంతర్ మంతర్ మరియు హవా మహల్‌లను సందర్శిస్తారు. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ జనవరి 25న జైపూర్‌లో దిగి, తన ప్యాక్ డేను ప్రారంభిస్తారు. దీని తరువాత, ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన జంతర్ మంతర్ వద్ద మాక్రాన్ ప్రధాని నరేంద్ర మోడీని కూడా కలవనున్నారు. మోడీ, మాక్రాన్ హవా మహల్‌లో ఆగి జంతర్ మంతర్ నుండి సంగనేరి గేట్ వరకు ఉమ్మడి రోడ్‌షోలో పాల్గొంటారు. రాంబాగ్ ప్యాలెస్‌లో మాక్రాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ డిన్నర్ కూడా ఇవ్వనున్నారు. ఆర్-డే పరేడ్‌లో ప్రదర్శనను చూసిన తర్వాత, మాక్రాన్ ఫ్రెంచ్ రాయబార కార్యాలయంలోని సిబ్బందితో సంభాషించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్వహించే 'ఎట్ హోమ్' రిసెప్షన్‌కు హాజరవుతారు, అనంతరం అధికారిక విందు విందులో పాల్గొంటారు. ఇప్పటి వరకు ప్రెసిడెంట్ ఫ్రాంకోయిస్ హోలాండ్ (2016), నికోలస్ సర్కోజీ (2008), జాక్వెస్ చిరాక్ (1998), వాలెరీ గిస్కార్డ్ డి ఎస్టేయింగ్ (1980) మరియు జాక్వెస్ చిరాక్ ప్రధాని (1976) తర్వాత భారతదేశ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఐదవ ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్. )

## గణతంత్ర వేడుకలను ఎలా చూడాలంటే..?

జనవరి 26న జరిగే గణతంత్ర కవాతును వీక్షించడానికి ప్రత్యక్ష ప్రసారం కోసం మీరు దూరదర్శన్ టీవీ ఛానెల్‌ని ట్యూన్ చేయవచ్చు. రిపబ్లిక్ డే పరేడ్‌కు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారం జనవరి 26న ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. అంతేకాకుండా మీరు మీ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో యొక్క అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో కూడా దీన్ని ప్రత్యక్షంగా చూడొచ్చు. టీవీలు అందుబాటులో లేని వారికి మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌లో కవాతును ప్రసారం చేయడం అనుకూలమైన ఎంపికను అందిస్తుంది.



## తెలంగాణ శకటం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించే పరేడ్‌లో ప్రదర్శనకు తెలంగాణ శకటం ముస్తాబైంది. దాదాపు మూడేళ్ల అనంతరం రాష్ట్ర శకటం ఈ పరేడ్‌కు ఎంపికైంది. రాష్ట్ర విభజన తర్వాత 2015, 2020లలో మాత్రమే అవకాశం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతోనే చోటు దక్కిందని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. 'వచ్చే రెండేళ్లపాటు కూడా ప్రదర్శనకు అనుమతి లభించింది. స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణలో నెలకొన్న నిరంకుశ విధానాలు, రాచరిక, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కొనసాగిన ప్రజాఉద్యమాల స్ఫూర్తితో ఈ ఏడాది శకటాన్ని రూపొందించాం. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్య కాంక్ష, తెలంగాణ స్వాతంత్ర్య సమ-రయోధుల వారసత్వం అనే ఇతివృత్తంతో తీర్చిదిద్దాం. వీటిపై కుమురం భీం, రాంజీగోండు, చాకలి ఐలమ్మ వంటి పోరాటయోధుల విగ్రహాలతోపాటు రాష్ట్ర కళాకారులు జానపదాలనూ





# ఇంగ్లాండ్‌పై వికెట్ల వేట

## చరిత్ర సృష్టించిన అశ్విన్-జడేజా

భారత్ స్పిన్ ద్వయం రవిచంద్రన్ అశ్విన్ – రవీంద్ర జడేజా చర్రి సృష్టించారు. టీమిండియా తరవున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన జోడిగా అరుదైన రికార్డు సాధించారు. ఉప్పల్ వేదికగా ఇంగ్లాండ్తో జరుగుతున్న తొలి టెస్టులో ఈ ఘనత అందుకున్నారు. దశాబ్దకాలం పాటు టెస్టు ఫార్మాట్లో భారత్ సాధించిన విజయాల్లో వీరిద్దరు కీలక ప్త్రా పోషిస్తున్న విషయం తెలిసిందే. అయితే అంతకుముందు భారత్ తరవున సుదీర్ఘ ఫార్మాట్లో అత్యధిక వికెట్లు తీసిన జంటగా అనిల్ కుంబ్లే,హర్భజన్ సింగ్ పేరిట రికార్డు ఉంది. 54 టెస్టుల్లో కలిసి ఆడిన వీరిద్దరు 501 వికెట్లు సాధించారు. కుంబ్లే 281 వికెట్లు, భజ్జీ 220 వికెట్లు తీశారు. కాగా, ఈ రికార్డును అశ్విన్, జడేజా 50 టెస్టుల్లోనే అధిగమించారు. ప్రస్తుతం జరుగుగుతన్న ఇంగ్లాండ్ల టెస్టులో ఓపెనర్లు క్రాలే, డకెట్లను అశ్విన్, పోప్ను జడ్డూ ఔట్ చేయడంతో ఉమ్మడిగా 503 వికెట్లను తమ ఖాతాలో వేసుకున్నారు. వీటిల్లో అశ్విన్ 276 వికెట్లు తీయగా, జడేజా 227 వికెట్లు పడగొట్టాడు. కాగా, ఈ క్రమంలో అశ్విన్ మరో రికార్డును నమోదు చేసుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్లో 150 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్గా రికార్డు నెలకొల్పాడు. టెస్టు ఛాంపియన్షిప్లో ఓవరాల్గా అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో యాష్ మూడో స్థానంలో ఉన్నాడు. అశ్విన్ కంటే ముందు స్థానాల్లో కమిన్స్ (169), నాథన్ లయాన్ (169) ఉన్నారు. అయితే వారిద్దరు వరుసగా 40, 41 టెస్టులు ఆడితే అశ్విన్ కేవలం 31 టెస్టులు మ్త్రామే ఆడాడు.

# కింగ్ కోహ్లీ కొత్త చరిత్ర..

### ▪తొలి ఆటగాడిగా రికార్డు ▪ఏబీడీ రికార్డ్ బ్రేక్




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డును గెలుచుకున్నాడు. వన్డే క్రికెట్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు గెలుచుకున్న కింగ్ కోహ్లీ.. ఈ ఘనతను అత్యధికంగా నాలుగు సార్లు అందుకున్న ఏకైక క్రికెటర్గా చరిత్రకెక్కాడు. గతేడాది వన్డే క్రికెట్లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చడంతోనే ఈ అవార్డుకు ఎంపిక చేసామని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) తెలిపింది. గతంలో కింగ్ కోహ్లీ 2012, 2017, 2018లో వన్డే క్రికెట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్నాడు. తాజా అవార్డుతో కలిపి కోహ్లీ ఖాతాలో ఐసీసీ అవార్డుల సంఖ్య 10కి చేరింది.

ఈ క్రమంలో 10 ఐసీసీ అవార్డులు అందుకున్న తొలి ప్లేయర్గా కూడా కోహ్లీ చరిత్రకెక్కాడు. అత్యధిక ఐసీసీ అవార్డులు అందుకున్న జాబితాలో కోహ్లీకి సమీపంగా మరే ఆటగాడు లేకపోవడం గమనార్హం. కోహ్లీ తర్వాత శ్రీలంక దిగ్గజ క్రికెటర్ కుమార సంగక్కర(4 అవార్డులు), భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(4 అవార్డులు) ఉన్నారు.

గతేడాది వన్డేల్లో 24 ఇన్నింగ్సు ఆడిన కోహ్లీ 72.47 సగటుతో 1377 రన్స్ చేశాడు. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్లో కోహ్లీ 765 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అందుకున్నాడు. ప్రపంచకప్లో మూడు శతకాలు, 6 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఈ టోర్నీలోనే వన్డేల్లో 50 శతకాల మార్క్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకున్నాడు.

అతని సారథ్యంలో ఆస్ట్రేలియా గతేడాది డబ్ల్యూటీసీ ఛాంపియన్షిప్తో పాటు వన్డే ప్రపంచకప్ గెలిచింది. ఉస్మాన్ ఖవాజా టెస్ట్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ సొంతం చేసుకున్నాడు.

# ఉప్పల్‌లో చెలరేగిన భారత్

## తొలి రోజు టీమిండియాదే!




ఐదు టెస్టు సిరీస్లో భాగంగా ఇంగ్లండ్తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్లో టీమిండియా బౌలర్లు దుమ్మురేపారు. స్పిన్నర్లు రవీంద్ర జడేజా(3/88), రవిచంద్రన్ అశ్విన్(3/68) తీన్మార్ వేయగా.. తొలి రోజు ఆటలో టీమిండియా సంపూర్ణ ఆదిపత్యం చెలాయించింది. బ్యాటింగ్లో ఓపెనర్లు యశస్వి జైస్వాల్(70 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సలతో 76 బ్యాటింగ్), రోహిత్ శర్మ(27 బంతుల్లో 3 ఫోర్లతో 24) అదిరిపోయే ఆరంభాన్ని అందించడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా వికెట్ నష్టానికి 119 పరుగులు చేసింది. క్రీజులో యశస్వీతో పాటు శుభ్మన్ గిల్(14 బ్యాటింగ్) ఉన్నాడు. భారత్ ఇంకా 127 పరుగుల వెనుకంజలో ఉంది. అంతకుముందు ఇంగ్లండ్ల తొలి ఇన్నింగ్స్లో 64.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బెన్ స్టోక్స్(88 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సలతో 70) హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. జానీ బెయిర్స్టో(58 బంతుల్లో 5 ఫోర్లతో 37), బెన్ డకెట్(39 బంతుల్లో 7 ఫోర్లతో 35) పర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/88), అశ్విన్(3/68) మూడేసి వికెట్లు తీయగా... అక్షర్ పటేల్(2/33), జస్ప్రీత్ బుమ్రా(2/28) రెండేసి వికెట్లు పడగొట్టారు.

ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్.. బజ్బాల్ వ్యూహాన్ని అమలు చేస్తూ ధాటిగా ఆడింది. ఓపెనర్లు బెన్ డకెట్ (35), జాక్ క్రాలే (20) దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు. 11 ఓవర్లలోనే అర్ధశతక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. కానీ ఆ తర్వాత భారత స్పిన్నర్లు రంగంలోకి దిగేసరికి ఇంగ్లండ్ల కథ మారిపోయింది. 55/0తో మెరుగైన స్థితిలో ఉన్న ఇంగ్లండ్ల అశ్విన్, జడేజా ధాటికి 60 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన జో రూట్ (29), బెయిర్ స్టో (37) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. నిదానంగా ఆడుతూ 108/3తో లంచ్ విరామానికి వెళ్లారు. రెండో సెషన్ ఆరంభంలోనే కుదురుకున్న రూట్ను జడేజా, బెయిర్ స్టోను అక్షర్ పటేల్ ఔట్ చేసి ఇంగ్లండ్కు షాకిచ్చారు. అనంతరం బెన్ స్టోక్స్ ఇన్నింగ్స్ బాధ్యతలు అందుకున్నాడు. అయితే చివరి సెషన్ ఆరంభం నుంచి బెన్ స్టోక్స్ చెలరేగాడు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లు సాధించాడు. సిక్సర్తో హాఫ్ సెంచరీ మార్కు అందుకున్నాడు. అనంతరం మరింత ప్రమాదకరంగా మారుతూ వేగంగా పరుగులు సాధించాడు. అయితే బుమ్రా అద్భుతమైన బంతితో స్టోక్స్ను క్లీన్ బౌల్డ్ చేయడంతో అతడి పోరాటం ముగిసింది.



# ఆటకు వీడ్కోలు ఇవ్వట్లేదు

## రిటైర్‌మెంట్‌పై వార్తలపై మేరీకోం స్పష్టత

తాను రిటైర్మెంట్ ప్రకటించినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని భారత్ బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్ స్పష్టం చేశారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరించారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికి చెప్పిన వ్యాఖ్యలను.. మీడియా భిన్నంగా తీసుకుందని మేరీకోమ్ పేర్కొన్నారు. "నేను ఇంకా రిటైర్మెంట్ ప్రకటించలేదు. ఆ కార్యక్రమంలో తప్పుగా చెప్పాను. ఆటకు వీడ్కోలు పలకాలని భావిస్తే మీడియా ముందుకు నేరుగా వచ్చి ఆ విషయాన్ని తెలియజేస్తాను. బాక్సింగ్‌కు గుడ్ల బై పలికినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. అది నిజం కాదు! డిబ్రూఘర్‌లోని ఓ స్కూల్ ఈవెంట్‌కు బుధవారం హాజరయ్యాను"

"పిల్లలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో.. 'బాక్సింగ్‌లో మరిన్ని ఘనతలు సాధించాలనే కోరిక ఇప్పటికీ ఉంది. ఒలింపిక్స్‌లో వయోపరిమితి నిబంధనతో పాల్గొనే అవకాశం నాకు లేదు. కానీ ఆటను కొనసాగించాలనుకుంటున్నా. ఇప్పటికీ ఫిట్‌నెస్‌పై దష్టిసారిస్తున్నా' అని చెప్పాను. అయితే ఆటకు వీడ్కోలు పలికే సమయం వస్తే ప్రతిఒక్కరికి ఆ విషయాన్ని తెలియజేస్తాను" అని మేరీ కోమ్ వివరించారు. ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన మేరీకోమ్ ప్రస్తుత వయస్సు 41 ఏళ్లు. అయితే ఎలైట్ లెవల్‌లో బరిలోకి దిగాలంటే గరిష్ఠ వయోపరిమితి 40 ఏళ్లు మ్త్రామే.కాగా, మేరీకోమ్ తన కెరీర్‌లో ఎన్నో ఘనతలు సాధించింది. భారత్ బాక్సింగ్ చర్త్రిలో చిరస్థాయిగా నిలిచే రికార్డులు అందుకుంది.

2012 ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని ముద్దాడింది. ఆరు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి దేశఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసింది. అంతర్జాతీయ స్థాయిలో ఎదుర్కొన్న తొలి పోరులోనే ఫైనల్ వరకు చేరి అందరి దష్టి తనవైపునకు తిప్పుకుంది. 18 ఏళ్ల వయస్సులో పెన్సిల్వేనియాలోని స్క్రాంటన్‌లో జరిగిన బాక్సింగ్ పోటీల్లో మేరీకోమ్ అంతర్జాతీయ పోటీలో అరంగ్రేటం చేసింది. మేరీకోమ్ అయిదుసార్లు ఏషియన్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆసియా క్రీడల్లో స్వర్ణాన్ని సాధించిన భారత తొలి మహిళా బాక్సర్‌గా మేరీకోమ్ రికార్డు నెలకొల్పింది. 2005, 2006, 2008, 2010, 2018లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది.

అయితే 2022లో కామన్‌వెల్త్ గేమ్స్ సెలక్షన్ ట్రయల్ సమయంలో మేరీకోమ్ మోకాలికి గాయమైంది. ఆ తర్వాత నుంచి ఆటకు దూరంగా ఉంది. మణిపూర్‌కు చెందిన మేరీకోమ్‌కు ముగ్గురు పిల్లలు. క్రీడారంగంలో ఆమె చేసిన సేవలకు గుర్తుగా 2016లో రాజ్యసభ సభ్యురాలిగా నామినేట్ అయ్యింది. 2020 పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకుంది.

### ఉప్పల్ మైదానంలో

# కోహ్లీ అభిమానుల రచ్చ!



ఐదు టెస్టు సిరీస్లో భాగంగా హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం, ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టో విరాట్ కోహ్లీ అభిమానులు రచ్చ చేశారు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ల ముందుగా బ్యాటింగ్ ఎంచుకోగా.. టీమిండియా బౌలింగ్కు దిగింది. అయితే చివరి నిమిషంలో ఈ ఐదు టెస్టు సిరీస్లోని తొలి రెండు మ్యాచ్లకు విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తొలి రెండు మ్యాచ్లు ఆడటం లేదని బీసీసీఐ ప్రకటించింది. అంతేకానీ ఆ కారణాలు ఏంటో తెలియజేయలేదు. సుమారు ఆరేళ్ల తర్వాత హైదరాబాద్ వేదికగా టెస్ట్ మ్యాచ్ జరుగుతుండటంతో విరాట్ కోహ్లీని ప్రత్యక్షంగా చూడాలని భావించిన హైదరాబాద్ అభిమానులు ఈ మ్యాచ్ చూసేందుకు ఎగబడ్డారు. కొందరైతే ఐదు రోజుల పాటు టికెట్లను కొనుగోలు చేశారు. తీరా మ్యాచ్ ప్రారంభమయ్యే రెండు రోజుల ముందు కోహ్లీ ఆడటం లేదని తెలియడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కోహ్లీ లేకున్నా మ్యాచ్కు హాజరైన అభిమానులు.. అతనిపై తమకు ఉన్న ప్రేమను వినూత్న రీతీలో చాటుకున్నారు. కోహ్లీ నామస్మరణతో ఉప్పల్ స్టేడియాన్ని దద్దరిల్లించారు.

# కోహ్లీ వెళ్లిపోవడానికి కారణమిదే

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి వ్యక్తిగత కారణాలతో టీమిండియాకు దూరమైన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్గతో టెస్టు సిరీస్ కోసం హైదరాబాద్‌కు వచ్చిన విరాట్ కొన్ని కారణాలతో తిరిగి ఇంటికి వెళ్లాడు. తొలి రెండు టెస్టులకు కోహ్లి అందుబాటులో ఉండట్లేదని బీసీసీఐ వెల్లడించింది. అయితే కోహ్లి వెళ్లిపోవడానికి కారణాలంటూ పలు కథనాలు వైరల్ అయ్యాయి. కెప్టెన్ రోహిత్ శర్మ, బీసీసీఐతో విభేదాలు, అనుష్క శర్మ ఆనారోగ్యం వంటి కారణాలతో వెళ్లాడని నిరాధారమైన వార్తలు వచ్చాయి. అయితే ఈ విషయంపై దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందించాడు. వ్యక్తిగత కారణాలతో కోహ్లి వెళ్లాడంటే అది మంచి కారణమే అయి ఉండొచ్చని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. కోహ్లి ఫ్రెండ్గషిప్ తనకి చాలా ముఖ్యమని పేర్కొన్నాడు. "కోహ్లికి ఏమైందో ఇప్పటివరకు ఎవరికీ తెలియదు. అతి త్వరలో దాని గురించి మనం తెలుసుకుంటాం. వ్యక్తిగత కారణాలతో అతడు దూరమయ్యాడంటే.. అది తప్పకుండా మంచి కారణమే అయ్యి ఉంటుంది" "అంతేగాక కోహ్లి అలసిపోయి ఉండొచ్చు. అతడు ఎంతో క్రికెట్ ఆడుతున్నాడు. అలాగే కుటుంబ విషయాలు కూడా కావొచ్చు. ఏం జరిగిందో నేను తెలుసుకుంటాను. కానీ ఆ విషయాన్ని మీకు చెప్పను. అతడి స్నేహం నాకు చాలా ముఖ్యం" అని డివిలియర్స్ అన్నాడు. ఇటీవల కోహ్లి వ్యక్తిగత కారణాలతో జట్టుకు దూరమవ్వడం ఇది మూడోసారి. అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్‌లో కోహ్లి తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. అలాగే దక్షిణాఫ్రికా పర్యటనలో కూడా చిన్నవిరామం తీసుకున్నాడు. ప్రాక్టీస్ మ్యాచ్ ఆడకుండా కోహ్లి లండన్‌కు వెళ్లాడు. తాజాగా ఇంగ్లాండ్గతో తొలి రెండు టెస్టులకు దూరమయ్యాడు. దీంతో కోహ్లి జీవితంలో ఏమైనా అలజడులు ఏర్పడి ఉంటాయని అతని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడి స్ట్రాంగ్‌గా తిరిగి రావాలని కోరుకుంటున్నారు. తన వ్యక్తిగత విషయాల్లో కోహ్లి గోప్యత పాటిస్తుంటాడనే విషయం తెలిసిందే. కోహ్లి, డివిలియర్స్ మధ్య ఉన్న స్నేహ బంధం గురించి క్రికెట్ ప్రేమికులకు పరిచయమే. ఐపీఎల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరవున వీరిద్దరు కలిసి ఆడారు.



# చీరకట్టు.. పులిగోరు శ్రీవల్లి అదుర్స్



నేషనల్ క్రష్ ప్రస్తుతం ఇండస్ట్రీలో ఫుల్ బిజీగా బ్యూటీ శ్రీవల్లి. సినిమాలతో పాటు కమర్షియల్ యాడ్స్ కూడా చేస్తూ తెగ ఫ్యామస్ అయిపోయింది ఈ అమ్మడు. ప్రస్తుతం సోషల్ మీడియా లో చీర కట్టి పులిగోరు మెడలో ధరించిన ఫోటోలతో వైరల్ అవుతోంది. వరుసగా బ్లాక్ బస్టర్ విజయాలను దక్కించుకున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ఒక బిస్కట్ కమర్షియల్ యాడ్ లో నటిస్తున్న సందర్భంగా ర్ష్మిక మందన్న ఇలా చీర కట్టి అందరి దృ్ఎష్టిని ఆకర్షించింది. అందమైన ర్ష్మిక మందన్న ఎర్రటి పట్టు చీర ధరించి పులి గోరు మెడలో వేసుకుని చిన్న కళ్లద్దాలు పెట్టి సింపుల్ అండ్ స్వీట్ గా ఉన్న ర్ష్మిక మందన్న చూపు తిప్పుకోనివ్వడం లేదని కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ర్ష్మిక స్కిన్ షో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అయితే ఈసారి ఇలా చీర కట్టిన ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. ర్ష్మిక ఎలాంటి ఫోటోలతో అయినా నెట్టింట సందడి చేస్తుందని దీంతో మళ్లీ నిరూపితం అయ్యిందని అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. యానిమల్ సినిమా హిట్ అవ్వడంతో బాలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు వస్తున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు పుష్ప 2 సినిమా లో ఈ అమ్మడు నటిస్తోంది. ఇదే సమయంలో రెండు లేడీ ఓరియంటెడ్ పాన్ ఇండియా సినిమాలను ఈ అమ్మడు చేస్తున్న విషయం తెల్సిందే. పుష్ప 2 సినిమా తర్వాత ఈ అమ్మడు మరోసారి పాన్ ఇండియా విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# డ్యాన్సర్స్ అసోసియేషన్ వేడుకలో భాగం కావడం గౌరవంగా



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయమైన ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్‌తో నిర్మించారు. పవన్ కుమార్ సమర్పించారు. నాగార్జునకు జోడిగా అషికా రంగనాథ్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, మిర్న మీనన్, రుక్సర్ ధిల్లాన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి పర్ఫెక్ట్ సంక్రాంతి సినిమాగా బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు ప్రసంశలు అందుకొని 'సంక్రాంతి కింగ్' గా అలరిస్తోంది. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ టీవీ డ్యాన్సర్స్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ కంగ్రాట్స్ మీట్‌ని నిర్వహించింది. కింగ్ నాగార్జున అక్కినేని, అల్లరి నరేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకలో అసోసియేషన్ తరవున 'నా సామిరంగ' చిత్ర యూనిట్ ని ఘనంగా సత్కరించారు. కంగ్రాట్స్ మీట్ లో కింగ్ నాగార్జున అక్కినేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీ అందరి చిరునవ్వులు చూస్తుంటే మనసు ఆనందంతో పొంగిపోయింది. విజయ్ తో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. మా అందరినీ చాలా జాగ్రత్తగా చూసుకుంటూ కళ్ళు మూసి తెరిచేలోగ చక్కగా సినిమా పూర్తి చేసేశాడు.( నవ్వుతూ) సినిమాని ఒక పాటలా చాలా అందంగా తీశాడు. కొరియోగ్రాఫర్ అనిపించుకున్నాడు. ప్రతి షాట్‌ని మంచి ప్లాన్ తో తీర్చిదిద్దాడు. తనకి ఏం కావాలో తెలుసు. సినిమాకి ఎంత కావాలో సరిగ్గా అంతే తీశాడు. మా ఎడిటర్ కి పెద్ద పని పెట్టలేదు. అలా తీయడం అంత ఈజీ కాదు. ఇలా చేయాలంటే నిర్ణయాలు చాలా క్లారిటీగా తీసుకోవాలి. నేను దాదాపు 95 పైగా చిత్రాలు చేశాను. ఇందులో ఇలాంటి చక్కటి క్లారిటీతో వున్న కొద్దిమందిలో విజయ్ ఒకరు. విజయ్‌కి ఆల్ ది బెస్ట్. అలాగే డ్యాన్సర్స్ అసోసియేషన్ కి ఆల్ ది బెస్ట్. ఈ వేడుకు రావడం గౌరవంగా భావిస్తున్నాను. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మిస్టర్ బచ్చన్

## కరైకుడి చిత్రీకరణ ప్రారంభం

మాస్ మహారాజా రవితేజ, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మ్యాజికల్ కాంబినేషన్లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'మిస్టర్ బచ్చన్' రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం ప్రారంభమైయింది. తాజాగా ఒక



ఇంట్రెస్టింగ్ షెడ్యూల్ కోసం టీం కరైకుడికి వెళ్ళింది. ఈ షెడ్యూల్లో కరైకుడి చుట్టుపక్కల ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్లో కనిపించనున్న ఈ సినిమా ట్యాగ్లైన్ 'నామ్ తో సునా హోగా'. ఈ చిత్రంలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తుండగా, అయనంక బోస్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

# ఏప్రిల్ 26న విశాల్ రత్నం



మాస్ యాక్షన్ హీరో, పురుచ్చి దళపతి విశాల్ సినిమాకు అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. విశాల్ అంటే అందరికీ యాక్షన్ చిత్రాలు గుర్తుకు వస్తాయి. అలాంటి యాక్షన్ డైరెక్టర్ హరితో విశాల్ మూవీ అంటే యాక్షన్ మూవీ లవర్స్‌కు ఇక పండుగే. దానికి తగ్గట్టుగానే రత్నం అనే మూవీ ఫుల్ యాక్షన్ మూవీగా రాబోతోంది. ఆల్రెడీ ఇప్పటి వరకు వదిలిన కంటెంట్ చూసి మాస్ లవర్స్‌లో ఈ మూవీ మీద అంచనాలు పెరిగాయి. జీ స్టూడియోస్‌తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా రత్నం అనే సినిమాను నిర్మిస్తున్నారు. రత్నం చిత్రానికి హరి డైరెక్టర్స్‌గా, కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కో-ప్రొడ్యుసర్. ఈ మూవీలో విశాల్ హీరోగా, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ను అందిస్తున్నారు. రత్నం ఫస్ట్ షాట్ టీజర్, పాటలు ఇలా ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్టుగా మేకర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చిత్రయూనిట్ రిలీజ్ డేట్‌ను లాక్ చేసింది.

# కథ,యాక్షన్, ఎమోషన్స్ ప్రేక్షకులని గొప్పగా ఆకట్టుకుంటాయి

నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' తమిళంలో ఇప్పటికే 100 కోట్ల వసూళ్ళని దాటింది. జనవరి 26న ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన ప్రియాంక అరుల్ మోహన్ కెప్టెన్ మిల్లర్ విశేషాలని పంచుకున్నారు. నా గత చిత్రాలు వరుణ్ డాక్టర్,' 'డాన్' తెలుగు ప్రేక్షకులని విశేషంగా అలరించాయి. ఇప్పుడు కెప్టెన్ మిల్లర్ తో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా వుంది. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ సినిమా, పాత్ర గురించి వివరంగా చెప్పారు. బాడీ లాంగ్వేజ్, క్యారెక్టరైజేషన్ విషయంలో దర్శకుడి విజన్ ని ఫాలో అయ్యాం. ఏదైనా కథను బట్టి ఉంటుంది. కథ, నా పాత్ర నచ్చితేనే ఎంచుకుంటాను. 'కెప్టెన్ మిల్లర్' కథ, నా పాత్ర నాకు బాగా నచ్చాయి. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మునుపటి చిత్రం నాకు బాగా నచ్చింది. అతను స్పష్టమైన విజన్ ఉన్న సెన్సిబుల్ డైరెక్టర్. ఇంత పెద్ద కాన్వాస్ సినిమాలో భాగం కావడం ఆనందంగా వుంది. తెలుగు ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాను. కథ, యాక్షన్, ఎమోషన్స్ ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. సినిమా చాలా బాగా వస్తోంది. ప్రస్తుతం దాని షూటింగ్లో ఉన్నాను.



# గేమ్ ఆన్ కంటెంట్ పై కాన్ఫిడెంట్ గా ఉన్నాం

కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్లో రవి కస్తూరి నిర్మించిన మొదటి చిత్రం గేమ్ ఆన్. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి సినిమా గురించి చెప్పిన విశేషాలు. కాలేజీలో చదువుతున్నప్పటి నుంచే సినిమాలపై ఇంట్రెస్ట్ ఉండేది. గీతానంద్ హీరోగా, నేను నిర్మాతగా సినిమా చేయాలనుకున్నాం. ఇప్పుడు మంచి కథ సెట్ అవ్వడంతో ఈ ప్రాజెక్టు స్టార్ట్ చేశాం. ప్రీ ప్రొడక్షన్ కి టైం ఎక్కువ కేటాయించి అంతా పర్ఫెక్ట్ గా ఉండేలా ప్లాన్ చేసుకున్నాం. ఈ జర్నీలో చాలా ఎక్స్పీరియన్స్ వచ్చింది. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. రియల్ టైం సాగే కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించాం. యాక్షన్, ఎమోషన్‌తో పాటు ఫ్యామిలీ డ్రామా కూడా ఉంటుంది. జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి దాన్ని ఎలా అధిగమించాడు అనేది గేమ్ థీమ్ లో చూపించాం. సినిమా ప్రారంభం నుంచి కాన్ఫిడెంట్ గానే ఉన్నాం. నిర్మాతగా ఈ సినిమా నుంచి సహనంగా ఉండాలని నేర్చుకున్నా. హీరో గీతానంద్ మా ఫ్రెండ్ కాబట్టి తనని ఎప్పటినుంచో చూస్తున్నా. తన పర్ఫార్మెన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటాడు. తన బ్రదర్ దయానంద్ కు డైరెక్టర్‌గా ఫ్రీ హ్యాండ్ ఇచ్చాను. శుభలేఖ సుధాకర్ గారి లాంటి మంచి మనిషిని నేను ఇప్పటివరకు చూడలేదు. సెట్లో చాలా సరదాగా ఉండేవారు. ఆదిత్య మీనన్ గారు మంచి పర్ఫార్మర్. మధుబాల గారికి ఈ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అవుతుందని అనిపిస్తుంది.



# ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్న ట్రూ లవర్ ఫస్ట్ లుక్

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా ట్రూ లవర్. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు. ఇవాళ ట్రూ లవర్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో గాయాలతో ఉన్న హీరో...ఆలోచిస్తూ ఎమోషనల్ గా కనిపిస్తున్నారు. ప్రేమికుల రోజున ఈ లవర్ ను మర్చిపోకండి అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్ పై రాసిన క్యాప్షన్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఒక ఇంటెన్స్ లవ్ స్టోరిని ఈ సినిమాలో చూపిస్తామనే ప్రామిస్ మేకర్స్ ఇస్తున్నట్లుగా ఫస్ట్ లుక్ పోస్టర్ డిజైన్ చేశారు. త్వరలోనే ట్రూ లవర్ సినిమా రిలీజ్ డేట్ న అఫీషియల్ గా అనౌన్స్ చేయబోతున్నారు.



# బడే మియా చోటే మియా టీజర్

బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తో కలిసి నటిస్తున్న సినిమా బడే మియా చోటే మియా. అలీ అబ్బాస్ జాఫర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇటీవలే ఫస్ట్ పోస్టర్ బయటకి వచ్చింది. అక్షయ్, టైగర్ ఇద్దరు గన్స్ పట్టుకొని యాక్షన్ మోడ్ లో కనిపిస్తున్న పోస్టర్ తో రిలీజ్ డేట్ ని కూడా మేకర్స్ అనౌన్స్ చేసారు. ఈద్ సందర్భంగా ఏప్రిల్ లో మియా చోటే మియా సినిమా రిలీజ్ కాబోతుంది. పృథ్వీరాజ్ సుకుమారన్ వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయిన టీజర్ యాక్షన్ మోడ్ లోకి షిఫ్ట్ అయ్యి ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్స్ తో ఇంప్రెస్ చేసింది. టీజర్ లో... ప్రళయం రాబోతోంది... ఆ మహా ప్రళయం భూత, వర్తమాన, భవిషత్తు కాలలను మార్చివేస్తుంది... ఆ మహా ప్రళ యం మంచి చెడులు మధ్య సంఘర్షణలను శాస్వితంగా నిర్ములిస్తుంది... అంటూ సాగే డైలాగ్ గూజ్బమ్స్ తెప్పిస్తుంది. ఈ సినిమాకు ఏక్ థా టైగర్, సుల్తాన్ సిని మాల ఫేమ్ అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుం డగా.. మాను షి చిల్లర్, సోనాక్షి సిన్హా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్తో పాటు ఫస్ట్ లుక్ ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ అందుకుంది. అదే తరహాలో టీజ ర్ కూడా ఆకట్టుకుంటుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.